సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సంపుటి 18 | సంచిక 260
శుక్రవారం | 11 జూలై 2025 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం ఆషాఢ పాడ్యమి రా.2.02 వరకు, పూర్వాషాఢ ఉ.6.37 వరకు వర్జ్యం మ.2.53 నుంచి 4.33
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.09 నుంచి 9.01 వరకు తిరిగి మ.12.30 నుంచి 1.22 వరకు

## ప్రధానికి నమీబియా అత్యున్నత పౌర
# పురస్కారం

### అచంచలమైన స్నేహానికి నమీబియా సాక్షి : మోడీ

- ది ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్విట్షియా మిరాబిలిస్ ప్రదానం
- మోడీ అందుకున్న 27వ ఇంటర్నేషనల్ అవార్డ్
- నమీబియా పార్లమెంట్‌ను ఉద్దేశించి కృతజ్ఞతలతో సాగిన ప్రధాని ప్రసంగం
- నమీబియా అధ్యక్షుడు నెతుంబోతో ద్వైపాక్షిక చర్చలు
- విదేశీ పర్యటనను పూర్తి చేసుకుని భారత్ చేరుకున్న ప్రధాని
- ఈ పర్యటనలో పలు దేశాలతో కీలక ఒప్పందాలు

ప్రధాని మోదీ సుదీర్ఘ విదేశీ పర్యటన ముగిసింది. 8 రోజుల పాటు ఐదు దేశాల్లో మోదీ పర్యటించారు. ఘనా, ట్రినిడాడ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో ఆయన పర్యటించి పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. నమీబియా పర్యటనతో ఆయన విదేశీ టూర్ ముగిసింది. దీంతో ఆయన ఢిల్లీ బయలుదేరారు. బ్రెజిల్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న మోదీ ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటించారు. లేటెస్ట్‌గా అత్యున్నత పౌర పురస్కారం వెల్‌విచ్చియా మిరాబిలితో మోదీని సత్కరించింది నమీబియా ప్రభుత్వం. మోదీ అందుకున్న 27వ ఇంటర్నేషనల్ అవార్డ్ ఇది.


6 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- 345 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్
- 120 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి ప్రధాన కారణం

## రాజ్యాంగం ప్రకారమే ఈసీ ముందుకు


6 లో

- బిహార్ ఓట్లపై సుప్రీం స్పందన
- ఓటర్ల జాబితా ఖరారైన తర్వాత కోర్టులు ఆ అంశం జోలికి వెళ్లవని స్పష్టీకరణ


2 లో

## బీసీ రిజర్వేషన్లకు
# గ్రీన్ సిగ్నల్

- హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 తేదీలోపు ఎన్నికలు నిర్వహించే అవకాశం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశం
- ఆర్డినెన్స్ ఇచ్చే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం

## మానవత్వం చాటుకున్న
# మంత్రి దామోదర

- ప్రాణానికి ప్రమాదం ఉన్న పాపకు వైద్య సేవలకు చేయూత
- గుండె జబ్బుకు నిమ్స్‌లో ఉచితంగా ఆపరేషన్ చేయించిన వైనం


7 లో

తీవ్ర గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారికి మంత్రి దామోదర రాజనర్సింహ చేయూత అందించారు. నిమ్స్‌లో ఆ పాపకు ఉచితంగా ఆపరేషన్ చేయించి ఔదార్యాన్ని చాటుకున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఉభయ సభలు సజావుగా సాగడానికి
# సహకరించాలి

- అసెంబ్లీ మీడియా సలహా కమిటీ తొలి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- అసెంబ్లీ కమిటీ హాల్‌లో జరిగిన మీడియా అడ్వైజరీ కమిటీ తొలి సమావేశం
- హాజరైన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి


3 లో

ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు అన్నారు. ఈ సమావేశంలో శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణా చారి మరియు సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్
# సమస్యలు పరిష్కరిస్తా


3 లో

- కార్మిక శాఖ మంత్రి వివేక్ హామీ
- కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని ఆదేశిస్తున్న మంత్రి

## తెలుగు రాష్ట్రాలలో
# డ్రగ్స్ కలకలం


3 లో

- హై హీల్స్‌లో డ్రగ్స్ పెట్టి సరఫరా చేస్తున్న మహిళ
- హైదరాబాద్ బేబీలలో మరోసారి దాడులు చేస్తున్న అధికారులు
- అమాయకంగా పట్టుబడుతున్న వైద్యులు

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల అనుబంధం
# విడదీయరానిది

- బీహార్‌లో ఎలిమినేషన్ ప్రక్రియ ప్రజాస్వామ్య విరుద్ధం
- బీజేపీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తోంది
- దేశ భవిష్యత్ కోసం లౌకిక వాద శక్తులు బలపడాలి
- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

కాంగ్రెస్, కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునః ప్రారంభ కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మఖ్దూమ్ జీవితం, భావజాలం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తీవ్రంగా స్పందించారు.


3 లో

## అంతా ఇంతే!




అప్పుడు ఎందుకు ఒప్పుకున్నారో నాన్నకు కూడా లేఖ రాస్తే బాగుండు

## పెరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు


6 లో

### 30 నుంచి 34 శాతం మేర పెంపుకు కేంద్రం కీలక నిర్ణయం

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఇచ్చే నివేదిక ఆధారంగా ఉద్యోగుల జీతాలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఒక చర్చ సాగుతోంది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 నుంచి 34 శాతం జీతాలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని వేతన సంఘం ఈ మేరకు సిఫార్సు చేసినట్లు సమాచారం.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌తో
# బీసీ నేతల భేటీ

- బీసీ రిజర్వేషన్ల పెంపుపై క్యాబినెట్‌లో స్పష్టత నివ్వాలని కోరిన బీసీ నేతలు
- కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి సీఎం నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలని వినతి
- బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎట్టి పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించవద్దనీ మంత్రిని కోరిన జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందం

రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఒత్తిడి పెంచడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాతర శ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు.


3 లో

## చేనేత కార్మికులకు
# ప్రభుత్వం అండ

- మహిళాశక్తి చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలి
- అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్ల నుండి వచ్చే ఏడాది కోసం సెప్టెంబర్ నెలలోగానే ఆర్డర్లు తెప్పించుకోవాలి
- టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి ఫలితాలు రాబట్టండి : మంత్రి తుమ్మల


3 లో

## ఆరుగురి మృతి
# బాధాకరం


3 లో

- కల్తీ కల్లును నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.20 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
11 జూలై 2025



# బీసీ రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్

- హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 తేదీ లోపు ఎన్నికల నిర్వహించే అవకాశం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశం
- ఆర్డినెన్స్ ఇచ్చే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీ రాజ్ చట్ట సవరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపింది. దీనిపై త్వరలోనే ఆర్డినెన్స్ ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నది. అందుకే అసెంబ్లీ ప్రొరోగ్ చేసినట్లు సమాచారం. త్వరలోనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనీ నిర్ణయం తీసుకున్నారు.

అంతేగాకుండా.. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాల్సి ఉంది. సమావేశం అనంతరం ఎన్నికలపైనా కీలక ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడంపైన ఈ కేబినెట్లో చర్చ జరిగింది. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, జరిగిన అమలుపైనా చర్చించారు. 2023లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 18 కేబినెట్ సమావేశాలు నిర్వహించారు. గతంలో జరిగిన కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, అమలుపై సమీక్షించినట్టు తెలిసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం, ఆర్డినెన్స్ ఇచ్చేయుచలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

## పీ4పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం



అమరావతి : పీ4 లక్ష్యాలను వివరించడం ద్వారా మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు సిద్దంగా ఉన్న అనేక వర్గాల వారిని ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ఆ క్రమంలో జులై 18వ తేదీన అమరావతిలో వీరిని డిన్నర్కు ఆహ్వానించాలని ఆలోచిస్తున్నారు. గురువారం రాజధాని అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో పీ4 జీరో పావర్టీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అందులో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

మరోవైపు ఇప్పటి వరకు ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండేందుకు 18,332 మంది పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలు, ఉన్నత వర్గాల వారు ముందుకు వచ్చారని ఈ సమీక్షలో వివరించారు. అయితే వీరి ద్వారా 1,84,134 మంది బంగారు కుటుంబాలకు చేయూత అందనుందని సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండే వారిని ప్రోత్సహించేందుకు పలు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గురుపౌర్ణమి సందర్భంగా తెలంగాణలోని సాయిబాబా ఆలయాలు అన్నీ భక్తులతో రద్దీగా మారిపోయాయి. వేకువజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని సాయిబాబాను దర్శించుకుంటున్నారు. అలాగే పూజాకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, నల్గొండ, దిల్సుఖ్నగర్, పంజాగుట్టలోని సాయిబాబా ఆలయాలకు భారీగా భక్తులు పోటెత్తారు. సాయినాథుడిని దర్శించుకొని తన్మయానికి గురయ్యారు. ఇలా పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలు జరుగుతున్నాయి. మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో స్వామివారిని భక్తులు దర్శించుకుం టున్నారు.

ఈ ఏడాది ఆషాఢ శుద్ధ పౌర్ణమి ఇవాళ(జులై 10)వ తేదీన గురువారం నాడు గురుపూర్ణిమ జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచించారు. సాధారణంగా హిందూ సంప్రదాయం ప్రకారం గురుపూర్ణిమ రోజు విశేషంగా గంగానది స్నానాలు చేస్తుంటారు. ఉత్తర భారతదేశంలో గురుపూర్ణిమ నుంచి శ్రావణమాసం ప్రారంభం అవుతుంది. ఈరోజున అంతా శుభప్రదమైన రోజుగా భావిస్తారు.

## 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని

# కేబినెట్ నిర్ణయం తీసుకుంది

### బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న సదుద్దేశంతోనే కేబినెట్ నిర్ణయం తీసుకుందని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి ఫోన్ నెంబర్ ప్రభాకర్ తెలిపారు. గురువారం మంత్రివర్గ సమావేశం అనంతరం సెక్రటేరియట్ జీ 29 నుండి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఇప్పటికే చట్టం చేసిందన్నారు. ఫిబ్రవరి 4,2024 నుండి కుల గణన సర్వే చేస్తామని నిర్ణయం నుండి నివేదిక వరకు 2025 ఫిబ్రవరి 4 కుల గణన ఆమోదం చేసుకొని రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసుకున్నాం అని అన్నారు. చట్టం 3,4 లో రాహుల్ గాంధీ ఆలోచన మేరకు బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చట్టం చేయడం జరిగిందన్నారు. దానిని గవర్నర్ ద్వారా రాష్ట్రపతి కి పంపించడం జరిగిందనీ, కోర్టు ఇచ్చిన తీర్పు లో బాగంగా నెల రోజుల్లో రిజర్వేషన్లు పూర్తి చేసి ఎన్నికల జరుపాలని ఇచ్చిన తీర్పు మేరకుప్రజా పాలన ప్రభుత్వంలో 19 వ కేబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది..స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పాలు పార్టీలు రాజకీయాలకు పరిమితం అవుతూ పార్టీలు మాటలకే పరిమితం కాకుండా బీసీ ల 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా సామాజిక న్యాయం చేయాలని జిత్నే అబాధి ఉత్నే ఇసేదారీ అని కుల గణన సర్వే చేసుకున్నాం అని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా ఎంపెరికల్ డేటా సేకరించిందనీ, కోర్టులు అనేక సందర్భాల్లో స్థానిక పరిస్థితుల్లో రిజర్వేషన్లు పెంచుకోవచ్చు అని చెప్పింది.కేబినెట్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది..కేబినెట్ కు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రం ఏర్పడింది ఉద్యోగాలు, నీళ్ళు ,నిధులు కోసం జరిగిందన్నారు.తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో లో 60 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు.17 వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇచ్చి జాబ్ క్యాలెండర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. మార్చి లోపు లక్ష ఉద్యోగాలు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై ఆఫీసర్స్ కమిటీ వేసి స్టీమ్ లేజ్ చేయాలని నిర్ణయం తీసుకుంది.స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఢిల్లీకి సిట్ అధికారులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదు సార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్రావును విచారించింది సిట్. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా అధికారుల సహనాన్ని పరీక్షించారు ఎస్ఐబీ మాజీ చీఫ్. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు సిట్ అధికారులు. పిటిషన్లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో.. సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

# కమలం బురదలో, చెత్తలో ఉంటది..

### కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ బీజేపీ కీలక నేత, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమలం పువ్వు అనేది.. బురదలో, చెత్తలో ఉంటుంది.. మనం కూడా కమలం పువ్వులా ఎలాంటి భేదాలు లేకుండా అందరితో కలిసి పోవాలి.. కానీ వారి బురద మాత్రం అంటించుకోవద్దు అని కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజ సేవ చేయాలంటే ఎన్జీవో, వీహెచ్పీ, ఆర్ఎస్ఎస్లో జాయిన్ అవ్వాలి. రాజకీయ పార్టీలో ఉంటే.. అన్నిసార్లు కుదరదు. అన్ని పార్టీల వారిని కలుపుకొనిపోతేనే ఓట్లు వస్తాయి, అప్పుడే మనం పవర్లోకి రాగలుగుతాం అన్నారు. జాతీయ వాదం, దైవ భక్తి ఉంటే మంచిదే కానీ.. కొందరు బీజేపీ కార్యకర్తలు సమాజంలో అన్ని వర్గాలతో కలవడం లేదని షాకింగ్ కామెంట్స్ చేశారు. మాంసం తినే వారిని, మందు తాగే వారిని కొందరు పక్కన పెడుతున్నారని అన్నారు. వీళ్లకు సినిమా తెలియదు... రియల్ ఎస్టేట్ తెలియదు.. అలాంటి కార్యకర్తలతో కలిసి కనీసం చాయ్ కూడా తాగలేము అని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు.. వారిని కలవము, వీరిని కలవము అంటే కుదరదు.. అందరితోనూ మాట్లాడాలని అన్నారు. కాగా, ఇటీవల బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలను అవమానించేలా మాట్లాడిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారిన విషయం తెలిసిందే. కార్యాలయంలో కార్యకర్తలు ఉంటే ఉండనివ్వండి.. వారి వద్దకు నేను వెళ్లాలా? అని మాట్లాడారు. అంతేగాకుండా.. తనకు కార్యకర్తలతో పనిలేదని కూడా హాట్ కామెంట్స్ చేశారు. ఈ వీడియో కాస్త వైరల్గా మారింది. దీనిపై వివరణ ఇస్తూ మరోసారి బీజేపీ కార్యకర్తలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం

### దరఖాస్తు గడువు 12 వరకు పొడిగింపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి సంస్థ ప్రారంభించిన రాజీవ్గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకానికి దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12 వరకు పొడిగించినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ నుంచి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తీర్ణులై... మెయిన్స్కు సన్నద్ధమవుతోన్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిచనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు గతంలో ఇచ్చిన గడువు ఈనెల 7వ తేదీతో ముగిసింది. అయితే అభ్యర్థుల నుంచి వస్తోన్న విజ్ఞప్తుల మేరకు గడువును పెంచడానికి నిర్ణయించినట్లు సంస్థ సీఎండీ తెలిపారు.

# పవన్ కళ్యాణ్, బాలయ్యలను విచారించాలి

- బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ వ్యవహారంపై కేఏ పాల్ డిమాండ్
- ఇప్పటికే ఈ వ్యవహారంలో 29 మంది సినీ సెలబ్రిటీలకు ఈడీ నోటీసులు
- బీజేపీ తీరును తప్పుబట్టిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్
- టాలీవుడ్ నటులు, యూట్యూబర్స్, ఇన్ఫ్లుయెన్సర్స్ సంగతేంటని నిలదీత
- బీజేపీతో కలిస్తే వారిపై కేసులు ఉండవా అంటూ ప్రశ్నించిన పాల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టాలీవుడ్ని బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ ఇప్పుడు కుదిపేస్తోంది. బెట్టింగ్ యాప్లకు ప్రమోషన్స్ చేశారంటూ 29 మంది సినీ సెలబ్రిటీలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసులు నమోదు చేసింది. సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా విచారణ చేపట్టిన ఈడీ సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్స్, ఇన్ఫ్లుయెన్సర్లను విచారించేందుకు సిద్ధమైంది. అయితే, బీజేపీ తీరును తప్పుబట్టిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ బాలకృష్ణ , పవన్ కళ్యాణ్ను కూడా విచారించాలంటూ డిమాండ్ చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో బీజేపీతో సంబంధాలు ఉన్నవారిని విడిచిపెడుతున్నారని కేఏ పాల్ ఆరోపించారు. టీడీపీ, జనసేన నాయకులు బీజేపీ నాయకులు కలిస్తే వారిని వదిలేస్తారా? అంటూ ప్రశ్నించారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, ఏపీ ఉప ముఖ్యమంత్రి కానీ ఆయన సోదరులు కానీ బెట్టింగ్ యాప్స్ని ప్రమోట్ చేయలేదా? అంటూ ప్రశ్నించారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కేఏ పాల్ డిమాండ్ చేశారు. బాలకృష్ణ అనే ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ, పవన్ కళ్యాణ్ అనే ఉప ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్లో వాళ్ల బ్రదర్స్ ఎప్పుడూ బెట్టింగ్ యాప్స్ని ప్రమోట్ చేయలేదా? ఇన్వెస్టిగేషన్ చేయండి! ఎవరైనా బీజేపీతో ఉంటే సెలెక్టివ్గా వారిని వదిలేస్తారా? బీజేపీతో కలిస్తే ఈడీ రైడ్లు ఉండవు, సీబీఐ రైడ్లు ఉండవు. మీకు పద్మభూషణ్లు ఇస్తారు, భారతరత్నలు ఇస్తారు. మిమ్మల్ని చాలా క్లీన్గా కాపాడుతారు అని కేఏ పాల్ అన్నారు. నిషేధిత బెట్టింగ్ యాప్లకు ప్రచారం చేసిన కేసులో నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల ఉన్నారు. వారితో పాటు బుల్లితెర నటులు, ఇన్ఫ్లుయెన్సర్లు శ్రీముఖి, నయని పావని, వర్షిణి సౌందరరాజన్, సిరి హన్మంత్, వసంతి కృష్ణన్, శ్యామల, శోభా శెట్టి, అమృత చౌదరి, నేహా పఠాని, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణు ప్రియా, హర్షసాయి, భయ్యా సన్నీయాదవ్, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత పేర్లను ఎఫ్ఐఆర్లో చేర్చారు. హైదరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ కేసులో ఈడీ దర్యాప్తు చేస్తోంది. యాప్లను డౌన్లోడ్ చేసుకోవాలంటూ వీళ్లందరూ ప్రమోషన్స్ చేశారని.. అందుకోసం భారీగా కమీషన్స్ తీసుకున్నారంటూ కొందరు ఫిర్యాదు చేశారు.

## హెచ్సీఏ, ఎస్ఆర్‌ఎచ్ వివాదం..

# వెలుగులోకి కీలక విషయాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హెచ్సీఏ, ఎస్ఆర్హెచ్ వివాదంలో ఐదుగురు అరెస్ట్ అయినట్లు సీఐడీ ప్రకటించింది. హెచ్సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు, హెచ్సీఏ కోశాధికారి శ్రీనివాసరావు, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, హెచ్సీఏ సీఈవో సునీల్ కాంటే, చక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు జి.కవితను సీఐడీ అరెస్ట్ చేసింది. హెచ్సీఏ నిధులను దుర్వినియోగం చేసినట్లు సీఐడీ గుర్తించింది. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరమ్ గురువారెడ్డి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన సీఐడీ.. నకిలీ పత్రాలతో జగన్ మోహన్ రావు అధ్యక్షుడిగా పోటీ చేసినట్లు గుర్తించింది. నకిలీ పత్రాలతోనే జగన్ మోహన్ రావు క్లబ్ ఏర్పాటు చేసినట్లు సీఐడీ విచారణలో బయటపడింది.

గౌలిపుర క్రికెట్ క్లబ్ బీఎస్ అధ్యక్షుడు సి.కృష్ణ యాదవ్ సంతకాన్ని జగన్ మోహన్ రావు ఫోర్జరీ చేశారు. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ కోసం నకిలీ పత్రాలను సృష్టించారని విచారణలో వెల్లడైంది. ఈ నకిలీ పత్రాల ద్వారా ఓ క్లబ్ను ఏర్పాటు చేశారు. దీని వల్ల జగన్ మోహన్ రావు హెచ్సీఏలో అధ్యక్షుడిగా పోటీ చేశారని సీఐడీ గుర్తించింది. జగన్ మోహన్ రావు , సీజే శ్రీనివాస్ రావు, ట్రెజరర్, హెచ్సీఏ సీఈవో సునీల్ కుట్రపూరితంగా ఎన్నిక అయినట్లు విచారణలో సీఐడీ బయటపెట్టింది. నేరపూరిత నమ్మక ద్రోహంతో, ప్రజా నిధులను జగన్ మోహన్ రావు దుర్వినియోగం చేశారని సీఐడీ తెలిపింది. ఐపీఎల్, ఎస్ఆర్హెచ్ యాజమాన్యాన్ని బెదిరించినట్లు గుర్తించింది సీఐడీ. కాంప్లిమెంటరీ టిక్కెట్లపై జగన్ మోహన్ రావు బ్లాక్మెయిల్కు పాల్పడినట్లు విచారణలో తేలింది. కార్పొరేట్ బాక్సులకు ఉద్దేశపూర్వకంగా తాళాలు వేసి వేధింపులకు పాల్పడ్డారని.. తాము చెప్పినట్లు వినకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించారని సీఐడీ విచారణలో బయటపడింది.

ఈకేసులో అరెస్ట్ చేసిన ఐదుగురిని ఇవాళ (గురువారం) నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టి.. జ్యుడిషియల్ రిమాండ్కు తరలించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధమవ్వాలి

- వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను కొనసాగించాలి
- మీడియా రంగంలో పెట్టుబడిదారుల ఎంట్రీతో తీవ్ర నష్టం
- జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలి
- టి డబ్ల్యుజెఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవ పున్నయ్య




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య పిలుపునిచ్చారు. 44 కార్మిక చట్టాలతో పాటు రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల రద్దుకి నిరసనగా కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించిన సమ్మె కు సంఘీభావంగా హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెచ్ యు జే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథి మామిడి సోమయ్య మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్టు చట్టం అమలులో ఉందనీ, దాన్ని రద్దు చేయాలనే ఆలోచన విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల పట్ల వివక్ష చూపటం మంచిది కాదని మామిడి సోమయ్య అన్నారు.మీడియాలో కార్పొరేట్లు ఎంటర్ అయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, జర్నలిస్టుల హక్కులు హరించి వేస్తున్నారని బసవ పున్నయ్య అన్నారు. జర్నలిస్టులకు కనీస వేతనాలు కూడా అమలు కావటం లేదన్నారు. ప్రజాసమస్యలపై అధ్యయనం, హక్కుల సాధన దిశగా జర్నలిస్టులు ముందుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. హెచ్ యు జే అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టు చట్టం రద్దు ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.జర్నలిస్టు రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో టి డబ్ల్యు జె ఎఫ్ ఉపాధ్యక్షులు పి ఆనందం, బి రాజశేఖర్, కార్యదర్శులు ఇ.చంద్ర శేఖర్, సలీమా, గండ్ర నవీన్, హెచ్ యు జే కార్యదర్శి జగదీశ్వర్, నాయకులు నాగవాణి, మధుకర్, విజయ, మాధవ రెడ్డి, కాలేబ్, వీరేశ్,వెంకట స్వామీ, సీనియర్ జర్నలిస్టులు రత్నాకర్ సురేష్,భాస్కర్, శశికళ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.హెచ్ యు జె, ఫెడరేషన్ కు సి ఐ టి యు ధన్యవాదాలు కార్మికుల సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలిపిన హెచ్ యు జే, టి డబ్ల్యు జే ఎఫ్ సంఘాలకు సి ఐ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మిక సంఘాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. కార్మిక చట్టాలతో పాటు వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను సైతం కేంద్రం రద్దు చేస్తోంద నీ, దీన్ని సంఘటితంగా ఎదుర్కోవాలని ఆయన అన్నారు.

## నైన్త్ షెడ్యూల్ తోనే 42 శాతం రిజర్వేషన్లు

### డాక్టర్ అవ్వారు వేణు కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలని డాక్టర్ అవ్వారు వేణు కుమార్ అన్నారు. 42% బీసీ రిజర్వేషన్ను నోటిఫికేషన్తో వెంటనే అమలు చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నం, సుప్రీంకోర్టు 50% పరిమితి నిబంధనకు విరుద్ధం. కేంద్రం ద్వారా నైన్త్ షెడ్యూలు తో మాత్రమే ఇది నిలబడుతుంది తమిళనాడు మనకు ఉదాహరణ లేకపోతే మళ్లీ బీసీలను మోసం చేసినట్టే అవుతుంది. కుల గణన తర్వాత రిజర్వేషన్ ను 68% పెంచితే పాట్నా హై కోర్టు కొట్టివేసిన అనుభవం మన ముందున్నది కావున బీసీలరా తస్మాత్ జాగ్రత్త అని అన్నారు.

# విద్యారంగంలో చేసిన సేవలకు యాదగిరి శేఖర్ రావుకు డాక్టరేట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గత 30 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తిగా, గత కరోనా కాలం నుండి వారు చేస్తున్న సేవలను గుర్తించి హోప్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు ప్రముఖ విద్యావేత్త, ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావుకి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేశారు. తెలంగాణా రాష్ట్రంలో పరిచయం అవసరం లేని పేరు యాదగిరి శేఖర్ రావు, ఎందుకంటే తరతమ భేదాలు లేకుండా, కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరిని అక్కున చేర్చుకున్న సహృదయుడు, నిగర్వి, సేవా తత్పరుడు యాదగిరి శేఖర్ రావు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆ పాఠశాలలో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బందికి కరోనా సమయంలో యాజమాన్యాల సహకారంతో ఎంతో కాలం వారికి నిత్యవసర సరుకులు అందించి వారిని ఆదుకున్నారు. అదేవిధంగా అప్పటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల తోటి సంప్రదించి వారికి కొంతకాలం నిరుద్యోగ భృతి ఇవ్వడంలో కూడా సఫలీకృతులయ్యారు. అలాగే యాజమాన్యాలకి ప్రతీ విషయంలో చేదోడు వాదోడుగా ఉంటూ, ప్రైవేట్ పాఠశాలకు పది సంవత్సరాల రెన్యువల్ రికగ్నిజేషన్ ఇప్పించడంలో వీరు ముందున్నారు.

ఫైర్ సేఫ్టీ రిలాక్సేషన్ కావచ్చు తదితర అనేక రకాలైనటువంటి విషయాలలో వారు ముందుండి తోటి కరస్పాండెంట్స్ కి వెన్నుదన్నుగా నిలిచారు.ఏ రాజకీయ పార్టీకి అనుగుణంగా కాకుండా, మరే రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా కాకుండా అందరితో కలిసి మెలిసి ఉంటూ అందరివాడిగా పేరు తెచ్చుకున్న వ్యక్తి యాదగిరి శేఖర్ రావు. వారి సేవలను గుర్తించి ప్రఖ్యాత విశ్వవిద్యాలయం హోప్ ఆఫ్ థియలాజికల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది. ఇది వారికే కాదు యావత్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని పలువురు ప్రశంసించారు. పుష్పగుచ్చాలతో, శాలువాలతో యాదగిరి శేఖర్ రావుని విద్యాసంస్థల యాజమాన్యాలు సన్మానించి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల కోసం గత 30 సంవత్సరాల నుండి చేస్తున్న అత్యున్నత సేవలను కొనసాగించడంతోపాటు, సమాజ సేవ పట్ల వారి నిస్వార్థ సేవ నిబద్ధత, అలసటలేని కృషి, మరియు మంచి సంకల్పబలంతో వారు చేసిన సేవలకు ఇది న్యాయమైన గుర్తింపు. ఈ గౌరవం, వారు చేసిన మానవ సేవలకు ప్రతిబింబమే కాక, సమాజాన్ని మార్చాలని ఆశించే ప్రతి ఒక్కరికీ ప్రేరణకు మార్గదర్శకం.



## 42 శాతం బీసీ రేజర్వేషన్లు అమలు భాద్యత రాహుల్‌దా లేక రేవంత్‌దా?

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేసే బాధ్యత రాహుల్ దా లేక రేవంత్ దా అని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ ప్రశ్నించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలి..లేదంటే గ్రామాల్లో మంత్రులను తిరగనివ్వం అని స్పష్టం చేశారు. కేంద్ర నిధుల కోసం పలుమార్లు ప్రధానిని కలిసిన సీఎం రేవంత్, బీసీ రిజర్వేషన్ల పెంపుకోసం సంప్రదించకపోవడమేమిటని రిజర్వేషన్ల అమలుకై రాష్ట్ర స్థాయిలో జీవో లేదా ఆర్డినెన్స్ మరియు కేంద్ర స్థాయిలో రాజ్యాంగ సవరణ అవసరం. 1992 లో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత అక్కడ రిజర్వేషన్ లను 69 శాతానికి పెంచగలిగింది. రేవంత్ రెడ్డి జయలలిత ఆదర్శంగా తీసుకోవాలి.ముఖ్యమంత్రి ఢిల్లీలో అవసరమైతే బీసీల కోసం ఆమరణ దీక్షకు దిగాలి.స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ 34 శాతం నుండి 18% తగ్గించడం వల్లే బీసీలు బీఆర్ఎస్ , కెసిఆర్ ను ఇంటికి పరిమితం చేశారు. బీసీల రిజర్వేషన్ల 42 శాతం పెంచుతూ జీవో ఇవ్వకుండా రాజకీయ లబ్ది కోసం మెలికపెట్టి ముందుకెళ్తే కాంగ్రెస్ కు కూడా బీఆర్ఎస్ పార్టీకి పట్టిన పరిస్థితే తలెత్తుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలు మాని బీసీ రిజర్వేషన్ల పెంపుకు నిబద్దతతో కృషిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, తమ ప్రాధాన్యత కలిగిన అంశాల పట్ల పలుమార్లు ప్రధానమంత్రిని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల రిజర్వేషన్ పెంపు కోసం కనీసం ఒక్కసారి కూడా కలవకపోవడం విచారకరం .. ప్రధాన,అధిక మొత్తంలో బడ్జెట్ ఉన్న శాఖలను అగ్రవర్ణాలకు కట్టబెట్టి ప్రాధాన్యత లేని శాఖలను బిసి, ఎస్సీ ఎస్టీలకు అప్పజెప్పడం ఏ విధంగా న్యాయమో రేవంత్ చెప్పాలన్నారు .రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా గొంతెత్తుతున్న సామాజిక న్యాయం ఇదేనా అని ప్రశ్నించారు. 42% బీసీ రిజర్వేషన్ ఇస్తానన్న ప్రధాన హామీతో కాంగ్రెస్ ను గద్దెనెక్కించామని గుర్తు చేశారు. 42% రిజర్వేషన్ హామీని అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.కామారెడ్డి డిక్లరేషన్ సంపూర్ణంగా అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం ప్రతిఘటిస్తూనే ఉంటాం. ఖర్గే రాకతో బీసీల సమస్యలు కనుమరుగయ్యేనా ? 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలయ్యేనా ? కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు అయ్యాకనే స్థానిక సంస్థల ఎలక్షన్స్ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఉభయ సభలు సజావుగా సాగడానికి

# అందరూ సహకరించాలి



- అసెంబ్లీ మీడియా సలహా కమిటీ తొలి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- హాజరైన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,

శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్ : ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు అన్నారు. అసెంబ్లీ లెజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ మొదటి సమావేశం గురువారం నాడు శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, లెజిస్లేటివ్ సెక్రెటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణా చారి మరియు సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ముందుగా కమిటీ చైర్మన్, కో చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గారు, చైర్మన్ గారు, మంత్రి గారు, సెక్రెటరీ ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లెజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణా చారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి దాన్లా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మండలంలో కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల జరిగే విధంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్దేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాక, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసన సభ , శాసన మండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్ర కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యు హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ , శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ సభ్యులకు ఎలాంటి అవసరం కావాలన్న అన్ని వేళల అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించిందని, మరింత పాత్రను పోషించడానికి మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్‌లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

### కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్

# సమస్యలు పరిష్కరిస్తా

- కార్మిక శాఖ మంత్రి వివేక్ హామీ
- కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని ఆదేశిస్తానన్న మంత్రి
- కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ నేతల వినతికి స్పందన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది వివిధ గ్యాస్ ఏజెన్సీలలో డెలివరీ వర్కర్స్ గా పని చేస్తున్నారని వారి సమస్యలు పరిష్కరిస్తానని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. గురువారం నాడు తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నేతలు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఎల్పిజి గ్యాస్ డీలర్లు డెలివరీ బాయ్స్ ని అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని వారు మంత్రికి తమ ఆవేదన వెలిబుచ్చారు.

కార్మిక శాఖలో 2015 వ సంవత్సరంలో గత బిఆర్ఎస్ అధికారులు ఇచ్చిన 904 మెమో వల్ల అధికారులు కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ గౌరవ సలహాదారులు టి.చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్ కార్మికుల సమస్యలను మంత్రికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ సలహాదారులు చామకూర రాజు, కె వి గౌడ్, యూనియన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు యూనుస్, నర్సింగరావు, కోశాధికారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌తో బీసీ నేతల భేటీ



- బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఈరోజు జరిగే క్యాబినెట్‌లో స్పష్టత నివ్వాలని కోరిన బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్
- కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి సీఎం నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలని వినతి
- బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎట్టి పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించవద్దనీ మంత్రిని కోరిన జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమస్తమైన విధానం ప్రకటించాలని అలాగే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీకి అఖిలపక్ష బృా ఒదాన్ని తీసుకువెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాతర శ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృాఎత్వంలోని బీసీ ప్రత్యర్థుల బృాఎందం మంత్రుల నివాసంలో బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ తో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక పద్ధతిన బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జీవో తీసుకురావాలని ఆలోచిస్తున్నదని కానీ భవిష్యత్తులో న్యాయపరంగా ఈ జీవో నిలబడదనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి రావాలంటే కచ్చితంగా తమిళనాడు రాష్ట్ర తరహాలోనే తొమ్మిదవ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు అంశాన్ని చేర్చి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం పెంచాలని మంత్రి పొన్నం కు శ్రీనివాస్ గౌడ్ వివరించారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులువుపోకుండా కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ముచ్చటి పెంచాలని ఈనెల 21వ తేదీ నుండి ఢిల్లీలో జరిగే పార్లమెంట్ సమావేశాలు లను వేదికగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీ రిజర్వేషన్లు పెంచే విధంగా ప్రభుత్వ కార్యాచరణ ఉండాలని ఆయన సూచించారు, బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల ను నిర్వహించకూడదని, రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు దోషుగా నిలబడుతుందని ఆయన హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎలాంటి న్యాయపరమైన వివాదాలకు తావు లేకుండా న్యాయవులతో చర్చిస్తున్నామని అలాగే దీర్ఘకాలికంగా బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించడానికి కేంద్ర ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకువస్తామని మంత్రి పొన్నం బీసీ నేతలకు హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాంకుర్మా, బీసీ నేతలు జాజుల లింగం గౌడ్, బూడిద మల్లికార్జున యాదవ్, పానుగంటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయ మూర్తుల నియామకాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ వీరాస్వామి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 78 సంవత్సరాల కు రాజ్యాంగం అమలులో కొచ్చిన 75 సంవత్సరాలకు మొదటి సారిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు న్యాయ వ్యవస్థలో పనిచేసే సిబ్బంది నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలని సుప్రీంకోర్టు నిర్ణయించడం దేశ న్యాయ వ్యవస్థలో కీలక మార్పులకు వునాది పడుతుంది అని చెప్పవచ్చు. ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సామాజిక న్యాయ పరిరక్షణలో భాగంగా రిజర్వేషన్లను ప్రవేశపెడుతున్నామని చెప్పడం ముఖ్యమైన విషయం. అయితే ఇంతకాలం ఈ విషయాన్ని ఎందుకు పట్టించుకోలేదు? కేవలం సిబ్బంది నియామకాల్లో మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తే సామాజిక న్యాయం వచ్చినట్టా? ఈ ఆలోచన ఏ సిద్ధాంతం నుండి, ఎవరి భావం నుండి గ్రహించారో చెపితే బాగుండేది. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ లు చాలా వెనుకబడి ఉన్నారని కాకా కాలేకర్ కమీషన్, మండల కమీషన్ అలాగే వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు నియమించిన అనేక కమీషన్లు పేర్కొన్నాయి. ఆ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా, లెక్కచేయకుండా కేవలం సిబ్బంది నియామకాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఇచ్చి సామాజిక న్యాయం అని పేర్కొనడం సరైనది కాదు. ఇది ఏ రకమైన సామాజిక న్యాయమో , న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడే న్యాయమూర్తులకే తెలియాలి. సుప్రీంకోర్టు నుండి కింది కోర్టులు అనగా సబ్ కోర్ట్ లేదా మున్సిఫ్ కోర్ట్ ల వరకు పనిచేసే జడ్జి పోస్టులు అలాగే వివిధ రకాల ట్రిబ్యునల్ కోర్టులు ఇంకా అనేక రకాలుగా ఉన్న జ్యుడిషియరీ వ్యవస్థల్లో వేలాది మంది న్యాయమూర్తులుగా పనిచేస్తున్నారు. వారిలో కేవలం కింది కోర్టుల్లో మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తూ అత్యంత ప్రధానమైన న్యాయ సమీక్షధికారం కలిగిన హైకోర్టులకు సుప్రీంకోర్టు కు ఎందుకు రిజర్వేషన్లు వర్తింప చేయకూడదు? భారత న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థ. అంతేకాక మనది ఏకీకృాఎత న్యాయ వ్యవస్థ. అనగా సుప్రీంకోర్టు మరియు హైకోర్టులు ఇచ్చిన తీర్పులను కింది కోర్టులు శిరసావహించాలి. వాటి కనుగుణంగానే తీర్పులివ్వాల్సి ఉంటుంది. అటువంటప్పుడు కింది కోర్టుల్లో రిజర్వేషన్లు అమలు చేసి పై కోర్టుల్లో అమలు చేయక పోవడం ఏ విధంగా సమర్ధనీయం. భారతీయ సమాజంలో అనేక రకాల, భాషల, ప్రాంతాల, మతాల, కులాల సంస్కృాఎతుల, వర్గాల ప్రజలు ఉన్నారనేది ఒక సత్యం. అయితే రాజ్యాంగ నిర్మాతలు ఈ ప్రత్యేక అంశాలను దృాఎష్టిలో పెట్టుకుని ఆర్టికల్ 15, 16 లలో ప్రత్యేక న్యాయం చేయాలని పేర్కొన్నారు. కానీ ఈ 75 ఏండ్లలో ఎందుకని ఆ విషయాన్ని పాలకులు గాని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థ గానీ పట్టించుకోలేదు? ఇప్పుడు ఆ ఆలోచన చేస్తున్నా, అదికూడా పూర్తిగా సమాజంలోని తేడాలను తొలగించి సంపూర్ణ న్యాయం చేసేటట్టుగా లేదు అని చెప్పక తప్పదు. అందుకని సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల న్యాయ మూర్తుల నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల మాత్రమే భారత సమాజం లో న్యాయం లేదా ధర్మం ఎంతో కొంత వర్ధిల్లుతుంది అని భావించవచ్చు. ఇప్పటికైనా కొలీజియం వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థ కాబట్టి వారే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞులందరి అభిప్రాయం. న్యాయ వ్యవస్థ, దాని అనుబంధ సంస్థలన్నింటి నియామకాల్లో తప్పనిసరిగా రిజర్వేషన్లు కొనసాగిస్తూనే సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల న్యాయ మూర్తుల నియామకాల్లో రిజర్వేషన్లు బీసీ ఎస్సీ ఎస్టీ లకు ఉండాలి. అన్ని రకాల కోర్టులలో పనిచేస్తున్న వారు కేంద్ర లేదా రాష్ట్ర సంఘటిత నిధి నుంచే జీతభత్యాలు తీసుకుంటున్నారు. న్యాయ వ్యవస్థ ప్రత్యేకత దృాఎష్ట్యా అనేక రకాల సౌకర్యాలు రాజ్యాంగం ద్వారా కల్పించ బడుతున్నాయి. దేశంలో ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో అందరి జీతభత్యాలు తగ్గించినా కూడా న్యాయ వ్యవస్థ లోని సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల న్యాయమూర్తుల వేతనాలను తగ్గించడానికి వీలు లేకుండా నిబంధనలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం లోని శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల జోక్యం లేకుండా నియామకాల్లో, ప్రమోషన్లలో పూర్తి స్వేచ్ఛను కల్పించారు. వీటన్నింటి ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు సత్వర న్యాయం అందించడం, ధర్మాన్ని కాపాడటం. సమాజంలో ఉన్న అన్యాయాన్ని తొలగించడంతో పాటు రాజ్యాంగ ముఖ్య లక్ష్యమైన సామాజిక న్యాయాన్ని అందరికీ అందేలా చేయడమే. అంతేకాకుండా న్యాయ సమీక్ష అధికారాన్ని కట్టబెట్టి రాజ్యాంగానికి రక్షకునిగా న్యాయ వ్యవస్థను నిర్మించడమైంది. ఇన్ని రకాల ప్రత్యేకతలు ఉన్నా, అనేక సందర్భాల్లో కేసులు నమోదు కావడంతో చిట్టచివరికి ఈ విషయాన్ని గమనించి న్యాయ వ్యవస్థలో సిబ్బంది నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి అనే నిర్ణయం తీసుకున్నట్టు కనిపిస్తున్నది. కానీ అది కూడా పాక్షిక న్యాయమేనని చెప్పక తప్పదు. కాబట్టి రాజ్యాంగం లోని ఆర్టికల్ 146, 229 లను సవరించి అనగా రాజ్యాంగ సవరణ చేసి జనాభా నిష్పత్తి ప్రకారం న్యాయ వ్యవస్థలోనీ ప్రతి స్థాయిలో మరియు ప్రమోషన్లలో కూడా సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల న్యాయ మూర్తుల నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలి. అందుకు సుప్రీంకోర్టు సిబ్బంది నియామకాల కోసం తీసుకున్న ఈ నిర్ణయం రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా ప్రజలందరి దృాఎష్టిలో పడి ప్రజాభిప్రాయం రూపొందడానికి మార్గం సుగమం అవుతుంది. మరోవైపు ప్రజలు చైతన్యముతో తమ వాటాను డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది. అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదన్నట్లు, న్యాయ శాఖ కూడా ప్రజల ఒత్తిడికి, అభిప్రాయానికి తలొగ్గే పరిస్థితులు సృాఎష్టించాలి. అందులో పనిచేసే వారు కూడా అందరిలాంటి మనుషులేనని గుర్తెరగాలి. ప్రజా ఉద్యమాల ద్వారానే చరిత్రలో అనేక మార్పులు జరిగాయి. సామాజిక మాధ్యమాలు ప్రజా ఉద్యమాల నిర్మాణంలో అనేక దేశాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న ప్రస్తుత తరుణంలో యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమేనని భావించవచ్చు.

### కల్తీకల్లు మృతుల కుటుంబాలకు

# ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రర్‌రావు



హైదరాబాద్: కూకట్పల్లి కల్తీ కల్లు ఘటనలో మృాఎతి చెందిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షలు, బాధితులకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్తీ కల్లు ఘటనలో అనధికారికంగా ఆరుగురు మృాఎతి చెందారు. ఒకటి రెండు సీసాల కల్లు తాగిన వారి కిడ్నీలు దెబ్బతిన్నాయి. కల్తీ కల్లులో సైకో ట్రాఫిక్ సబ్ స్టన్స్ కలిపినట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఎక్సైజ్ శాఖ కల్లు కాంపౌండ్ వారితో కుమ్మక్కైంది. ఈ ఘటన మొదటిసారి కాదు.. గతంలోనూ వెలుగు చూశాయి. ఎక్సైజ్ అధికారులు రోజూ కల్లు కాంపౌండ్లలో తనిఖీలు చేయాలి. ఇలాంటి ఘటనలు వునరావృాఎతం కాకుండా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలి అని రామచందర్రావు అన్నారు.

### బిఆర్ఎస్ నేతలను చూసి కాంగ్రెస్ వాళ్లు

# గజగజ వణుకుతున్నారు

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెసోల్లు బిఆర్ఎస్ నాయకులను చూసి గజ గజ వణుకుతున్నారు. బిఆర్ఎస్ నాయకుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అక్రమంగా పోలీసు కేసులు పెట్టి వేధిస్తున్నారు. కేవలం ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తిగా ఇవ్వడం లేదంటే కేసులు పెట్టి జైలుకు పంపారు. ఎసిబి ఆఫీస్ నుండి నడుచుకుంట వస్తే కేసులు పెట్టారు. మేడిగడ్డ పరిశీలనకు వెళ్తే కేసు. ఫార్ములా ఈ రేస్ తో పెట్టుబడులు ఆకర్షించి పేదలకు ఉద్యోగాలిద్దామని ఆలోచిస్తే కేసులు. రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి నాయకుల వరకు అందరిమీద కేసులు పెడుతున్నారు. 89 కేసులున్న వ్యక్తి, ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ హోం మంత్రి,ముఖ్యమంత్రి గా ఉన్నడు కాబట్టే ఇలాంటి కేసులు. చేతకాని దద్దమ్మల చేతిలో తెలంగాణ శిథిలమైపోతున్నది. దురదృాఎష్టవశాత్తు తెలంగాణ దొంగల పాలైందన్నారు. ఆ దొంగల పాలన ఎప్పుడు అంతమైతదోనని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.

రైతు రాజ్యం ఎవరు తెచ్చారో బహిరంగ చర్చకు వస్తామని చెప్పి తప్పించుకొని తిరుగుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ కు పాలించే నైతిక హక్కు లేదన్నారు, బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీకి రక్షణ సంస్థగా మారిందని,రేవంత్ ప్రొటెక్షన్ ఫోర్స్ గా బిజెపి నాయకులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి ,కాంగ్రెస్ పార్టీలు కలిసి రైతులకు యూరియా ఇవ్వడంలో విఫలమయ్యాయన్నారు. దేశంలో ఉన్న నిధుల్ని గుజరాత్ కు తరలిస్తున్న బిజెపి, గుజరాత్ లో కోట్లు ఖర్చు పెట్టి బ్రిడ్జి కడితే,

బ్రిడ్జి కూలి 12 మంది మృాఎతి చెందారని, ఏ ముఖం పెట్టుకొని బిజెపి దేశాన్ని పాలిస్తుందని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకపోతే గల్ల పట్టి అడుగుతమని హెచ్చరించారు. సిద్దరామయ్యను తీసుకొచ్చి హామీ ఇప్పించాడని, ఇవుడు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుంటే కాంగ్రెస్ బిజెపిని గ్రామాల్లో తిరగనివ్వమన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు హారతులు పడుతూ ఆదరిస్తున్నారన్నారు. పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థులు పాము కాటుకు గురైతే మంత్రులు వెళ్లి దావతులు చేసుకున్నారు కానీ బాధితులను ఆదుకోలేదు. గతంలో కేసిఆర్ పాలనలో ఏం జరిగినా వెంటనే చర్యలుండేవి,బాధితులకు న్యాయం జరిగేది,ఉద్యోగం కూడా ఇచ్చేవారు. బహిరంగ చర్చకు రమ్మంటే విమానాలు ఎక్కి పారిపోతున్నారు. మత్తు మందు ఇచ్చి మోసం చేయాలని చూస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు అన్నారు,ఫార్ములా ఈ రేస్ కేసు అన్నారు.. ఇవన్నీ చూపెట్టి. రైతు సమస్యలు,విద్యార్థుల సమస్యలు,లగచర్ల భూములు,బనకచర్ల నీటి దోపిడి, కంచ గచ్చిబౌలి భూముల గురించి మాట్లాడుతున్నారని తప్పుదోవ పట్టించే కుట్ర చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో కేసిఆర్ పాలనలో జరిగిన సంక్షేమం గురించి, మిషన్ భగీరథ, వెయ్యి గురుకులాలు, ప్రభుత్వ ఉద్యోగాలు,కళ్యాణ లక్ష్మి,కెసిఆర్ కిట్ వంటి పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి విజయం సాధించాలని కోరారు.

# తెలుగు రాష్ట్రాలలో డ్రగ్స్ కలకలం



- హై హీల్స్‌లో డ్రగ్స్ పెట్టి సరఫరా చేస్తున్న మహిళ
- హైదరాబాద్ పబ్లలో మరోసారి దాడులు చేస్తున్న అధికారులు
- అనూహ్యంగా పట్టుబడుతున్న వైద్యులు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ ప్రకంపనలు.. వైజాగ్, హైదరాబాద్లో డాక్టర్లే డ్రగ్స్ కొంటూ ఇంతలా దొరుకుతున్నారేంటి? ఎందరికో ఆరోగ్య పాఠాలు చెప్పే డాక్టర్లే ఇలా డ్రగ్స్ వాడ్డమేంటి? అటు వైజాగ్ ఇటు హైదరాబాద్లోనూ సేమ్ సీన్.. ఈ మూడు కేసుల్లోనూ డాక్టర్లే కామన్ పాయింట్. గతంలో పట్టుబడ్డ డాక్టర్లు ఎవరు? ఎలాంటి వారు? డాక్టర్లు ఎందుకిలా డ్రగ్స్ కి బానిసలవుతున్నారు?

**హైదరాబాద్‌లో మరో డ్రగ్ ముఠా గుట్టు రట్టు**

డాక్టర్లే ప్రమాదకర మాదక ద్రవ్యాలు వాడ్డమేంటి?తెలంగాణ నార్కోటిక్స్ డ్రగ్స్ డిపార్ట్ మెంట్ కు చెందిన ఈగల్ టీం అధికారులు హైదరాబాద్ లో మరొక డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా దందా నడుస్తున్నట్లు గుర్తించారు. రెస్టారెంట్ యాజమాని సూర్య ను అదుపులోకి తీసుకొని విచారించగా మొత్తం డ్రగ్స్ నెట్ వర్క్ బయటపడింది. దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు ఈగల్ టీమ్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మల్నాడు రెస్టారెంట్ యాజమాని సూర్య సిటిలోని పలు పబ్ లు, రిసార్ట్ లు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలకు డ్రగ్స్ సరఫరా చేసినట్లు గుర్తించారు.

**20 సార్లు డ్రగ్స్ కొన్న ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. ప్రసన్న**

ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రసన్న దాదావు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు.. విచారణలో తేలిందని చెప్పారు అధికారులు. మొత్తం 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడని అంటున్నారు. ప్రముఖ పబ్లు, రిసార్ట్ లకు వెళ్లి డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు గుర్తించారు. ప్రిజం, ఫామ్, బర్డ్ బాక్స్, బ్లాక్ 22, వాక్ కోరా, బ్రాడ్ వే పబ్ లలో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు గుర్తించారమన్నారు. వాక్ కోరా, బ్రాడ్ వే, పబ్ ల యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ రాజాశేఖర, కోరా పబ్ పృాఎథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

**లేడీ హైహీల్స్ లో డ్రగ్స్ పెట్టుకుని సరఫరా**

కొంపల్లిలో డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో ఈగల్ టీం అధికారులు దాడి చేసి నెట్ వర్క్ గుట్టురట్టు చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన మహిళ తన హై హీల్స్ లో పెట్టి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. సూర్యకు నైజీరియన్స్ డ్రగ్స్ పార్సిల్స్ అందజేసే వారన్నారు. మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య అతని మిత్రుడు హర్షలను అరెస్టు చేసి విచారణ జరువుతున్నారు. అయితే మల్నాడు హోటల్ లో ఎలాంటి డ్రగ్స్ దొరకలేదని తమ ఓనర్ బంధువుల ఇష్యూ తమకు ముడి పెట్టవద్దని మల్నాడు హోటల్ జనరల్ మేనేజర్ అంటున్నారు.

**వైజాగ్ లో కృాఎష్ణ చైతన్య అనే డ్రగ్ డాక్టర్ అరెస్ట్**

మొన్న విశాఖలోనూ ఒక డాక్టర్ డ్రగ్స్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇతడి పేరు డాక్టర్ కమ్మెళ్ల కృాఎష్ణ చైతన్య వర్మ. డ్రగ్స్ మాఫియాతో సంబంధాలు ఉన్న డాక్టర్ చైతన్య వర్మను అరెస్టు చేసారు విశాఖ పోలీసులు. డ్రగ్స్ మాఫియాతో డాక్టర్కు లింకులున్నట్టు తేల్చారు.. కూర్మన్నపాలెం ఏ ప్లస్ హాస్పిటల్ కు సీఈవోగా పని చేస్తున్నారు డాక్టర్ కృాఎష్ణ చైతన్య. డాక్టర్ చైతన్య కొకైన్ కోసం 60 వేల రూపాయలు ఇచ్చినట్టు పోలీసులకు ఆధారాలు లభించాయి. డాక్టర్ కొకైన్ కు అలవాటు పడినట్టు పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చారు. డాక్టర్ కృాఎష్ణ చైతన్యను అరెస్టు చేసి కటకటాల వెనక్కు నెట్టారు.

**డా. చైతన్యతో మూడుకు చేరిన అరెస్టుల సంఖ్య**

డాక్టర్ చైతన్యతో.. ఈ కేసులో అరెస్టుల సంఖ్య మూడుకు చేరింది. మరి కొంతమంది పాత్ర పైనా ఆరా తీస్తున్నారు పోలీసులు. ఇప్పటికే థామస్, అక్షయ్ అనే ఇద్దర్ని అరెస్టు చేశారు విశాఖ పోలీసులు. 25 గ్రాముల కొకైన్.. 3.6 లక్షల నగదు సీజ్ చేశారు. వెల్డింగ్ మిషన్ తో పాటు.. కారును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదులో రూ.60 వేలు డాక్టర్ సమకూర్చినట్టు నిర్ధారణకు వచ్చారు పోలీసులు. నిందితులకు ఉన్న లింకులపై ఆరా తీస్తున్నారు పోలీసులు.

**ప్రిన్స్, బుచ్చి అనే నిందితుల కోసం గాలింపు**

ఢిల్లీకి చెందిన ప్రిన్స్, బుచ్చి అనే మరో ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నారు. తాజాగా ఈ కేసులో డాక్టర్ పాత్ర బయటపడడంతో విశాఖలో తీవ్ర కలకలం చెలరేగుతోంది. డ్రగ్స్ కేసులో ఎంతటి వారి పాత్ర ఉన్నా సరే ఉపేక్షించేది లేదని అంటున్నారు పోలీసులు. కాగా రాష్ట్ర మాదకద్రవ్యాల నిరోధక విభాగం ఈగల్ తో కలిసి నగర పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లో గత శనివారం ఢిల్లీలో రూ.15 లక్షల విలువైన 25 గ్రాముల కొకైన్ను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే.

**డా. నమ్రత చిగురుపాటి అనే డాక్టర్ అడ్డంగా బుక్**

ఇటీవల హైదరాబాద్కు చెందిన డా. నమ్రత చిగురుపాటి భారీ మొత్తంలో కొకెయిన్ను డెలివరీ తీసుకుంటూ పోలీసులకు చిక్కడంతో అదో సంచలనంగా మారింది. రూ.5 లక్షల విలువైన మాదర ద్రవ్యాలను కొరియర్ నుంచి డెలివరీ తీసుకుంటుండగా పోలీసులకు దొరికిపోయారామె. ఈ లేడీ డాక్టర్ కి.. డ్రగ్స్ సరఫరా చేసిన ఏజెంట్ బాలకృాఎష్ణను కూడా అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. అయితే, ఈమెకు కొకెయిన్ను సరఫరా చేసిన ప్రధాన నిందితుడు వన్ష్ థక్కర్ మాత్రం పరారయ్యాడు. డా. నమ్రతకు ఇద్దరు పిల్లులు. ఆమె భర్త నుంచి విడాకులు తీసుకున్నారు. షేక్పేటలోని ఓ ఖరీదైన అపార్ట్మెంట్లో ఉంటున్నారు. 2014లో పీరమ్చెరువులోని ఓ కాలేజీలో ఆమె ఎంబీబీఎస్ చేశారు. ఆ తరువాత 2017లో కొచ్చిలో రేడియేషన్ ఆంకాలజీలో ఎమ్డీ పూర్తి చేశారు. 2021-22లో స్పెయిన్లో ఎంబిఏ చేశారు. అక్కడ ఉండగా ఆమెకు డ్రగ్స్ అలవాటయ్యాయి. ఇది వ్యసనంగా మారడంతో ఇండియాకు వచ్చాక కూడా తాను డ్రగ్స్ తీసుకోవాలని భావించినట్టు విచారణలో చెప్పారామె. ఇక్కడ స్థానిక డీజేల ద్వారా ఆమె తొలుత డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. ఆ తరువాత నమ్రత తన బాయ్ఫ్రెండ్ ద్వారా ముంబైకి చెందిన డ్రగ్స్ కింగ్పిన్ వన్ష్ థక్కర్ పరిచయమయ్యాడు. థక్కర్ వద్ద డ్రగ్స్ సరఫరా చేసే కొరియర్గా పనిచేసే వాడినని బాలకృాఎష్ణ పోలీసుల విచారణలో చెప్పాడు. ఇలా చేయడం వల్ల తనకు కమీషన్ వచ్చేదని అన్నాడు.

**57 చిన్న ప్యాకెట్లలో సరఫరా చేసిన ఏజెంట్**

మే 8న హైదరాబాద్లో నమ్రత తన కారులో ఉండగా బాలకృాఎష్ణ ఆమెకు కొకెయిన్ ఇచ్చాడు. మరో రూ.10 వేలు అదనంగా తీసుకున్నాడు. ఈ క్రమంలోనే వారిని అరెస్టు చేశామని చెప్పారు రాయదుర్గం పోలీసులు. ఈ డీల్కు సంబంధించిన కీలక ఆధారాలను కూడా స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఏడాదిగా థక్కర్ నుంచి ఆమె కొకెయిన్ కొనుగోలు చేస్తున్నట్టు సమాచారం. నెలకోసారి డ్రగ్స్ కొంటారు. డ్రగ్స్ డెలివరీ ఎప్పుడు- ఎక్కడ చేసేదీ థక్కర్ వాట్సాప్లో సమాచారమిస్తాడు. ఈ మెసేజీలు వాతంతట అవే డిలీట్ అయిపోయేలా ఆమె మెసేజీ ఆప్షన్ ఆన్ చేసి పెట్టుకున్నారని చెప్పారు పోలీసులు. ఈ కొకెయిన్ను బాలకృాఎష్ణ- 57 చిన్న చిన్న ప్యాకెట్లలో సరఫరా చేసినట్టు వివరించారు పోలీసులు.

# అప్పుల వలయంలో మధ్యతరగతి ప్రజలు!

భారతదేశం ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో అగ్రస్థానంలో నిలుస్తోంది. ఐటీ రంగం, స్టార్టప్ సంస్కృతి, ఉత్పత్తి రంగం, డిజిటల్ వ్యవస్థ, విదేశీ పెట్టుబడులు వంటి రంగాల్లో దేశం ముందుకు దూసుకెళుతోంది. అయితే, ఈ గణాంకాల మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా వెనకపడిపోతున్నారు. వారి చేతికి వచ్చే ఆదాయం ఎక్కువ కాలం మిగలకుండా ఖర్చుల ఊబిలో మునిగి పోతుంది. దేశం అభివృద్ధి చెందుతున్నా, ఈ వర్గం పొదుపులు చేయలేకపోతున్నది, అప్పుల ఊబిలో చిక్కుకున్నది. ఇదే విషయం ఇప్పటికీ అత్యంత ఆందోళనకరంగా మారుతోంది. మధ్యతరగతికి చెందిన వ్యక్తుల నెల ఆదాయం వేతనాల రూపంలో ఉన్నప్పటికీ, జీవన వ్యయం అనేది అంతకంటే వేగంగా పెరుగుతోంది. బియ్యం, కూరగాయలు, గ్యాస్, విద్యుత్, పెట్రోల్, ఇంటి అద్దె, స్కూల్ ఫీజులు, మెడికల్ ఖర్చులు వంటి అన్ని అవసరాల ధరలు పదే పదే పెరిగిపోతున్నాయి. వీటిని తీరుస్తున్నంత మాత్రాన వారి వేతనం పూర్తిగా ఖర్చైపోతుంది. పొదుపుకు స్థలం ఉండడం లేదు. ఇంకెక్కడైనా డబ్బు మిగిలినా, అది వివిధ అప్పులకు బానిస అవుతోంది.

ఇదే సమయంలో, మధ్యతరగతి కుటుంబాలపై సోషియల్ మీడియా ప్రభావం తీవ్రమైంది. ఇతరుల జీవనశైలిని చూసి తాము కూడా అదే స్థాయిలో జీవించాలనే ఒత్తిడి ఏర్పడుతోంది. ఫ్యాషన్ వస్తువులు, బ్రాండెడ్ వస్త్రాలు, మొబైళ్లు, కొత్త ఎలక్ట్రానిక్ వస్తువులు కొనడం ఓ మోజుగా మారింది. వీటిని కొనడం కోసం తక్షణ డబ్బు లేకపోతే, క్రెడిట్ కార్డులు అందుబాటులో ఉన్నాయి. తక్కువ కష్టంతో ఎక్కువ ఖర్చు చేసే అలవాటు పెరిగిపోయింది. ఇవన్నీ పొదుపుల అవకాశాన్ని తగ్గించేస్తున్నాయి. క్రెడిట్ కార్డ్ వాడకం ఆధునిక మధ్యతరగతి కుటుంబాలకు ఓ శాపంగా మారింది. డబ్బు లేకపోయినా, "ఇప్పుడే కొనండి – తర్వాత చెల్లించండి" అనే సౌకర్యం తో వారు సరుకులు కొనుగోలు చేస్తున్నారు. కానీ క్రెడిట్ కార్డు బిల్లు వడ్డీ సహా తిరిగి చెల్లించలేకపోతే, అది పెద్ద భారం అవుతుంది. ఓ కార్డ్ బిల్లు చెల్లించేందుకు ఇంకో కార్డు నుండి నగదు తీసుకోవడం, ఆ తర్వాత రీపేమెంట్కి డబ్బు లేకపోవడం ,ఇలా ఒక బాణం మరొక బాణాన్ని వేసినట్లు అప్పులు పెరిగిపోతున్నాయి. ఫలితంగా మధ్యతరగతి వ్యక్తి పొదుపు చేసే అవకాశం లేని స్థితికి చేరిపోతున్నాడు.

ఇంకో ప్రధాన సమస్య వ్యక్తిగత రుణాలు. ఒక్కసారి ఆర్థిక సమస్య ఏర్పడితే, పర్సనల్ లోన్లు అనేవి సులభంగా అందుబాటులోకి వస్తున్నాయి. పాన్ కార్డ్, బ్యాంక్ స్టేట్మెంట్ ఉంటే చాలు–ఆన్లైన్లోన్ యాప్లు ఎంతో తక్కువ సమయంలో పెద్ద మొత్తాలను కూడా ఇస్తున్నాయి. కానీ వీటికి వడ్డీ భారీగా ఉండటంతో తిరిగి చెల్లించలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో అప్పు మీద అప్పు వస్తోంది. దీని ఫలితంగా మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక స్థిరత్వం పూర్తిగా దెబ్బతింటోంది. పొదుపు చేసే స్థలమే ఉండదు. ఆరోగ్య ఖర్చులు కూడా అత్యంత కీలకంగా మారాయి. చిన్న చిన్న వైద్య సేవలు కూడా ప్రైవేట్ హాస్పిటళ్లలో వేల రూపాయలు ఖర్చవుతున్నాయి. సరైన హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల, అనుకోని ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చవుతుంది. అప్పటికి తక్షణ అవసరాల కోసం అప్పు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ వ్యవహారంలో పొదుపు చేయడం అసాధ్యం.

ఇల్లు కొనాలన్న కల ప్రతి మధ్యతరగతి కుటుంబానికి ఉంటుంది. కానీ స్థల ధరలు, ఫ్లాట్ల ధరలు చాలా ఎక్కువగా ఉండటం, హౌసింగ్ లోన్లు తీరుస్తున్న వడ్డీల భారం వల్ల నెలవారీ ఆదాయంలో ఎక్కువ భాగం ఈ లోన్ల ఈ ఎం ఐ కింద పోతుంది. వీటితో పాటు, పిల్లల చదువు ఖర్చులు , ప్రైవేట్ స్కూల్ ఫీజులు, కోచింగ్ సెంటర్లు, కాంపిటీటివ్ పరీక్షల కోర్సులు వంటి వాటికి వేలల్లో ఖర్చవుతున్నాయి. ఇవన్నీ కలిపినప్పుడు, పొదుపు చేయడం అనే ఆలోచనే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది కేవలం ఆర్థిక పరిస్థితి విషయంలో మాత్రమే కాదు. మానసిక ఒత్తిడి కూడా ఈ మధ్యతరగతి వర్గాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. నెల చివరికి ఖర్చులు తీరుస్తూ అప్పుల ఒత్తిడిలో ఉండటం, పొదుపు చేయలేని బాధ, కుటుంబ భవిష్యత్తుపై భయం, ఇవన్నీ కలిపి ఆత్మస్థైర్యాన్ని తగ్గిస్తున్నాయి. ఇది తమ జీవిత నాణ్యతపై దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం చూపుతున్నది.

ఈ సమస్యను పరిష్కరించాలంటే, వ్యక్తిగత స్థాయిలో చిత్తశుద్ధితో ఆర్థిక నియంత్రణ అవసరం. అవసరమయ్యే దానికే ఖర్చు పెట్టే అలవాటు పెంపొందించుకోవాలి. పొదుపు చేయడాన్ని మొదటి ప్రాధాన్యంగా భావించాలి. ఇంటి బడ్జెట్ను ముందుగానే ప్లాన్ చేయడం, ఖర్చులను ట్యాబులేట్ చేయడం ద్వారా అవగాహన పెరుగుతుంది. పన్ను మినహాయింపు ప్రయోజనాల కోసం సేవింగ్స్ ప్లాన్లను, పొడవైన పెట్టుబడులను పరిగణనలోకి తీసుకోవాలి. మెడికల్ ఇన్సూరెన్స్ తప్పనిసరి. రిటైర్మెంట్ కోసం నేషనల్ పెన్షన్ స్కీమ్వంటి ప్రణాళికలు అవసరం. ఇంకో పక్క ప్రభుత్వాలు కూడా మధ్యతరగతికి ప్రోత్సాహకరంగా విధానాలు రూపొందించాలి. ఉచితంగా ఆర్థిక అవగాహన కార్యక్రమాలు, బ్యాంక్ సేవల విస్తరణ, మిడ్–ఇన్కమ్ హౌసింగ్ స్కీమ్లు, నిస్సందేహంగా సేవలపై పన్ను తగ్గింపులు వంటి కార్యక్రమాలు తీసుకురావాలి. విద్యా, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వ విభాగాలు మంచి సేవలు అందించాల్సిన అవసరం ఉంది. మొత్తానికి, భారతదేశం ఆర్థికంగా ఎంత వేగంగా ఎదిగినా, ఆ అభివృద్ధి ఫలాలు మధ్యతరగతి కుటుంబాలకు కూడా అందాలి. అప్పుల ఊబిలో నుంచి బయటపడేందుకు వారికి మద్దతు అవసరం. ఇదే సమయంలో వారు స్వయంగా తమ జీవనశైలిని మార్చుకోవాలి. అధిక ఖర్చులకు బదులుగా, స్మార్ట్ ప్లానింగ్ ద్వారా పొదుపులు పెంచుకునే మార్గాన్ని ఎంచుకోవాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి, వ్యక్తిగత సంతోషం, భవిష్యత్ భద్రత కలుగుతుంది. అభివృద్ధి అర్థవంతంగా మారేది అప్పుడే. మధ్యతరగతి భారతీయుని ఆర్థిక జీవితం అనేది ఒక తేలియాడే నౌకలాంటిది, అడుగడుగునా జీవన వ్యయాల అలలు ఎదురవుతున్నాయి, అప్పుల ముంపు ప్రమాదంగా మారుతోంది. దేశం గర్వించదగినవిధంగా అభివృద్ధి బాటలో దూసుకుపోతున్నా, ఆ అభివృద్ధి ఫలాలు ఈ వర్గానికి అందకపోవడం నిజంగా విచారకరం. పొదుపు అనేది పాత తరం విలువగా మారిపోతున్న ఈ రోజుల్లో, మధ్యతరగతి జీవితం "తక్కువ ఆదాయం – అధిక వ్యయం – శూన్య పొదుపు – అపార అప్పు" అనే నాలుగు మూలల మధ్య బంధించబడి ఉంది. ఇది ఆర్థిక సమస్యే కాదు, ఇది ఒక జీవన విధానం వైఫల్యం. ఇప్పటి తరపు మధ్యతరగతి వ్యక్తి అవసరాల కంటే ఇష్టాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాడు. ఇది ఒత్తిడితో కూడిన, బహుళ నిర్ణయాలతో నిండి ఉన్న ప్రపంచం. ఈ పరిస్థితిలో బతుకుదెరువు కోసం పోరాడుతూ తన భవిష్యత్తును తానే తినేస్తున్నాడు. పెరుగుతున్న ఖర్చులు, అందుబాటులో ఉన్న క్రెడిట్ మాయలు, తప్పుతాగిన వినియోగ అలవాట్లు , ఇవన్నీ కలిసి అతన్ని అప్పుల ఊబిలోకి తోసేస్తున్నాయి. పైగా, ప్రభుత్వ పరంగా సరైన దారిదీపాలు లేకపోవడం, పాలసీ పరమైన లొసుగులు ఉండటం ఈ సమస్యను మరింత క్లిష్టం చేస్తున్నాయి.

కానీ, ఈ చీకటి నీడల్లో వెలుగు కూడా ఉంది. మార్పు అనేది ఒక్క నిర్ణయం నుంచి మొదలవుతుంది. ప్రతి మధ్యతరగతి కుటుంబం తన ఆర్థిక స్థితిని అంచనా వేసుకోవాలి. ప్రతి వ్యక్తి తన అవసరాలూ, ఇష్టాలూ వేరు చేసుకొని, పొదుపు పట్ల నిబద్ధత కలిగించాలి. అవసరమైనదానికి ఖర్చు చేయాలి, కానీ అనవసరానికి తగ్గింపు అనివార్యం. అప్పు తీయడం కాకుండా, ఆపకుండా పొదుపు చేయడం అభ్యాసంగా మారాలి. చిన్న మొత్తాల్లోనైనా నెలకు కొంత డబ్బును భవిష్యత్తుకు కేటాయించడం జీవితాన్ని మలుపు తిప్పగలదు. పొదుపు అంటే మల్టీ మిలియన్ పెట్టుబడులు కావాల్సిన అవసరం లేదు ,దృఢ సంకల్పం ఉంటే చాలు.

ప్రభుత్వం కూడా మధ్యతరగతిని దేశాన్ని నడిపించే శక్తిగా గుర్తించి, వారికి అవసరమైన సాయం అందించాలి. పన్ను మినహాయింపులు, హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలు, విద్యా ప్రోత్సాహకాలు, చౌకగా రుణాలు, సామాజిక భద్రతా చర్యలు వంటి వాటి ద్వారా ఈ వర్గాన్ని మద్దతు ఇవ్వాలి. అదే సమయంలో, మధ్యతరగతి వారు కూడా తమ బాధ్యతను గుర్తించాలి, వారు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలక భాగం. వారి భద్రత, వారి భవిష్యత్తు ఈ దేశ అభివృద్ధికి మూలాధారం.

మధ్యతరగతి భారతీయుడికి నేడు అవసరమయ్యింది డబ్బు కాదు , ధైర్యం. అప్పుల నుంచి బయట పడాలనే ధైర్యం. పొదుపు చేయాలనే పట్టుదల. అవసరాల కంటే భవిష్యత్తును ముందుగా చూడగల దృష్టి. ఇది సాధ్యమే, ఎందుకంటే ఈ వర్గం అదే దేశాన్ని ముందుకు నడిపించగల శక్తి. మార్పు నేడు అవసరం.



# రేడియేషన్ కౌగిలిలో మానవాళి!

■ మానవ జీవితంలో భాగం అయిపోయిన ఇంటర్నెట్ ■ ఎక్కువ వేగంగా మన శరీరాన్ని తాకుతున్నరేడియేషన్ కిరణాలు ■ పెరిగిన టెక్నాలజీ తో ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాలు ■ సెల్ఫోన్ రేడియేషన్ కారణంగా డి ఎన్ ఏ కి ప్రమాదమంటున్న నివేదికలు ■ ఉపగ్రహ నెట్ సెల్ టవర్ కంటే ప్రమాదకరమన్న శాస్త్రవేత్తలు

తేజస్వి
హైదరాబాద్

ఇంటర్నెట్, సెల్ఫోన్లు, స్మార్ట్వాచ్లు, టవర్లు, వైఫై , సాటిలైట్ ఇంటర్నెట్ బీ ఇవన్నీ మానవ జీవితంలో భాగం అయిపోయాయి. టెక్నాలజీ లేకుండా ఒక్క రోజు కూడా మనం ఊహించలేని పరిస్థితి ఏర్పడింది. కానీ ఈ టెక్నాలజీ వల్ల మన ఆరోగ్యంపై వచ్చే దుష్ప్రభావాలు గురించి ఎంతమంది ఆలోచిస్తున్నారు? మనం రోజూ వాడే మొబైల్ ఫోన్లు, ఇంటి పక్కనే ఉన్న సెల్ టవర్లు మన శరీరంపై, మెదడుపై, మనసుపై ఎలాంటి రేడియేషన్ ను ప్రసరిస్తున్నాయో, అవి మనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తెస్తున్నాయో తెలియకుండానే జీవిస్తున్నాం. ఇది చాలా ప్రమాదకరమైన విషయం.

సెల్ఫోన్ పనిచేయడానికి అది టవర్కి సంకేతాలు పంపుతుంది. ఈ సంకేతాలు కిరణాల రూపంలో ప్రయాణిస్తాయి. వాటిని ఎలక్ట్రోమాగ్నటిక్ కిరణాలు అంటారు. మన శరీరం కూడా ఓ జీవరసాయనిక వ్యవస్థ. ఈ ఈఎం ఫ్ కిరణాలు శరీరంలోని కణాల మీద, ముఖ్యంగా మెదడుపై ప్రభావం చూపుతాయి. ఇది ఒక్కరోజులో జరిగే పని కాదు కానీ రోజూ గంటల తరబడి ఫోన్ వాడటం వల్ల మన శరీరంలో నెమ్మదిగా మార్పులు కలుగుతాయి. రాత్రిళ్లు ఫోన్ వాడటం, వంటివి ఎక్కువగా ప్రభావం చూపుతాయి. ఇప్పటికి మనం 2జి, 3జి, 4జి వాడాము. కానీ ఇప్పుడు 5జి వచ్చేసిం ది. 6జి కోసం ప్రయత్నం జరుగుతోంది. 5జి అనే టెక్నాలజీ చాలా వేగంగా పనిచేస్తుంది. కానీ దీని కోసం చాలా ఎక్కువ టవర్లు అవసరం. గతంలో ఓ పెద్ద టవర్ ఆవరణంలో వేల మంది ఫోన్లకి పని చేస్తే, ఇప్పుడు ప్రతి వీధిలో చిన్న చిన్న టవర్లు పెడుతున్నారు. వీటి నుంచి వచ్చే కిరణాలు ఎక్కువ వేగంగా మన శరీరాన్ని తాకుతున్నాయి. ఈ కొత్త టవర్ల వల్ల మన మీద వచ్చే రేడియేషన్ మోతాదు కూడా బాగా పెరిగింది. రోజూ మన శరీరంపై, ముఖ్యంగా మెదడుపై, గుండెపై ఈ కిరణాలు తాకుతుండటంతో నిద్రలేమి, ఒత్తిడి, తలనొప్పులు, మూర్ఛలు, అలసట, మానసిక అనారోగ్యం పెరుగుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఇప్పటి ప్రపంచంలో 5జి టెక్నాలజీ అంటే అత్యాధునిక వ్యవస్థ. ఇది ఇంటర్నెట్ వేగాన్ని విపరీతంగా పెంచుతుంది. సినిమాలు కొన్ని సెకన్లలో డౌన్లోడ్ అవుతాయి, వీడియో కాల్స్ మరింత స్పష్టంగా జరుగుతాయి. కానీ ఈ టెక్నాలజీకి కూడా మూలధనంగా ఉన్నది రేడియేషన్ వ్యవస్థే. 5జి అనేది మిల్లీమీటర్ వేవ్ అనే ప్రత్యేక తరంగాల్లో పని చేస్తుంది. ఇది చాలా తక్కువ పరిధిలో ఎక్కువ శక్తిని పంపుతుంది. అందుకే ప్రతి వీధిలో, ప్రతి సెంటర్లో చిన్న చిన్న టవర్లు పెడుతున్నారు. దీనివల్ల మన ఇంటి పక్కనే, బయట గోడ మీదే, ఈ టవర్లు నుంచి కిరణాలు రోజంతా మన శరీరాన్ని తాకుతూనే ఉంటాయి.

5జి లో ఉపయోగించే తరంగదైర్ఘ్యం చాలా చిన్నది. దీంతో ఇది గోడలు, చెట్లు వంటి అవరోధాలను సరిగా దాటలేకపోతుంది. అందుకే ఎక్కువ టవర్లు అవసరం అవుతున్నాయి. కానీ ఇదే ఎక్కువ ప్రమాదకరమైనది. 4జి టవర్ ఒకటి కొన్ని కిలోమీటర్ల పరిధిలో పని చేస్తే, 5జి టవర్ కేవలం కొన్ని మీటర్ల పరిధిలోనే పని చేస్తుంది. అయితే దాని ఫ్రీక్వెన్సీ ఎక్కువగా ఉంటుంది. ఇది శరీర కణాల్లో వేడి పెంచే, డి ఎన్ ఏ కణాలను దెబ్బతీసే ప్రమాదం కలిగిస్తుంది. ముఖ్యంగా మెదడు కణాలు, గుండె పక్కన ఉన్న కణాలు ఈ తరంగాలకు అత్యంత సున్నితంగా స్పందిస్తాయి.

ఇలాంటి రేడియేషన్ ప్రభావాలపై అనేక దేశాల్లో పరిశోధనలు జరిగాయి. స్వీడన్కు చెందిన డాక్టర్ లెన్నార్ట్ హార్డెల్ అనే శాస్త్రవేత్త సెల్ఫోన్ వాడకం కారణంగా మెదడు క్యాన్సర్ వచ్చే అవకాశాలపై అధ్యయనం చేశారు. అతని పరిశోధనల ప్రకారం, ఎక్కువ సంవత్సరాలు సెల్ఫోన్ వాడే వ్యక్తులకు మెదడు క్యాన్సర్ వచ్చే అవకాశాలు సాధారణ జనాభా కంటే రెండింతలు ఎక్కువగా ఉంటాయని వెల్లడైంది. ఇదే విషయాన్ని అమెరికాలోని నేషనల్ టాక్సికాలజీ ప్రోగ్రాం జరిపిన ప్రయోగాల్లోనూ గుర్తించారు. వారిలో మగ ఎలుకల్లో తల భాగంలో ట్యూమర్లు ఏర్పడినట్టు తెలిపారు. అలాగే, ఇటలీలోని రామ్జిని ఇన్స్టిట్యూట్ జరిపిన ఒక కీలక పరిశోధనలో కూడా సెల్ఫోన్ రేడియేషన్ కారణంగా డి ఎన్ ఏ కి ప్రమాదమని తేలింది. ఇది తరం తరానికి అనారోగ్య సమస్యలు తీసుకురాగలదని హెచ్చరించారు. దీని వల్ల జన్యువుల మార్పులకు, క్యాన్సర్కు కారణం కావచ్చు. ఇది గర్భిణీ స్త్రీలలో పిండానికి నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. పిండం ఎదుగుతున్న సమయంలో రేడియేషన్ వల్ల మెదడు అభివృద్ధి ఆలస్యం అవుతుంది, బరువు తక్కువగా ఉండే పిల్లలు పుడతారు.

పిల్లల మీద ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. పిల్లల తల చిన్నదిగా ఉండటంతో, ఫోన్ నుంచి వచ్చే రేడియేషన్ నేరుగా మెదడు వరకు తాకుతుంది. వారి మెదడు కణాలు ఇంకా పూర్తిగా ఎదగని దశలో ఉండటంతో, ఈ కిరణాల ప్రభావం తట్టుకోలేరు. ఈ కారణంగా చిన్న వయస్సులోనే పిల్లలకు తలనొప్పులు, కన్సన్ ్రషన్ లోపం, ఒత్తి డి, నిరసక్తత లాంటి లక్షణాలు కనిపిస్తాయి. దీని ప్రభావం చదువుపై, మానసిక ఆరోగ్యంపై ప్రతికూలంగా ఉంటుంది. ఇంకొన్ని శాస్త్రీయ నివేదికలు చూపుతున్న విషయాలు మనల్ని ఆలోచ నలో పడవేస్తాయి. ఫ్రాన్స్లో ఒక నివేదిక ప్రకారం, వై ఫై రౌటర్ల దగ్గర ఎక్కువసేపు ఉండే పిల్లలలో నిద్రలేమి, అలసట, మానసిక ఒత్తిడి లాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ రేడియేషన్ మన శరీరంలో మెలటొనిన్ అనే హార్మోన్ను దెబ్బతీస్తుంది. అదే హార్మోన్ మన నిద్రకు, మెదడు విశ్రాంతికి కారణం. ఇది తక్కువగా ఉత్పత్తి అయితే నిద్ర తక్కువగా వస్తుంది. దీని వల్ల మరిన్ని ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. ఇంకా మనం పరిగణలోకి తీసుకోలేని విషయం ఏమిటంటే స్మార్ట్ఫోన్లు,వై ఫై , స్మార్ట్ టీవీలు, ల్యాప్టాప్లు, బ్లూటూత్ డివైస్లు అన్నీ కలిపి ఒక ఇంటిలో ఎన్నో సిగ్నల్స్ ను విడుదల చేస్తాయి. ఈ సిగ్నల్స్ రాత్రంతా మన శరీరాన్ని తాకుతూ ఉంటాయి. ముఖ్యంగా మన తలదానిలో వాటిని ఉంచితే మెదడు బాగా ప్రభావితమవుతుంది. కొన్ని కుటుంబాల్లో మెదడు అలసట, మానసిక ఆందోళనలు, చిన్న చిన్న మూర్ఛలు కూడా రికార్డయ్యాయి. ఇది అంత తేలికగా తీసుకునే విషయం కాదు.

మరి ఇప్పుడే మనం ఈ సమస్యపై స్పందించకపోతే భవిష్యత్తులో పరిణామాలు మరింత తీవ్రమవుతాయి. ఇది అర్థం చేసుకోవాలి టెక్నాలజీ మన అవసరాలకు ఉపయోగపడితే సరిపోదు, మన ఆరోగ్యానికి హాని కలిగించకుండా ఉండాలి. అది ఎలా వాడుతున్నామన్నది చాలా ముఖ్యమైన విషయం. ఫోన్ మాట్లాడేటప్పుడు చెవికి దగ్గరగా పెట్టకూడదు. స్పీకర్ మోడ్ లో మాట్లాడాలి. ఈ చిన్నచిన్న జాగ్రత్తలే మన జీవితాలను, మన కుటుంబాలను, మన భవిష్యత్తును రక్షించగలవు. ఎందుకంటే ఆరోగ్యం లేకుండా టెక్నాలజీ వాడక ప్రయోజనం ఉండదు. మనం ఆరోగ్యంగా ఉంటేనే టెక్నాలజీ ప్రయోజనం పొందగలము. ఇక ముందు తరాల ఆరోగ్య భద్రత మన చేతుల్లోనే ఉంది. దీన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఆరోగ్యంగా, సురక్షితంగా టెక్నాలజీని వాడటమే అసలైన పరిష్కారం. ఇప్పుడు స్టార్ లింక్ అనే టెక్నాలజీ ద్వారా సాటిలైట్ ఇంటర్నెట్ అందు బాటులోకి వస్తోంది. అంటే, ఆకాశంలో వేలాది ఉపగ్రహాలు మనం నిద్రిస్తున్నప్పుడు కూడా ఎలక్ట్రోమాగ్నెటిక్ తరంగాలను భూమిపైకి పంపుతున్నాయి. ఇది పక్కనే ఉన్న సెల్ టవర్ కంటే ప్రమాదకరమైనది అని కొంతమంది శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ సాటిలైట్ సిగ్నల్స్ రోజు మొత్తం మన శరీరాన్ని తాకుతూనే ఉంటాయి. ఇది దీర్ఘకాలంలో మన శరీరంలోని డీఎన్ఏ కణాలనైనా, మానసిక స్థితినైనా దెబ్బతీసే ప్రమాదం ఉంది.

పక్షులు, తేనెటీగలు, ఇతర చిన్న జీవులపై ఈ కిరణాలు ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. పక్షులు గూళ్లు వదిలిపెట్టడం, తేనెటీగల సంఖ్య తగ్గిపోవడం మొదలైనవి ఇప్పటికే జరుగుతున్నాయి. ఇవి పర్యావరణానికి పెద్ద ప్రమాదమే. తేనెటీగలు లేకపోతే పుష్పాలు పండే అవకాశం ఉండదు. అంటే భవిష్యత్తులో భోజనం కూడా తక్కువవుతుంది. ఇది మనకు సంబంధం లేనిది కాదు. ఈ జీవాలు మానవ జీవన వ్యవస్థలో ముఖ్యమైన భాగం. ఈ సమస్యలన్నింటిని స్వయంగా మనం ఎదుర్కొంటున్నాం కానీ పట్టించుకోవడం లేదు. ప్రతి రోజు ఫోన్ చేతిలో ఉండాలి, నిద్రలోపలపాటు మెసేజ్లు చూడాలి, గేమ్లు ఆడాలి, వీడియోలు చూడాలి. ఫలితంగా మన శరీరాన్ని మనమే నాశనం చేసుకుంటున్నాం. పిల్లలు ఇంకా చిన్నవయస్సులోనే కనులు బలహీనమవుతున్నాయి. కొంతమందికి నిద్రకోరత, నరాల బలహీనతలు, ఎముకలు నొప్పించడంలాంటి సమస్యలు వస్తున్నాయి. వీటన్నీ ఎక్కువగా కిరణాల వల్లే అంటున్నారు శాస్త్రవేత్తలు. కొన్ని దేశాలు ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ లాంటి దేశాలు స్కూళ్లలో వై ది నిషేధించాయి. చిన్నపిల్లలకు ఫోన్ ఇవ్వొద్దని చట్టం తీసుకొచ్చాయి. సెల్ టవర్ల సంఖ్య తగ్గిస్తున్నాయి. కానీ భారత్లో ఇంకా ఈ విషయంలో ఆచరణాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరగలేదు. మన దేశంలో టెక్నాలజీ వస్తోంది కానీ ప్రజల ఆరోగ్యం గురించి కచ్చితమైన అవగాహన లేదు. దీనిని తక్షణమే సరిచేయాలి.

ఇంతకీ పరిష్కారం ఏమిటి? మనమే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరం ఉన్నప్పుడు మాత్రమే ఫోన్ వాడాలి. స్పీకర్ మీద మాట్లాడాలి, బ్లూటూత్ వినిపించేవి తక్కువగా వాడాలి. రాత్రిపూట ఫోన్ వినియోగం పరిమితం చేయాలి. ఇంట్లో రాత్రి ఫోన్ ,ఇంటర్నెట్ వాడకం ఆపేయాలి. చిన్న పిల్లలకు ఫోన్ ఇవ్వకూడదు. గర్భిణీలు ఫోన్ పొట్ట దగ్గర పెట్టుకోకుండా ఉండాలి. అవగాహనే ప్రధాన ఆయుధం. ప్రజల్లో రేడియేషన్ గురించి సరైన అవగాహన కలిగినప్పుడే , మన ఆరోగ్యం, మన పిల్లల భవిష్యత్తు కాపాడబడుతుంది. టెక్నాలజీని ఉపయోగించుకోవడంలో తప్పు లేదు, కానీ దానిని మనం నియంత్రించాలి. అది మనల్ని నియంత్రించకూడదు.

# అమరుల త్యాగాలు ,భావోద్వేగాలకు గౌరవం ఇవ్వని అధికార విపక్షాలు




మన్నారం నాగరాజు
95508 44433

■ "బిఆర్ఎస్, కాంగ్రెస్" పార్టీల పాలన లో యథా తథం ■ సుమారు 369 మంది అమరులైనట్లు అనధికారిక గణాంకాలు ■ అందరికీ అందుబాటులో లేని వైద్య సేవలు, పింఛన్, ప్రాధాన్య చికిత్స వసతులు ■ తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన వారి కుటుంబాలకు న్యాయం చేయాల్సిందే ■ తెలంగాణ ఉద్యమానికి శ్వాస వలె జీవించిన కవులు, కళాకారులు

తెలంగాణ ఆవిర్భావానికి పునాది వేసింది 1969లో జూన్ ఉద్యమం. ఆ ఉద్యమంలో యువత చెలరేగి పోరాడింది. విద్యార్థులు, యువకులు, కార్మికులు, రైతులు – అన్నివర్గాల వారు "తెలంగాణకు నీటి హక్కు, ఉద్యోగ హక్కు, తానదైన పాలన" కోరుతూ నిలబడ్డారు. ఆ ఉద్యమంలో సుమారు 369 మంది అమరులైనట్లు అనధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వారి బలిదానం వల్లే తెలంగాణ భావన బలపడింది, ఉద్యమం పరిపక్వమైంది.

కానీ విచారకరం ఏమంటే – ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దాన్ని దాటి పోతున్నా, అప్పటి ఉద్యమకారుల జీవితం ప్రభుత్వ దృష్టికి ఆవరించడంలేదు. ముఖ్యంగా ఆరోగ్య పరంగా వారిలో చాలామంది నేడు మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, వయోవృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది మూలకాడల వలె బ్రతుకుతున్నారు. వారిలో కొందరికి ఆధారిత కుటుంబాలే ఉన్నా, వారి ఆరోగ్యానికి అవసరమైన వైద్య సేవలు, పింఛన్, లేదా ప్రాధాన్య చికిత్స వసతులు అందుబాటులో లేవు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఇది ఒక విధమైన నైతిక బాధ్యత. ఒక్కొక్కరిగా ఉద్యమకారులను గుర్తించి, వారికి ప్రత్యేక ఆరోగ్య కార్డులు జారీ చేసి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక చికిత్స బ్లాకులు ఏర్పాటు చేయాలి. ఇది కేవలం గుర్తింపు కాదే, అది ఆ ఉద్యమానికి మనం చూపే కృతజ్ఞత.

తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన వారి కుటుంబాలకు న్యాయం చేయడమే కాక, ప్రాణం కోల్పోకుండానే పోరాడిన వారికి కూడా రాష్ట్రం అభిమానం చూపాలి. అప్పుడు మాత్రమే "జై తెలంగాణ" నినాదానికి నిష్కళంకంగా అర్థం కలుగుతుంది. ఇక తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత కలలు కన్న ప్రతి కుటుంబం ఆత్మగౌరవం కోసం, పుట్టిన భూమిలో పాలుపంచుకునే హక్కు కోసం ఉద్యమంలో పాల్గొన్నది. ప్రత్యేకించి తొలిదశ 69 లో 369 మంది ప్రాణాలు తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన వారికి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది యువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఉద్యమం కోసం త్యాగాలు చేశారు. 2009 నుండి 2014 వరకు జరిగిన ఉద్యమంలో సుమారు 1200 మందికి పైగా యువత ఉద్యమ ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదే అంశాన్ని రాజకీయంగా ప్రయోజనం పొందేందుకు కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల సమయంలో హామీగా వినిపించింది "ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు మరియు ఉద్యమకారులకు .250 గజాల భూమి, గౌరవ పెన్షన్, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం".కానీ ఇప్పటి వరకు ఒక్కరినైనా గుర్తించి న్యాయం చేయలేకపోయిన దురదృష్టకరమైన వాస్తవం ప్రజల ముందు నిలిచిపోతుంది. అమరవీరుల తల్లిదండ్రులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తమ కొడుకుల త్యాగానికి విలువ ఇవ్వమంటూ విన్నవించుకుంటున్న తీరును చూస్తే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులకు ఉద్యమ పట్ల గౌరవం ఉందా అనే అనుమానం కలగక మానదు.

తెలంగాణ ఉద్యమానికి కవులు, కళాకారులు శ్వాస వలె జీవించారు. ఒరటిగా ఉద్యమ నినాదాలను కూర్చిన కవులు– గ్రామాలు చుట్టే గాయని కళాకారులు– వలసలు వెళ్లిన వారిలో తెలంగాణ గొప్పతనాన్ని గుర్తు చేస్తూ పాటల రూపంలో ఉద్యమ స్ఫూర్తిని చేరవేశారు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వీరికి గౌరవం దక్కలేదని ఎన్నో మాధ్యమాల్లో విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో ప్రజల్లో నమ్మకం కలిగిస్తూ, "మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమ కళాకారులకు గౌరవం ఇస్తాం" అని హామీ ఇచ్చింది. రచయితలను గాయకులను, అయిపోయింది ఒక కవిని కూడా గుర్తించకపోవడం ఓ విధంగా ఉద్యమాన్ని తక్కువ చేయడమే. మతాల, కులాల, ప్రాంతాల కోణంలో గుర్తింపు ప్రాధాన్యం పెరిగినా, ఉద్యమ దిశలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన వ్యక్తులను గుర్తించకపోవడం సంక్షిప్త రాజకీయ దృష్టిని బయటపెడుతుంది.

హామీలు హామీలుగానే మిగిలిపోయిన కాంగ్రెస్ పాలనఈ ప్రభుత్వానికి ఏడాది పూర్తవుతోంది. "6 గ్యారంటీలు %–% పక్కాగా అమలు" అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నదీ వాస్తవం. కానీ వాటిలో చాలా శాతం ఇప్పటికీ అమలుకావడం లేదు. ముఖ్యంగా ఉద్యమ గౌరవానికి సంబంధించి ఇచ్చిన హామీలు అమలుకాకపోవడం కాంగ్రెస్ పార్టీపై ఆశ పెట్టుకున్న ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది.

**తెలంగాణ ఉద్యమ కళాకారులకు గుర్తింపు రాలేదు**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కళాకారుల పాత్ర అనితరసాధ్యం. బతుకమ్మ పాటలు, జాతరల సందేశాలు, వీధి నాటకాలు, జానపద గీతాలు, ప్రకటనల రూపంలో ఉద్యమాన్ని ప్రజల హృదయాల్లో నాటిన వారు కళాకారులే. వారు రైళ్లపై ప్రయాణించి, బస్సుల్లో తిరిగి, గ్రామాలు చుట్టి, తెలంగాణ రావాల్సిన ఆవశ్యకత గురించి,కావలసిన అవసరాన్ని చాటి చెప్పారు. ఉద్యమానికే ఊపిరి వేసిన వారిని ప్రభుత్వం విస్మరించడమే కాదు, గుర్తింపు కూడా ఇవ్వలేదు.ప్రతీ నాయకుడి వెనుక కళాకారుడున్నాడు. కానీ రాష్ట్రం ఏర్పడ్డ పదేళ్లు గడిచినా, ఉద్యమ కళాకారుల పేర్లే వినిపించడం లేదు. వారికి అవార్డులు లేవు, స్థిరమైన ఉపాధి లేదు. మరీ ముఖ్యంగా, ఉద్యమ సమయంలో తెలంగాణ అశ్వత్వం గురించి పాటలు, పాటలు, మాటలు ,పాటలు పాడిన యువకుడు ఓ ప్రైవేట్ స్కూల్లో చిన్న, పారిశ్రామ వాడలలో హొటల్లో పనిచేస్తున్నారు, కొంతమంది ఆటోడ్రైవర్గా పనిచేస్తున్నారు . ఈ పరిస్థితి కళాకారుల ఆశలను అణిచివేస్తోంది.తెలంగాణను సాధించినందుకు రాజకీయ నాయకులు పదవులు, ప్రయోజనాలు పొందారు. కానీ ఆ రాష్ట్రాన్ని కలగనిపించిన కళాకారులకు మాత్రం దక్కినది నిరాశ మాత్రమే. ప్రభుత్వం ప్రత్యేక నిధులతో ఉద్యమ కళాకారుల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలి. వారి నైపుణ్యాన్ని, త్యాగాన్ని గుర్తించి గౌరవించాలి. లేకపోతే, భవిష్యత్ ఉద్యమాల్లో కళాకారులు ముందుకు రావాలనుకునే ఉత్సాహం కోల్పోతారు. ఒక రాష్ట్ర సంస్కృతికి కళాకారులే ప్రాణం. వారు మరచిపోతే అది నైతికంగా తప్పు మాత్రమే కాదు, సంస్కృతిపై ద్రోహం కూడా అవుతుంది.

అమరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో స్పష్టత లేకపోవడం, మూడు ఎకరాల భూమి పేరు చెప్పి బిఆర్ఎస్ చేతులు దులిపిన తతంగం,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు గౌరవం ఇవ్వడం, న్యాయం చేయడం ప్రభుత్వ కర్తవ్యం. కానీ ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం, అస్పష్టత చూపిన తీరు బాధాకరం. ప్రత్యేకించి ఉద్యోగ నియామకాల విషయమై స్పష్టమైన విధానాలు లేకపోవడం వల్ల అమరుల కుటుంబాలు ఇప్పటికీ ఆశలకే పరిమితమై ఉన్నాయి. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన వారి తల్లిదండ్రులు, భార్యలు, సంతానం %–% అందరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని నాయకులు అప్పట్లో హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ అమలు దిశగా కనీస చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఒక్క కుటుంబానికి అయినా నేరుగా ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు తక్కువే. కొందరికి చిన్ని చిన్న పనులు ఇచ్చినట్లుగా చూపించి, నిజానికి వ్యవస్థాత్మకంగా ఉద్యోగ నియామకాల ప్రక్రియలో అమరవీరుల కుటుంబాలను భాగస్వామ్యం చేయడం జరగలేదు.

మరోవైపు, ఉద్యమ సమయంలో హామీగా చెప్పిన "మూడు ఎకరాల భూమి" వ్యవహారంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వ తీరులో నిస్సత్తువ కనిపిస్తుంది. కొంతమందికిపడేలా భూములు కేటాయించి, మిగిలినవారిపై పట్టించుకోకపోవడం తీవ్రంగా విమర్శించబడింది. ఇచ్చిన భూములు వాడకానికి అనుకూలంగా లేకపోవడం, సాగుకు వీలులేని ప్రాంతాల్లో ఉండడం వల్ల ఆ భూములు వారికి శాపంగా మారాయి. పైగా, భూముల పట్టాలు మంజూరు చేయకుండా అర్థాంతరంగా వ్యవహరించడం ద్వారా ఉద్యమ కుటుంబాలు ప్రభుత్వంపై తమ నమ్మకాన్ని కోల్పోయాయి.

ఈ రెండు అంశాలు %–% ఉద్యోగ నియామకాల్లో స్పష్టత లేకపోవడం, భూమి పంపిణీలో అసమానత – బిఆర్ఎస్ ప్రభుత్వానికి గాయంగా మారాయి. ఉద్యమాన్ని ముందుండి నడిపించిన పార్టీగా బిఆర్ఎస్, ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కనీసం న్యాయం చేయడంలో విఫలమైందన్న ఆరోపణల నుంచి తప్పించుకోలేకపోయింది.ఇలాంటి అన్యాయాలను సరిచేయడం ఈనాటి ప్రభుత్వాల బాధ్యత. ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో, ఉద్యమ వీరుల కుటుంబాలకు గౌరవం కల్పించాల్సిన అవసరం మరింతగా ఉంది. ఉద్యోగాల్లో తక్షణ నియామకాలు, భూముల పూర్తిస్థాయి పంపిణీ %–% ఇవి ఒక్క హామీలుగా కాకుండా, న్యాయంగా అమలు కావాలి.ఈ అంశాలన్నీ కలిపి చూస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండె చప్పుడు విన్న పార్టీగా కాదు, హామీల మత్తులో ఓట్లు గెలుచుకున్న పార్టీగా తయారైందనే అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది.తెలంగాణ ప్రజలు దశాబ్ద కాలం పాలించిన బీఆర్ఎస్ పాలనపై విసిగిపోయి కొత్త మార్పు కోసం కాంగ్రెస్కు అవకాశం ఇచ్చారు. ముఖ్యంగా ఉద్యమాన్ని గుర్తుచేసే భావోద్వేగాలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో సమర్థవంతంగా వినిపించింది. అయితే ఎన్నికల తర్వాత హామీలు మరిచిపోవడం "ఒక విధంగా ఉద్యమ స్ఫూర్తిని అవమానించడం" అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకుని ఉద్యమానికి బలి అయినప్పుడు ఆయన తల్లికి న్యాయం చేయలేని ప్రభుత్వానికి ఆత్మగౌరవ భూమి మీద పాలన చేసే హక్కు ఉందా? అన్న ప్రశ్నను సమాజం ఎదురుగా ఉంచుతుంది. ప్రజలు మారుతున్నారు. ఉద్యమ స్ఫూర్తిని కేవలం ఓటు లెక్కల కోసం వాడుకోవడాన్ని వారు గమనిస్తున్నారు. హామీలు ఇచ్చి మరచిపోతే, జనం మళ్ళీ ఓటు వేశే అవకాశాన్ని ఇవ్వరనేది కొత్త రాజకీయ యథార్థం.

కాంగ్రెస్ పార్టీ ఉద్యమ గౌరవానికి న్యాయం చేయాలంటే...తక్షణమే అమరవీరుల కుటుంబాలను గుర్తించి పెన్షన్, ఉద్యోగం ఇవ్వాలి ఉద్యమ కళాకారులకు గుర్తింపు, ఆర్థిక సహాయం ఇవ్వాలి,సీపీఎస్ రద్దుకు తగిన కార్యాచరణ ప్రకటించాలి,ప్రజల అభిమతాన్ని గౌరవిస్తూ హామీలను నిజం చేయాలి,ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఇదే అగ్నిపరీక్ష. ఓటర్లను మోసం చేస్తే వారు నెరవేర్చాల్సిన మంటలే భవిష్యత్తులో దహించేస్తాయి!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఒప్పో ఫోటోగ్రఫీ అవార్డ్స్ రెండో ఎడిషన్ ప్రారంభం



ఒప్పో ఇండియా తన రెండవ ఎడిషన్ ఫోటోగ్రఫీ అవార్డ్స్ – లూమో ను ప్రకటించింది. గత సంవత్సరం "ఊహించుకోండి" థీమ్‌తో మొదలైన ఈ పోటీ ఇప్పుడు కొత్త దృష్టితో "సూపర్ ప్రతి క్షణం" అనే థీమ్‌తో ముందుకు వస్తోంది. ఈ అవార్డ్స్ %ూూూ% యొక్క అద్భుతమైన కెమెరా టెక్నాలజీకి నివాళిగా, ప్రతి ఫోటో ఒక కథ చెప్పేలా రూపొందించబడ్డాయి. ఈ సంవత్సరం ఒప్పో డిస్కవర్ చానెల్‌తో కలిసి "సూపర్ ప్రతి క్షణం" అనే కొత్త విభాగాన్ని ప్రారంభించింది. ఇందులో భారతీయ సాంస్కృతిక వైవిధ్యాన్ని చూపించే ఫోటోలు కోరబడుతున్నాయి. న్యాయనిర్ణేతలుగా ప్రముఖ ఫోటోగ్రాఫర్ జోసెఫ్ రాధిక్ మరియు డిస్కవర్ %ూ% విక్రమ్ చన్నా వ్యవహరిస్తున్నారు. భారత పౌరులు (18 ఏళ్ల పైబడిన వారు) 9 విభాగాల్లో ఫోటోలు సమర్పించవచ్చు: యువత, ప్రత్యక్ష ప్రసారం, వైల్, కథ, కనెక్షన్, సంస్కృతి, పరిసరాలు, సూపర్ స్నాప్, నేను. ఒక్కో ఫోటోకు టైటిల్‌తో పాటు 60%–%150 పదాల వివరణ అవసరం. రౌండ్ 1లో నిపుణుల కమిటీ 50 ఫైనలిస్టులను ఎంపిక చేస్తుంది. రౌండ్ 2లో, ఫైనలిస్టులు ఒప్పో ఎక్స్ 8 ప్రోని కనుగొనండి ద్వారా క్రియేటివ్ చాలెంజ్‌ను పూర్తి చేయాలి. విజేతలకు రూ.5 లక్షల వరకు నగదు బహుమతులతో పాటు ఒప్పో ఫ్రాగర్ గా మారే అవకాశం ఉంది. కేటగిరీ వారీగా కూడా ఒక విజేతను ఎంపిక చేస్తారు. ఎంట్రీల చివరి తేదీ సెప్టెంబర్ 15, 2025. నవంబర్ 2025లో ఫైనల్ విజేతల ఎంపిక జరుగుతుంది. లూమో టెక్నాలజీ ద్వారా ఒప్పో, మొబైల్ ఫోటోగ్రఫీని సృజనాత్మక దృష్టితో కొత్త స్థాయికి తీసుకెళ్తోంది.

## అమెజాన్ ప్రైమ్ డే సేల్‌లో ఐక్యూ ఓఓ ప్రత్యేక ఆఫర్లు




ప్రముఖ హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ ఓఓ అమెజాన్ ప్రైమ్ డే 2025 కోసం ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. జూలై 12 నుండి 14 వరకు జరిగే ఈ సేల్స్, ప్రైమ్ సభ్యుల మాత్రమే అనేక ఐక్యూ ఓఓ 5 జి ఫోన్లపై భారీ డిస్కౌంట్లు పొందగల రు.ఈ సందర్భంగా అందుబాటులోకి వస్తున్న ముఖ్య మైన మోడల్ ఐక్యూ ఓఓ 13, ఇది ప్రపం చంలోనే తొలిసారిగా క్యూ10 2కె 144 హెచ్ జెడ్ అల్ట్రా ఐకేర్ డిస్ప్లేతో వచ్చింది. ఐక్యూ ఓఓ జెడ్10 లైట్ మరియు జెడ్ 10 ఎక్స్ మోడల్స్ బడ్జెట్-ఫ్రెండ్లీ వినియోగదారుల కోసం డిజైన్ చేయబడ్డాయి. వీటిలో 600 0 ఎం ఏహెచ్ 6500 ఎం ఏహెచ్ బ్యాటరీ, వేగవంతమైన చార్జింగ్ మరియు శక్తివంతమైన 5జి పనితీరు ఉన్నాయి.ఇవి కాకుండా, ఐక్యూ ఓఓ జెడ్ 10 ప్రత్యేకంగా నిలుస్తోంది. దీని ప్రధాన ఆకర్షణ 7300 ఎం ఏహెచ్ భారీ బ్యాటరీ, 0.789 సెం.మీ. సన్నని డిజైన్, 90 వాట్స్ ఫ్లాష్‌ఛార్జ్. దీన్ని ఎక్కువ బ్యాటరీ లైఫ్ మరియు స్టైలిష్ లుక్ కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించారు. ఈ అన్ని మోడల్స్ కూడా అమెజాన్ ఇండియా కస్టమర్ రివ్యూల లో అగ్రస్థానాల్లో ఉన్నాయి మరియు టాప్-టియర్ సెగ్మెంటేషన్లకు ప్రశంసలు అందుకున్నాయి.

## స్టడీ యుకె ప్రీ-డిపార్చర్ బ్రీఫింగ్ బ్రిటిష్ కౌన్సిల్ ఆహ్వానం




హైదరాబాద్ – విద్యా అవకాశాలు మరియు సాంస్కృతిక మార్పిడి కోసం యుకె అంతర్జాతీయ సంస్థ అయిన బ్రిటిష్ కౌన్సిల్, భారత దేశం నుండి విద్యార్థులను మంగళవారం, 29 జూలై 2025న మధ్యాహ్నం 3.00 నుండి 5.00 గంటల వరకు స్టడీ యుకె ప్రీ-డిపార్చర్ బ్రీఫింగ్‌లో చేరమని ఆహ్వానిస్తోంది. ఈ వర్చువల్ ఈవెంట్ యుకె ఉన్నత విద్యా సంస్థల్లో చదువుకోవడానికి ఆఫర్ పొందిన విద్యార్థుల కోసం రూపొందించబడింది.వర్చువల్ బ్రీఫింగ్ సెషన్ యుకె లో జీవితం మరియు అధ్యయనానికి సిద్ధమయ్యే కీలక అంశాలపై ఆచరణాత్మక మార్గదర్శకత్వం మరియు నిపుణుల సలహాలను అందిస్తుంది. స్టడీ యుకె ప్రీ-డిపార్చర్ బ్రీఫింగ్ కోసం నమో దు చేసుకోవడానికి, విద్యార్థులు సెషన్ వివరాలను వీక్షించడానికి మరియు రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను పూర్తి చేయడానికి ఇక్కడ క్లిక్ చేయవచ్చు. రిజిస్ట్రేషన్ తర్వాత, వర్చువల్ సెషన్ తేదీకి దగ్గరగా వారికి మరిన్ని సమాచారం మరియు చేరిక సూచనలు అందుతాయి.

## టాటా మోటార్స్ నుంచి డాల్బీ డాల్బీ అట్మోస్‌ను హర్రీర్.ఈవీ



టాటా మోటార్స్ మరియు డాల్బీ లాబొరేటరీస్, ఇంక్. భారతదేశంలో అత్యంత శక్తివంతమైన స్వదేశీ ఎస్‌యువి హర్రీర్.ఈవీ కి టాటా మోటార్స్ డాల్బీ అట్మోస్ అనుభవాన్ని తీసుకువస్తుందని ప్రకటించాయి. ఈ సహకారం భారతీయ ఆటోమోటివ్ మార్కెట్లో డాల్బీ అట్మోస్ పరిధిని విస్తరిస్తుంది, కారులో వినోదాన్ని మెరుగుపరుస్తుంది మరియు ప్రీమియం కారులో ఆడియో కోసం కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది.

"డాల్బీలో, వినియోగదారులకు ప్రీమియం ఆడియో అనుభవాలను అందించడానికి ఓ.ఈ.ఎం భాగస్వాములతో కలిసి పనిచేయడం ద్వారా కారులో వినోదాన్ని మార్చడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని డాల్బీ లాబొరేటరీస్ సీనియర్ డైరెక్టర్ కరణ్ గ్రోవర్ అన్నారు. ప్రతి ట్రిప్‌ను కేవలం డ్రైవ్ కంటే ఎక్కువగా కాకుండా వినియోగదారులను వారు ఇష్టపడే వినోద కేంద్రానికి తీసుకువచ్చే అద్భుతమైన శ్రవణ ప్రయాణంగా మార్చడమే మా లక్ష్యం. టాటా మోటార్స్ యొక్క ఎక్సలెన్స్ డ్రైవ్‌తో డాల్బీ అట్మోస్‌ను కలపడం ద్వారా, మీ చుట్టూ తిరిగే గొప్ప మరియు మరింత డైనమిక్ ధ్వనితో రోడ్డుపై వినోదం ఎలా అనుభవించబడుతుందో మేము పునర్నిర్వచిస్తున్నాము. భారతదేశంలోని ఆటోమోటివ్ రంగంలో మా ఉనికిని మరింతగా పెంచుకుంటున్నప్పుడు, ప్రయాణంలో అసాధారణమైన వినోదాన్ని నిర్ధారిస్తూ, కారులో ఆడియో అనుభవం యొక్క సరిహద్దులను మేము ముందుకు తీసుకువెళతాము." అన్నారు.

## డ్రీమ్ ఎల్10: శక్తివంతమైన రోబోట్ వాక్యూమ్ లాంచ్



డ్రీమ్ టెక్నాలజీ తన కొత్త రోబోట్ వాక్యూమ్ డ్రీమ్ ఎఫ్10 ను భారత మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఇది 13,000%ూ% సక్షన్ పవర్ కలిగి ఉ ంది, వార్డ్యాక్స్ టెక్నాలజీ, స్మార్ట్ మ్యాపింగ్, అల్ట్రాసోనిక్ కార్పెట్ క్లీనింగ్ వంటి ఆధునిక ఫీచర్లతో ఇంటిని సమర్థవంతంగా శుభ్రం చేస్తుంది. ప్రారంభ ధర రూ. 21,999 కాగా, అమెజాన్ ప్రైమ్ డే సేల్‌లో ఇది రూ. 19,999 కి లభించనుంది.

ఎఫ్ 10లోని స్మార్ట్ పాత్‌ఫైండర్ క్లిఫ్ సెన్సార్లు, 20మిమీ క్లైంబింగ్ సామర్థ్యం, మరియు వర్చువల్ బౌండరీలు ఉన్న యాప్ కంట్రోల్ ద్వారా వినియోగదారులు తమ క్లీనింగ్ అనుభవాన్ని పూర్తిగా నియంత్రించవచ్చు. దీని 5200 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఒకే ఛార్జ్‌పై 270మీ వరకు కవర్ చేస్తుంది, రీచార్జ్ తర్వాత కూడా పునఃప్రారంభమయ్యే సామర్థ్యం ఉంది.

ఈ పరికరం 570మి.లీ. డస్ట్ బాక్స్ మరియు 235మి.లీ. వాటర్ ట్యాంక్ తో వాక్యూమ్ మరియు మాప్ రెండింటిని సమర్థవంతంగా నిర్వహించగలదు. ఇది జుట్టు, పెంపుడు జంతువుల బొచ్చు, ధూళి వంటి అన్ని మలినాలను సులభంగా శుభ్రం చేస్తుంది. తేలే రబ్బర్ బ్రష్ డిజైన్ వలన బ్రష్ క్లీనింగ్ తేలికగా ఉంటుంది.

ఎఫ్ 10 1 సంవత్సరం వారంటీ, పిక్-అప్ %ు% డ్రాప్, మరియు ఆన్-సైట్ ఇన్‌స్టాలేషన్ వంటి సేవలతో వస్తుంది. 165ం నగరాల్లో అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ సేవలు వినియోగదారులకు సౌకర్యవంతమైన సేవలను అందిస్తాయి. భారత గృహాల కోసం ప్రత్యేకంగా రూపొం దించిన ఈ ఉత్పత్తి, స్మార్ట్ హోమ్ క్లీనింగ్‌లో కొత్త ప్రమాణాలను స్థాపించింది.

## శామ్‌సంగ్ స్కిల్ సెంటర్ ప్రారంభం కెజిఎఫ్ పాలిటెక్నిక్‌లో



శామ్‌సంగ్ సెమీకండక్టర్ ఇండియా రీసెర్చ్ (ఎస్.ఎస్.ఐ.ఆర్) తన తొలి శామ్‌సంగ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కెజిఎఫ్) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ప్రారంభించింది. ఇది ఏఐ/ఎంఎల్, ఆటోమేషన్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ మరియు కోర్ ఇంజినీరింగ్ రంగాలలో ప్రయోగాత్మక శిక్షణను అందించేందుకు ఐదు అత్యాధునిక ప్రయోగశాలలతో రూపొందించబడింది.

ఈ కేంద్రం ద్వారా గ్రామీణ విద్యార్థులకు పరిశ్రమ-ఆధారిత నైపుణ్యాలను అందిస్తూ, వారి అభ్యాసాన్ని ఆచరణాత్మక పరిజ్ఞానంతో సమన్వయం చేస్తోంది. సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించేందుకు బహుళ విభాగాల అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో శామ్‌సంగ్ ఈ కేంద్రాన్ని నెలకొల్పింది. ఇది గ్రామీణ భారత యువతకు డిజిటల్ పరిజ్ఞానాన్ని పెంచే ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది.

ఎస్ఎస్ ఐ ఆర్ ఈవీపీ %ు% ఎండీ బాలాజీ సోరిరాజన్ మాట్లాడుతూ, "ఏఐ, ఐఓటి వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో విద్యార్థులను శక్తివంతం చేయడం ద్వారా దేశాన్ని గ్లోబల్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో నిలిపే దిశగా ఇది కీలక అడుగు," అని పేర్కొన్నారు. శామ్‌సంగ్ దేశవ్యాప్తంగా డిజిటల్ విభజనను తగ్గించి, నైపుణ్య అభివృద్ధికి తోడ్పడే దిశగా కృషి చేస్తోంది.

ఈ చొరవ శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ (ఎస్ఐసి) లో భాగంగా గతంలో చేసిన భాగస్వామ్యాన్ని మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే 37 పాలిటెక్నిక్ కళాశాలల్లో 1,000 మందికి పైగా విద్యార్థులకు ఏఐ, ఐఓటి శిక్షణ అందించిన అనుభవంతో, తాజా కార్యక్రమం మౌలిక సదుపాయాలు, హ్యాండ్స్-ఆన్ కిట్లు మరియు శిక్షణా మాడ్యూల్‌లతో కూడిన సమగ్ర శిక్షణ వ్యవస్థను అందిస్తోంది.

# బ్యాంకుల వడ్డీ రేటు మెరుగు అవసరం: బిసిజీ నివేదిక

న్యూఢిల్లీ : గత దశాబ్దంలో, భారతదేశం వడ్డీ రేట్లలో ప్రధానంగా తగ్గుదల పథాన్ని చూసింది, ఇది స్థూలకాలిక తిరోగమనాలతో విరామం చెందింది. గత దశాబ్దంలో దీర్ఘకాలిక తక్కువ మరియు సౌకర్యంగా స్థిరమైన వడ్డీ రేటు 2022 నుండి కాలానికి నవాలుతో కూడిన నేపథ్యాన్ని సృష్టించింది. 2022 తర్వాత, ద్రవ్యోల్బణం వడ్డీ రేటులో పెరుగుదలకు కారణమైంది మరియు ఇటీవల వడ్డీ పథం తిరగబడటం వడ్డీ రేటులో అధిక ద్రవ్యతు హెచ్చుతగ్గులను అనుభవించే కాలానికి దారితీస్తుంది. స్థిరం చేయడానికి, ఫా ర్మాల్ గోళిక రాజకీయ అనిశ్చితులు అలాగే వాణిజ్య 'దగిన నిర్మాణాత్మక అసమతుల్యత మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థల యొక్క కొన్ని మూలల్లో



తత్పలితంగా వచ్చే అనిశ్చితి భారతదేశ వడ్డీ పాలనలో ద్విముఖ అస్థిరతకు కారణం కావచ్చు. ఈ సమయంలో, బాహ్య ప్రమాదం ఏదైనా దేశీయ వృద్ధి-ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని అధిగమిస్తుంది. "ప్రజాదరణ పొందిన నమ్మకానికి విరుద్ధంగా, తక్కువ వడ్డీ రేట్లు ఎల్లప్పుడూ రుణాల పెరుగుద లకు దారితీయవు. రేట్లు సహాయకారిగా ఉన్నప్పటికీ, అయితే క్రెడిట్ యొక్క వాస్తవ విస్తరణ రుణగ్రహీతల సెంటిమెంట్ మరియు రుణదాతల రిస్క్ ఆకలిపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే లక్ష్యంతో, అధిక రేటుతో కూడిన ఆర్థిక వ్యవస్థను చల్లబరచడానికి పాలసీ రేట్లు తరచుగా పెంచబడతాయి. కానీ క్రెడిట్ డిమాండ్ ఆర్థిక కార్యకలాపాల ఊపును అనుసరిస్తుంది మరియు రేటు పెంపు ఉన్నప్పటికీ తరచుగా పెరుగుతూనే ఉంటుంది. దీనికి విరుద్ధంగా కూడా అనుభవపూర్వకంగా గమనించవచ్చు. క్రెడిట్ డిమాండ్ మితంగా ఉ ంటే, తగ్గిన వడ్డీ రేటు రాబోయే 12-24 నెలల్లో దాని పెంపకంతో వచ్చు.", అని బిసిజి భాగస్వామి & డైరెక్టర్ దీప్ నారాయణ్ ముఖర్జీ అన్నారు.

# స్టెమ్ స్కాలర్ షిప్, మెంటర్ షిప్ ప్రోగ్రామ్



హైదరాబాద్, : రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (ఆర్ ఐ సి హెచ్) ఐయాన్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో సమగ్ర పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల సంస్థ అయిన సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్)లో మహిళల కోసం దాని ప్రధాన స్కాలర్‌షిప్, మెంటరింగ్, పరిశ్రమ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ మూడవ కోహోర్ట్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. టైర్ 2, 3 నగరాల నుండి మహిళలకు సాధికారత కల్పించడానికి రూపొందించిన ఈ ప్రోగ్రామ్ నిర్మాణాత్మక మెంటర్‌షిప్, ఆర్థిక సహాయం, ఆచరణాత్మక పరిశోధన ఎక్స్‌పోజర్ల ఈ సంవత్సరం, 40 మంది మహిళా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు, విద్యాపరమైన మెరిట్, పరిశోధన ధోరణి, సామాజిక – ఆర్థిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని కఠినమైన మూల్యాంకన ప్రక్రియను అనుసరిస్తున్నారు, తక్కువ ఆదాయం లేదా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుండి వచ్చిన వారికి మద్దతు ఇవ్వడంపై ప్రధానంగా దృష్టి సారించారు.

"ఆవిష్కరణ ఆధారిత కంపెనీగా, సింజీన్ ఈ కార్యక్రమాన్ని భారతదేశపు శాస్త్రీయ భవిష్యత్తుకు ఒక 'పెట్టుబడిగా చూస్తుంది' అని సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కార్పొరేట్ వ్యవహారాల అధిపతి ప్రమోద్ గోయెల్ అన్నారు. వ్యక్తిగత వృద్ధికి మించి, అట్టడుగున ఉన్న మౌలిక సదుపాయాలు లేదా నెట్వర్కు తరచుగా ప్రాప్యత లేని సంస్థల నుంచి ప్రతిభను పెంపొందించడం ద్వారా బలమైన, మరింత సమగ్ర పరిశోధనా పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో ఇది సహాయపడుతుంది.

# ఎన్ఎస్ఈ ఎమర్జ్‌తో ఇన్విక్టా డయాగ్నస్టిక్ లిమిటెడ్ డీఆర్ హెచ్‌పి దాఖలు

హైదరాబాద్ : ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ లో సమగ్ర రేడియాలజీ మరియు పాథాలజీ సొల్యూషన్లను అందించే డయాగ్నస్టిక్ చైన్ అయిన ఇన్విక్టా డయాగ్నస్టిక్ లిమిటెడ్, 'పిసి డయాగ్నస్టిక్స్' బ్రాండ్ పేరుతో, ఎన్ ఎస్ ఈ ఎమర్జ్‌తో తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు చేస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీ యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్లో బుక్-బిల్లింగ్ మార్గం ద్వారా ₹10 ముఖ విలువ కలిగిన 33,08,800 వరకు ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయడం జరుగుతుంది. ఈ ఆఫర్కు సోఠాడమస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ఏకైక బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్, మరియు బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఆఫర్కు రిజిస్ట్రార్. ముంబై ప్రధాన కార్యాలయం కలిగిన ఈ కంపెనీ ప్రతిరోజూ సుమారు 60 రొటీన్ మరియు 487 స్పెషలైజ్డ్ పాథాలజీ పరీక్షలు మరియు సుమారు 96 బేసిక్ మరియు 130 అడ్వాన్స్డ్ రేడియాలజీ పరీక్షల విస్తృతమైన పోర్ట్‌ఫోలియోను అందిస్తుం ది, ఇది వివిధ రకాల ప్రత్యేకతలు మరియు విభాగాలను కవర్ చేస్తుంది. పరీక్ష మెనూలో ప్రాథమిక బయోకెమిస్ట్రీ మరియు క్లినికల్ పాథాలజీ నుండి సైటోజెనెటిక్స్ మరియు పెద్ద రిఫరెన్స్ లాబొరేటరీలకు అవుట్‌సోర్స్ చేయబడిన




హై-ఎండ్ మాలిక్యులర్ డయాగ్నస్టిక్ పరీక్షల వరకు పాథాలజీ పరీక్షలు మరియు ప్రాథమిక ఎకోకార్డియోగ్రామ్స్, ఎక్స్-రేలు మరియు అల్ట్రా సౌండ్ నుండి కంప్యూటెడ్ టోమోగ్రఫీ స్కాన్లు, మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్ స్కాన్లు మరియు అడ్వాన్స్డ్ పాజిట్రాన్ ఎమి షన్ టోమోగ్రఫీ సిటీ తో సహా అధునాతన రేడియాలజీ పరీక్షల వరకు రేడియాలజీ పరీక్షలు ఉన్నాయి.

# సావరిన్ ఏఐని ప్రారంభించిన హెచ్‌సిఎల్ సాఫ్ట్‌వేర్

ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రపంచ అగ్రగామి హెచ్ సి ఎల్ సాఫ్ట్ వేర్ హెచ్ సి ఎల్ డొమినో 14.5ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ముఖ్యంగా వారి డేటా గోప్యతకు సంబంధించిన ప్రభుత్వాలు మరియు నియంత్రిత సంస్థలను లక్ష్యంగా చేసుకుని, హెచ్ సి ఎల్ డొమినో 14.5 డొమినో సావరిన్‌సహకార ప్లాట్‌ఫామ్‌గా గణని యమైన మెరుగుదలలను తీసుకువస్తుంది, ఇందు లో డొమినో ఐక్యూ పరిచయం, ఇది డొమినో ప్లాట్‌ఫామ్కు సావరిన్ ఏఐ సామర్థ్యాన్ని, ఇది ఒక సంస్థ యొక్క డేటా గోప్యతను రక్షిస్తుంది మరియు సమాచార భద్రతను నిర్ధారిస్తుంది. "అనిశ్చిత భౌగోళిక రాజకీయ దృశ్యంలో, ప్రభుత్వా లు మరియు ప్రైవేట్ బ్యాంకుల వంటి నియంత్రిత సంస్థలు తమ డేటా సార్వభౌమాధికారం మరియు డిజిటల్ స్వాతంత్ర్యం గురించి ఎక్కువగా ఆందోళన చెందుతున్నాయి" అని హెచ్ సి ఎల్ సాఫ్ట్ వేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు జనరల్ మేనేజర్ రిచర్డ్ జెఫ్స్ అన్నారు. "డేటా సార్వభౌమాధికారం యొక్క ప్రాముఖ్యత మరియు అనవసరమైన విదేశీ ప్రభుత్వ ప్రభావాన్ని నివారించడం %ూ%ూ% సొల్యూషన్స్ మరియు ఏఐ లకు మించి విస్తరించింది. ముఖ్యంగా సహకారం కోసం – ఇమెయిల్, చాట్, వీడియో రికార్డింగ్లు మరియు పత్రాలలోని సున్నితమైన డేటా, డొమినో 14.5 ప్రారంభించడంతో, హెచ్ సి ఎల్ సాఫ్ట్ వేర్ 200కి పైగా ఎక్కువ ప్రభుత్వ సంస్థలు తమ సున్నితమైన డేటాను కాపాడుకో వడానికి సహాయం చేస్తోంది." అన్నారు.




# సెబీకి అలైడ్ ఇంజినీరింగ్ వర్క్స్ లిమిటెడ్ డీఆర్‌హెచ్‌పీ

భారతదేశవ్యాప్తంగా స్మార్ట్ మీటరింగ్ మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన టెక్ ఆధారిత సొల్యూషన్స్ అందించే అలైడ్ ఇంజినీ రింగ్ వర్క్స్ లిమిటెడ్ (అలైడ్ ఇంజినీరింగ్) సంస్థ తాజాగా మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి తమ ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్హెచ్‌పీ)ని సమర్పించింది.ఐపీఓలో పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) కింద షేర్లను విక్రయించడం ద్వారా నిధులను సమీకరించు ^కోవాలని కంపెనీ భావిస్తోంది. ఐపీవో కింద రూ. 400 కోట్ల వరకు విలువ చేసే షేర్లు తాజాగా జారీ చేయబడతాయి. ఆఫర్ ఫర్ సేల్ కింద రూ. 5 ముఖ విలువ చేసే 75,00,000 వరకు షేర్లు విక్రయించబడతాయి. అలైడ్ ఇంజినీరింగ్ వర్క్స్ 2025 మార్చి 31 నాటికి వార్షికంగా 7.29 మిలియన్ ఇన్స్టలేషన్ల మీటర్ల తయారీ సామర్థ్యంతోభారత్లో టాప్ 5 ఎన ర్జీ మీటర్ సొల్యూషన్స్ సంస్థల్లో ఒకటిగా ఉంది. క్రిసిల్ నివేదిక ప్రకారం 2023–2025 ఆర్థిక సంవత్సరాల మధ్యకాలంలో వార్షిక ప్రాతిపదికన 109.76 శాతం వృద్ధితో, ఆదాయపరం గా అత్యంత వేగంగా ఎదుగుతున్న సమగ్ర స్మార్ట్ ఎనర్జీ మీటర్ సొల్యూషన్స్ ప్రొవైడ రుగా నిల్చింది.

స్మార్ట్ ఎనర్జీ మీటర్ల విస్తృ త శ్రేణిని, అలాగే కమ్యూనికేషన్ నెట్వర్క్, డేటా మేనేజ్మెంట్ ప్లాట్ఫాంలను సహా సంబం ధిత టెక్నాలజీలను కంపెనీ తయారు చేసి, సరఫరా చేస్తోంది. ఈ ఇష్యూకి యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# క్లియర్ ట్యాక్స్ తెలుగులో ఇన్ కం ట్యాక్స్ ఫైలింగ్

బెంగళూరు: ఫిన్టెక్ కంపెనీ క్లియర్ను చెందిన అగ్రగామి ట్యాక్స్ ఫైలింగ్ ప్లాట్ఫాం క్లియర్ట్యాక్స్, భారతదేశపు ట్యాక్స్–టెక్ విభాగంలో తొలిసారిగా, క్లియర్ట్యాక్స్ ఏఐని ఆవిష్కరించింది. ఇదొక వ్యక్తిగతీకరించిన, తెలుగు భాష కూడా ఏజెంటిక్ చేయబడిన, బహుభాషా ఏఐ ఆధారిత ట్యాక్స్ అసిస్టెంట్. ఆదాయ వనరు, భౌగోళిక ప్రాంతం, డిజిటల్ సామర్థ్యాలతో సంబంధం లేకుండా, ఇన్కం ట్యాక్స్ రిటర్న్ (ఐటీఆర్) ఫైలింగ్ను ప్రతి భారతీయునికి సరళతరమైన, ఒత్తిడి రహితమైన ప్రక్రియగా మార్చేందుకు ఇది దోహదపడుతుంది. ట్యాక్స్ ఫైలర్లు ఇప్పుడిక తమకు నచ్చిన భాషలో చాటింగ్ చేస్తూ, ట్యాక్సును కేవలం మూడు నిమిషాల్లో ఫైల్ చేయొచ్చు. ఇంగ్లీష్‌ను ఇంగ్లీష్, తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, బంగ్లా వంటి 7 భాషల ఏజెంట్ చేయబడ్డాయి. వాట్సాప్, స్లాక్, మైక్రోసాఫ్ట్ టీమ్స్ వంటి పాపులర్ ప్లాట్ఫాంలు లేదా క్లియర్ట్యాక్స్ వెబ్సైట్లను ఇందుకు ఉపయోగించుకోవచ్చు. వేతన జీవులైనా, గిగ్ వర్కర్లయినా, ఫ్రీలాన్సర్లయినా లేక మొదటిసారిగా ఫైల్ చేస్తున్నవారైనా, వ్యక్తులు తమంతట తాము స్వతంత్రంగా ఈ ప్రక్రియను పూర్తి చేయొచ్చు. సంక్లిష్టమైన ట్యాక్స్ ఫారంలను డీకోడ్ చేసుకోవాల్సిన పని లేదు. మధ్యవర్తులమీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు. సంక్లిష్టమైన పన్నుల పరిభాషను సరళమైన భాషలోకి మార్చి, ఆటోమేటిక్ సరైన ఐటీఆర్ ఫారం మరియు రెజిమ్ను ఎంపిక చేసి, అవసరమైన డేటాలో 95 శాతం వరకు డేటాను ఆటోమేటిక్ పన్ను శాఖ నుంచి నేరుగా తీసుకుని, వర్తించే డిడక్షన్లనింటిని వర్తింప చేసి, పలు భారతీయ భాషల్లో రౌండ్-ది-క్లాక్ సపోర్ట్ అందిస్తూ, క్లియర్ట్యాక్స్ ఏఐ దీర్ఘకాలిక ప్రతిబంధకాలను తొలగిస్తుంది. ట్యాక్స్ ఫైలర్లు కేవలం తమ %గూరిలేను ఎంటర్ చేసి, ఫారం 16 అందించి బ్రోకర్ స్టేట్మెంట్లను అప్లోడ్ చేస్తే చాలు. మిగతా పనంతా ఏఐ చూస్తుంది.

"టెక్ట్స్ మెసేజ్ పంపినంత సులువుగా ట్యాక్స్ ఫైలింగ్ను మేము మార్చాలనేది మా లక్ష్యం. క్లియర్ట్యాక్స్ ఏఐ అనేది భారత్ కోసం తీర్చిదిద్దబడింది. డిజిటల్ అక్షరాస్యత అంతగా లేకపోవడం, భాషాపరమైన అవరోధాలు, నిపుణుల సహాయం సరిగ్గా అందకపోవడంలాంటి సవాళ్లను పరిష్కరించేలా ఇది రూపొందించబడింది. గిగ్ వర్కర్ల నుండి చిన్న పట్టణాల్లో తొలిసారిగా ఫైలింగ్ చేస్తున్న వారి వరకు, కోట్ల మంది భారతీయులు తమకు నచ్చిన భాషలో కచ్చితత్వంతో, ధీమాగా ఫైలింగ్ చేయడంలో మేము తోడ్పాటు అందిస్తున్నాం" అని క్లియర్ట్యాక్స్ ఫౌండర్ %ు% సీఈవో అర్చిత్ గుప్తా తెలిపారు.




# డైమ్లర్ ట్రక్ "స్ట్రాంగర్ 2030"




డైమ్లర్ ట్రక్ హోల్డింగ్ ఏజి (డైమ్లర్ ట్రక్) దాని క్యాపిటల్ మార్కెట్ డే 2025ని యుఎస్ ఏలోని నార్త్ కరోలినాలోని క్లీవ్లాండ్లోని ట్రక్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్లో నిర్వహిస్తుంది. "స్ట్రాంగర్ 2030" అనే థీమ్ కింద సమగ్ర వ్యూహాత్మక మరియు ఆర్థిక దృక్పథాన్ని ప్రదర్శిస్తుంది. డైమ్లర్ ట్రక్ నార్త్ అమెరికా దాని ఫ్లాగ్‌షిప్ ఫ్రైట్‌లైనర్ కాస్కేడియా మరియు వెస్టర్న్ స్టార్ 47 ఎక్స్ మరియు 49 ఎక్స్ మోడళ్లను ఉత్పత్తి చేసే ఉత్పత్తి కేంద్రం, దాని ప్రపంచ వ్యూహంలో అంతర్భాగంగా కంపెనీ యుఎస్ కార్యకలాపాల కీలక పాత్రను హైలైట్ చేయడానికి ఎంపిక చేయబడింది. డైమ్లర్ ట్రక్ అధ్యక్షుడు %ు% సీఈఓ కరిన్ రాడ్స్టోమ్: "డైమ్లర్ ట్రక్లో, ప్రపంచాన్ని కదిలించే వారందరికీ మేము పని చేయడానికి గర్వపడుతున్నాము. మరియు మేము మా కస్టమర్లు, మా ఉద్యోగులు మరియు మా వాటాదారుల కోసం ఉత్తమ ట్రక్ మరియు బస్సు కంపెనీని నిర్మించాలనుకుంటున్నాము. మా వద్ద వ్యూహం ఉంది మరియు ఈ ఆశయాన్ని సాధించడానికి మేము పనితీరు సంస్కృతిని ఏర్పాటు చేస్తున్నాము. మేము దానిని సరిగ్గా చేసినప్పుడు, ఇది 2030 నాటికి అమ్మకాలపై 12% కంటే ఎక్కువ రాబడి యొక్క లాభదాయకతకు మమ్మల్ని తీసుకువస్తుంది." అన్నారు.

# ప్రోస్టేట్ క్యాన్సర్ రోగి ని కాపాడిన ఏఐ



హైదరాబాద్,: హైదరాబాద్లోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్లోని అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ ), డయాబెటిస్ మరియు హైపర్టెన్షన్తో సహా బహుళ కోమార్బిడిటీలతో 72 ఏళ్ల మగ రోగిలో పరివర్తనతో కూడిన అధునాతన-దశ ప్రోస్టేట్ క్యాన్సర్ యొక్క సంక్లిష్టమైన మరియు అరుదైన కేసును విజయవం తంగా నిర్వహించింది. ప్రవర్తిల్ల మూత్ర నిలు పుదల మరియు ఇన్ఫెక్షన్ మరియు పరివర్తన తర్వాత ప్రోస్టేట్ క్యాన్సర్ యొక్క ప్రారంభ దశ నిర్ధారణతో గుర్తించబడిన దీర్ఘకాలిక వైద్య చరిత్ర ఉన్నప్పటికీ, సమగ్ర మరియు లక్ష్య చికిత్స తర్వాత రోగి ఇప్పుడు స్థిరంగా మరియు ఆరోగ్యంగా ఉన్నారు. రోగి ఏఓఐహైదరాబాద్కు తిరిగి వచ్చినప్పుడు, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజీ డాక్టర్ కృష్ణమణి కెవి. తిరిగి బయాప్సీని సిఫార్సు చేశా రు. "మొదట రోగికి మాఈయసత్రిలో చికిత్స అందించారు, కానీ తరువాత వేరే చోట అనేక రకా ల కీమోథెరపీలు అందించారు. అతను మా వద్దకు తిరిగి వచ్చినప్పుడు, స్కాన్తో తక్కువ పిఎస్ఏ కానీ ప్రగతిశీల వ్యాధి దృశ్యం, మేము తిరిగి బయాప్సీని సూచించాము, ఇది అంతర్లీన సమస్యను గుర్తించడానికి దారితీసింది మరియు మేము తగిన చికిత్సతో ముందుకు సాగడానికి మాకు వీలు కల్పించింది. CA ప్రోస్టేట్ రోగులలో, వారి పూర్తిని సాధిస్తారు కానీ తక్కువ పిఎస్ఏ కలిగి ఉంటారు, పరివర్తను తోసిపుచ్చాలి. పరివర్తన కార్సినోమాను సూచించే బయాప్సీ జరిగి ంది. ఎంఎస్ ఐ అధిక టిఎంబి అధికంగా ఉన్న కణితిపై ఎన్జిస్ పంపబడింది." డాక్టర్ కృష్ణమణి కెవి వివరించారు.

## తొలి త్రైమాసికంలో టాటా మోటార్స్ గ్రూప్ గ్లోబల్ హోల్ సేల్స్ 2,99,664

ముంబై : జాగ్వార్ ల్యాండ్ రోవర్ తో సహా టాటా మోటార్స్ గ్రూప్ గ్లోబల్ హోల్సేల్స్ 2,99,664గా ఉన్నాయి, ఇది తొలి త్రైమాసికం ఆర్థిక ఏడాది 25తో పోలిస్తే 9% తగ్గింది. 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో టాటా మోటార్స్ వాణిజ్య వాహనాలు మరియు టాటా దేవూ శ్రేణి యొక్క గ్లోబల్ హోల్సేల్స్ 87,569గా ఉన్నాయి, ఇది తొలి త్రైమాసికం ఆర్థిక ఏడాది 25 తో పోలిస్తే 6% తగ్గింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల గ్లోబల్ హోల్సేల్స్ 1,24,809గా ఉ న్నాయి, ఇది తొలి త్రైమాసికం ఆర్థిక ఏడాది 25తో పోలిస్తే 10% తగ్గింది. జాగ్వార్ ల్యాండ్ రోవర్‌కి టోకు గ్లోబల్ హోల్సేల్స్ 87,286 వాహనాలు, ఇది తొలి త్రైమాసికం ఆర్థిక ఏడాది 25తో పోలిస్తే 11% తగ్గింది. ఈ త్రైమాసికంలో జాగ్వార్ హోల్సేల్స్ 2,339 వాహనాలు కాగా, ల్యాండ్ రోవర్ హోల్సేల్స్ 84,947 వాహనాలు.

# ఎం 9ను ఆవిష్కరించిన శాంసంగ్




గురుగ్రామ్: భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ ఎం8 మరియు ఎం7 మెరుగైన ఎడిషన్లతో పాటు, విలాసవంతమైన ఎం9 కలిగి ఉన్న దాని సరికొత్త స్మార్ట్ మానిటర్ కుటుంబాన్ని ప్రకటించింది. లైనప్ అంతటా అధునాతన ఏఐ లక్షణాలతో, కొత్త ఆఫర్లు పని మరియు వినోదం కోసం మరింత వ్యక్తిగతీకరించిన మరియు కనెక్ట్ చేయబడిన ప్రీస్క్రీన్‌లను అందిస్తాయి. శాంసంగ్ 4 కె క్యూడి ఓ ఎల్ ఈ డీ ప్రకాశాన్ని సూపరమైన దృశ్య విజతో కలపడం ద్వారా, ఎం9 డిస్ప్లేను మరింత స్మార్ట్ కంటే ఎక్కువ చేస్తుంది. రియల్ టైమ్ పిక్చర్ మరియు సౌండ్ ఆప్టిమైజేషన్, సొగసైన ఆల్-ఇన్-వన్ డిజైన్ మరియు మీకు ఇష్టమైన స్ట్రీమింగ్ మరియు పని సాధనాలకు సజావుగా యాక్సెస్‌తో, ఎం9 పనుపగా, తెలివైన మరియు నిజంగా లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుంది" అని శాంసంగ్ ఇండియా ఎంటర్ప్రైజ్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ సేథి అన్నారు.

# క్రోమా 'బ్యాక్ టు క్యాంపస్ సేల్'




హైదరాబాద్ : టాటా గ్రూప్ కు చెందిన భారతదేశపు మొట్టమొదటి మరియు విశ్వసనీయ ఓమ్ని-ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ అయిన క్రోమా, తమ 'బ్యాక్ టు క్యాంపస్' సేల్ను ప్రకటించింది. ఆధునిక విద్యకు కేంద్రంగా సాంకేతికత నిలిచిన వేళ, ఈ ప్రచారం విద్యార్థులు, టెక్ ఔత్సాహికులను శక్తివంతం చేయడానికి రూపొందించబడింది. మీరు ఔత్సాహిక డిజైనర్ అయినా, ఏఐ -ఫస్ట్ కోడర్ అయినా లేదా తదుపరి తరం గేమర్ అయినా, క్రోమా మీకు ల్యాప్టాప్, టాబ్లెట్లు, స్మార్ట్ఫోన్లు మరియు ఉపకరణాలపై విద్యార్థులకు అనుకూలమైన ధరలకు అజేయమైన డీల్స్ను పొందేలా చేస్తుంది.

ఆ అన్ని మెట్రో నగరాలు: రూ. 54,990 నుండి ప్రారంభమయ్యే ఏఐ -పిసి లు (ఎక్కువతో సహా) ఉచిత కీబోర్డ్-మౌస్ కాంబో, యాంటీవైరస్ మరియు వాయిస్ డిగ్రీలర్ వాచ్ (రూ. 2,499 విలువ) తో వస్తాయి. రూ. 52,990 నుండి ప్రారంభమయ్యే గేమింగ్ ల్యాప్టాప్లు మైక్రోసాఫ్ట్ హోమ్ %ు% స్టూడెంట్, గేమింగ్ మౌస్ మరియు ప్రీమియం యాంటీవైరస్ (రూ. 2,590 విలువ)తో వస్తాయి

# రెండోరోజూ నష్టాల్లో సూచీలు..



ఇంటర్నెట్ డెస్క్: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. భారత్‌- అమెరికా ట్రేడ్ డీల్‌పై సందిగ్ధత, క్యూ1 ఫలితాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. నేడు టీసీఎస్ ఫలితాల నేపథ్యంలో ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ షేర్ల సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో సూచీలు వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25,400 దిగువకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 83,658.20 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,536.08) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ ఇంట్రాడేలో 83,134.97 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 345.80 పాయింట్ల నష్టంతో 83,190.28 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 120.85 పాయింట్ల నష్టంతో 25,355.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.67గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా షేర్లు అమ్మకాల నష్టాల్లో ముగిశాయి. మారుతీ సుజుకీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధ 69.44 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,331 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# గుర్తింపు కార్డుల్లో ఆధార్ ఎందుకు చేర్చలేదు

## ఈసీని ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటర్ల జాబితా సవరణపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం అధికార పార్టీ రిగ్గింగ్‌కు పాల్పడే విధంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది.జూన్ 25న బీహార్‌లో ఎన్నికల సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం తర్వాతే రాజకీయ దుమారం చెలరేగింది. అధికార పార్టీకి అనుకూలంగా ఎన్నికల సంఘం వ్యవహరిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%ూ×=%) ఓటర్ల జాబితా సవరణకు పూనుకుంది. దీన్ని సవాలు చేస్తూ సుప్రీంలో పది పిటిషన్లు దాఖలయ్యాయి. అధికార పార్టీకి అనుకూలంగా ఈసీ వ్యవహరిస్తోందని ప్రతిపక్ష పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. గురువారం ధర్మాసనం విచారణ చేపట్టగా.. ఈ సందర్భంగా పోల్ కసరత్తు సమయాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆధార్ కార్డును మినహాయించడంపై ఎన్నికల సంఘం తీరును తీవ్రంగా తప్పుపట్టింది. ఈసీ తప్పనిసరి చేసిన 11 పత్రాల జాబితాలో ఆధార్ కార్డు ఎందుకు లేదనే దానిపై ప్రత్యక్ష సమాధానం ఇవ్వాలని ఎన్నికల సంఘం నుంచి వివరణ కోరింది. 10 పిటిషన్లను న్యాయమూర్తులు సుధాంషు ధులియా, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ వాదనలు వినిపిస్తూ.. అన్ని పిటిషన్ల వెనుక ప్రధాన కారణం ఆధార్ అని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం గుర్తింపు కార్డు ను గణన పత్రాల జాబితా నుంచి తొలగించడమేనని తెలిపారు. కోర్టు విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ.. ఈసీ తీరుతో అర్హత ఉన్న ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోవడమేనన్నారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుందని, ప్రాథమిక నిర్మాణాన్ని నేరుగా దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించారు.




# అచంచలమైన స్నేహానికి నమీబియా సాక్షి

- భారత ప్రధాని మోడీకి నమీబియా అత్యున్నత పౌర పురస్కారం
- ది ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్విట్చియా మిరాబిలిస్ ప్రదానం
- మోదీ అందుకున్న 27వ ఇంటర్నేషనల్ అవార్డ్
- నమీబియా పార్లమెంట్ ను ఉద్దేశించి కృతజ్ఞతలతో సాగిన ప్రధాని ప్రసంగం
- నమీబియా అధ్యక్షుడు నెతుంబోతో ద్వైపాక్షిక చర్చలు
- విదేశీ పర్యటనను పూర్తి చేసుకుని భారత్ చేరుకున్న ప్రధాని
- ఈ పర్యటనలో పలు దేశాలతో పలు కీలక ఒప్పందాలు



న్యూఢిల్లీ: ప్రధాని మోదీ సుదీర్ఘ విదేశీ పర్యటన ముగిసింది. 8 రోజుల పాటు ఐదు దేశాల్లో మోదీ పర్యటించారు. ఘనా, ట్రినిడాడ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో ఆయన పర్యటించి పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. నమీబియా పర్యటనతో ఆయన విదేశీ టూర్ ముగిసింది. దీంతో ఆయన ఢిల్లీ బయలుదేరారు. బ్రెజిల్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న మోదీ ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటించారు. లేటెస్ట్‌గా అత్యున్నత పౌర పురస్కారం 'వెల్‌విచ్చియా మిరాబిలి'తో మోదీని సత్కరించింది నమీబియా ప్రభుత్వం. మోదీ అందుకున్న 27వ ఇంటర్నేషనల్ అవార్డ్ ఇది. భారతదేశంలోని 140 కోట్ల మంది భారతీయుల తరపున ఈ పురస్కారాన్ని అందుకుంటున్నానని చెప్పారు ప్రధాని మోదీ. ఇండియా–నమిబియా మధ్య ఎప్పటికీ చెక్కుచెదరని చిరకాల స్నేహం ఉందని, ఈరోజు ఇక్కడ అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. తనకు ఇచ్చిన పురస్కారాన్ని నమీబియా, ఇండియా ప్రజలకు అంకితమిస్తున్నానని తెలిపారు.

అంతకు ముందు బ్రెజిల్ టూర్ ముగించుకుని నమీబియా చేరుకున్న భారత ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం లభించింది. నమీబియా గడ్డపై అడుగుపెట్టిన మోదీకి సంప్రదాయ నృత్యంతో అక్కడి కళాకారులు స్వాగతం పలికారు. డోలు వాయిస్తూ వారిని ఉత్సాహపరిచారు ప్రధాని మోదీ. నమీబియా అధ్యక్షుడు నెతుంబోతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. నమీబియా మొదటి అధ్యక్షుడు దివంగత డాక్టర్ సామ్ నుజోమాకు నివాళులర్పించారు.

నమీబియా పార్లమెంట్‌లో కూడా ప్రసంగించారు ప్రధాని మోదీ. ఆ దేశ పార్లమెంటు సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి మోదీ ప్రసంగించారు.

నమీబియా అత్యున్నత పౌర పురస్కారం – "ది ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్విట్చియా మిరాబిలిస్" ను రాష్ట్రపతి నుండి స్వీకరించడం నాకు చాలా గర్వకారణం మరియు గౌరవం.

నమీబియా అధ్యక్షుడు, ప్రభుత్వం మరియు ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 140 కోట్ల మంది భారతీయుల తరపున నేను ఈ గౌరవాన్ని వినయంగా స్వీకరిస్తున్నాను.

ఈ అవార్డుకు నమీబియాలోని "వెల్విట్షియా" మొక్క పేరు పెట్టబడింది, ఇది సాధారణ మొక్క కాదు. ఇది కాలం మారడాన్ని చూసిన కుటుంబ పెద్దల లాంటిది. ఇది నమీబియా ప్రజల పోరాటాలు, ధైర్యం మరియు సంస్కృతికి చిహ్నం. ఇది భారతదేశం మరియు నమీబియా మధ్య అచంచలమైన స్నేహానికి సాక్షి.మరియు నేడు, దానితో సంబంధం కలిగి ఉండటం నాకు చాలా గర్వంగా అనిపిస్తుంది. నేను ఈ అవార్డును నమీబియా మరియు భారతదేశ ప్రజలకుబీ వారి నిరంతర పురోగతి మరియు అభివృద్ధికిబీ మరియు మా అవిచ్ఛిన్న స్నేహం యొక్క శాశ్వత బలానికి అంకితం చేస్తున్నాను.

మన కష్ట సమయాల్లో మాత్రమే, మన నిజమైన స్నేహితులు ఎవరో మనం గ్రహిస్తాము. భారతదేశం మరియు నమీబియా వారి స్వాతంత్ర్య పోరాటాల రోజుల నుండి ఒకరినొకరు ఆదరించుకున్నాయి. మా స్నేహం రాజకీయాలపై కాదు, మా ఉమ్మడి పోరాటాలు, సహకారం మరియు లోతైన పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుంది. మన ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం ఉమ్మడి కలల ద్వారా మా బంధం బలపడింది. రాబోయే కాలంలో, మనం కలిసి, చేయి చేయి కలిపి, అభివృద్ధి మార్గంలో నడుస్తూనే ఉంటాము. నమీబియా ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రాల ఉత్పత్తిదారులలో ఒకటి. మరియు భారతదేశంలో అతిపెద్ద వజ్రాల పాలిషింగ్ పరిశ్రమ ఉంది – అది కూడా నా స్వస్థలం గుజరాత్‌లో! భవిష్యత్తులో, మా భాగస్వామ్యం ఈ వజ్రాల మాదిరిగానే ప్రకాశవంతంగా ప్రకాశిస్తుందని నేను విశ్వసిస్తున్నాను.

కాబట్టి మనందరం కలిసి అధ్యక్షుడి దీర్ఘాయుష్షు మరియు మంచి ఆరోగ్యం కోసం, నమీబియా ప్రజల ఆనందం మరియు శ్రేయస్సు కోసం మరియు భారతదేశం మరియు నమీబియా మధ్య దీర్ఘకాలిక స్నేహం కోసం మన శుభాకాంక్షలు తెలియజేస్తాము. అంతర్జాతీయంగా ఆఫ్రికాకు భారత్ ఎంతో విలువిస్తుందని ప్రధాని మోదీ చెప్పారు. అధికారం, ఆధిపత్యాలతో కాకుండా.. సమానత్వం, భాగస్వామ్యాలతో వర్ధిల్లే భవిష్యత్తును సృష్టించుకునేందుకు ఇరుపక్షాలూ ఐక్యంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి ఆఫ్రికా కేవలం ముడిసరకు వనరుగా మిగిలిపోకుండా సుస్థిరాభివృద్ధిలో ముందుండాలని ఆకాంక్షించారు. నమీబియాతో భారత్‌కు ఉన్న బలమైన చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను ఆయన ప్రస్తావించారు. నమీబియా పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం అనంతరం గౌరవ సూచకంగా సభ్యులు లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. నమీబియా పర్యటనతో ప్రధాని మోదీ విదేశీ టూర్ ముగిసినట్లయింది. అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరారు.








# ట్రంప్ టార్గెట్‌గా ఇరాన్ భారీ ప్లాన్..

## సన్‌బాత్ సమయంలో డ్రోన్‌తో దాడికి వ్యూహరచన



టెహ్రాన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టార్గెట్‌గా ఇరాన్ సంచలన వ్యాఖ్యలు చేసింది. డొనాల్డ్ ట్రంప్ ఫ్లోరిడా నివాసం సురక్షితం కాదని.. అధ్యక్షుడు సన్‌బాత్ చేస్తున్న సమయంలో ఒక డ్రోన్ ట్రంప్‌ను ఢీకొట్టవచ్చని హెచ్చరించారు. దీంతో, ఇరాన్ వ్యాఖ్యలపై చర్చ మొదలైంది. మరోవైపు.. ఇరాన్ వ్యాఖ్యలకు ట్రంప్ సెటైరికల్ కౌంటరివ్వడం గమనార్హం.

ఇటీవల ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇదే సమయంలో ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా సైన్యం కూడా పెద్దఎత్తున దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి. ఈ నేపథ్యంలో తమపై దాడులకు ట్రంప్, అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ హెచ్చరించారు. ఇక, తాజాగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సలహాదారు జావద్ లారిజాని తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఇకపై ఆయన ఫ్లోరిడా నివాసం కూడా సురక్షితం కాదు. మార్–ఎ–లాగో రిసార్ట్‌లో అధ్యక్షుడు సన్‌బాత్ చేస్తున్న సమయంలో ఒక డ్రోన్ ఆయన్ను ఢీకొట్టవచ్చని హెచ్చరించారు. ఇది చాలా సులభమైన పని అని వ్యాఖ్యానించారు. 2020లో ఇరానియన్ టాప్ జనరల్ ఖాసిం సులేమానీ హత్యలో ట్రంప్ పాత్ర ఉందని ఆరోపిస్తూ ఆయన ఈ హెచ్చరికలు చేశారు. స్థానిక మీడియాలో ఆయన వ్యాఖ్యలు ప్రసారమయ్యాయి. దీంతో, ఆయన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

**ట్రంప్ కౌంటర్..**

ఇరాన్ అధికారి లారిజాని వ్యాఖ్యలపై ట్రంప్ స్పందించారు. లారిజాని వ్యాఖ్యలను ముప్పుగా భావిస్తున్నారా అని మీడియా ప్రశ్నించగా.. ట్రంప్ స్పందిస్తూ.. ఆయన వ్యాఖ్యలను ముప్పు అనే అనుకుంటున్నా. వాస్తవానికి అది నిజమో, కాదో తెలియదు అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ట్రంప్.. మీరు చివరిసారిగా ఎప్పుడు సన్‌బాత్‌కు వెళ్లారు అని విలేకరి అడగ్గా.. ట్రంప్ నవ్వుతూ తనకు ఏడేళ్ల వయసులో అని సమాధానం ఇచ్చారు. సన్‌బాత్ తనకు అంతగా ఇష్టం ఉండదని నవ్వుతూ వెళ్లిపోయారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

**బ్లడ్ పాక్ట్ క్రౌడ్ ఫండింగ్..**

ఇదిలా ఉండగా.. అధ్యక్షుడు ట్రంప్ టార్గెట్‌గా చాలా విషయాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇరాన్ నాయకత్వానికి శత్రువులుగా భావిస్తున్న వారిపై, ఖమేనీని టార్గెట్ చేసిన వారిపై బ్లడ్ పాక్ట్ అనే ప్లాట్‌ఫామ్ చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్టు సమాచారం. ట్రంప్‌నకు బౌంటీ ఇవ్వాలని బ్లడ్ పాక్ట్ క్రౌడ్ ఫండింగ్ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఇలాంటి బెదిరింపులు రావడం గమనార్హం. ఇది జులై 8 నాటికి ఇది 27 మిలియన్ డాలర్లను సేకరించినట్టు తెలుస్తోంది.

# పెరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు

## 30 నుంచి 34 శాతం మేర పెంపుకు కేంద్రం కీలకనిర్ణయం



**న్యూఢిల్లీ, జులై 10:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఇచ్చే నివేదిక ఆధారంగా ఉద్యోగుల జీదతాలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఒక చర్చ సాగుతోంది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 నుంచి 34 శాతం జీతాలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని వేతన సంఘం ఈ మేరకు సిఫార్సు చేసినట్లు సమాచారం. ఈ పెంచిన జీతాలు 2026 జనవరి నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు ఒక చర్చ సాగుతోంది.

ఈ 8వ వేతన సంఘం సిఫార్సుల ద్వారా 11 మిలియన్ల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుందని ప్రచారం జరుగుతోంది. 2016లో 7వ వేతన సంఘాన్ని మోదీ సర్కార్ నియమించింది. మళ్లీ ఈ ఏడాది 8వ వేతన సంఘాన్ని కేంద్రం ఏర్పాటు చేసింది. ప్రతి పదేళ్లకు ఒకసారి వేతన సంఘాన్ని కేంద్రం నియమిస్తున్న సంగతి తెలిసిందే. ఇక 7వ వేతన సంఘం అత్యల్పంగా 14 శాతం మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెంచిన విషయం విదితమే.

రాజ్యాంగం ప్రకారమే ఈసీ ముందుకెళ్తోంది

# బిహార్ ఓట్లపై సుప్రీం స్పందన

## ఓటర్ల జాబితా ఖరారైన తర్వాత కోర్టులు ఆ అంశం జోలికి వెళ్లవని స్పష్టీకరణ



న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయం బిహార్ రాజకీయాల్లో వివాదాస్పదమవుతోంది. దీనిని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టు ను ఆశ్రయించగా.. అక్కడ చుక్కెదురైంది. ఈసీ చర్యను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. ఇది రాజ్యాంగం ప్రకారం జరుగుతోన్న ప్రక్రియేనని వ్యాఖ్యానించింది. అయితే ఎన్నికల ముందు నిర్వహించడాన్ని మాత్రం ప్రశ్నించింది "ఈ ప్రక్రియలో ఎలాంటి తప్పు లేదు. అయితే.. ఇక్కడ సమస్యంతా చేపడుతున్న సమయం.. దాని చెల్లుబాటు గురించే. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒక వ్యక్తి ఓటును కోల్పోతే.. దాని గురించి అడిగేందుకు సదరు వ్యక్తికి సమయం ఉండదు. ఒకసారి ఓటర్ల జాబితా ఖరారైన తర్వాత కోర్టులు ఆ అంశం జోలికి వెళ్లవు. ఓటు కోల్పోయిన వ్యక్తి ఎన్నికల ముందు ఆ సవరించిన జాబితాను సవాలు చేసేందుకు వీలు ఉండదు. ఇలాంటి ప్రక్రియతో మన దేశ పౌరులు కాని వారికి ఆ జాబితా చోటు ఉండదు. ఇది రాజ్యాంగబద్ధమే అయినప్పటికీ.. మీరు ఈ సవరణ నిర్వహిస్తోన్న సమయమే ఇక్కడ ప్రశ్నార్థకంగా మారింది. దీనిని ఎన్నికలతో సంబంధం లేకుండా వేరుగా నిర్వహించాలి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా కోర్టు మూడు ప్రశ్నలు సంధించింది. ఈ ప్రక్రియ నిర్వహించడానికి ఈసీకి ఉన్న అధికారం.. ఈ సవరణ ప్రక్రియ చెల్లుబాటు.. నిర్వహిస్తున్న సమయంపై వివరణ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది.దాదాపు 20 ఏళ్ల క్రితం ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగింది. ఈ క్రమంలో మరోసారి సవరణలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. ఎన్నికల సంఘం ఎంచుకున్న సమయంపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన బిహార్‌నే తొలుత ఎంచుకోవడం విమర్శలకు తావిస్తోంది. ముస్లింలు, వలస కార్మికులు, దళితులను ఓటర్ల జాబితా నుంచి మినహాయించేందుకే కేంద్రం కనుసన్నల్లో ఈసీఐ ఈ వ్యూహాన్ని అమలుచేస్తోందని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్ ఆరోపిస్తోంది. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ ఈసీఐ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. తాజాగా విచారణ జరిగింది. ఇదే అంశంపై సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# షేక్ హసీనా ను అప్పగించండి

## భారత్‌కు బంగ్లాదేశ్ కొత్త ప్రతిపాదన



**ఢాకా:** బంగ్లాదేశ్‌లో గతేడాది జరిగిన హింసాత్మక అల్లర్ల కారణంగా మాజీ ప్రధాని షేక్ హసీనా పారిపోయి భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. అనంతరం మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు రప్పించాలని తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఈ మేరకు పలుమార్లు భారత్‌కు లేఖ రాశారు. కానీ ఇప్పటి వరకు భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. తాజాగా ఆమెకు సంబంధించిన వార్త మరోసారి హల్‌చల్ చేసింది. విద్యార్థులు ఉద్యమం చేస్తున్న సమయంలో వాళ్లను కాల్చి చంపేయాలని షేక్ హసీనా భద్రతా దళాలకు ఆదేశాలు ఇచ్చినట్లు బీబీసీ తన నివేదికలో పేర్కొంది.

ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం మరోసారి భారత్‌కు విజ్ఞప్తి చేసింది. మనస్సాక్షి ప్రకారం షేక్ హసీనాను అప్పగించాలని కొత్త అభ్యర్థన చేసింది. నైతిక విలువలకు కట్టుబడి అప్పగించాలని కోరింది. ఈమేరకు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ పేరుతో ప్రెస్ సెక్రటరీ సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రకటన విడుదల చేశారు.

షేక్ హసీనాను అప్పగించే విషయాన్ని సుదీర్ఘకాలం పొడిగించడం సబబు కాదని.. మానవాళిపై నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి భారత్ రక్షణ కల్పించడం భావ్యం కాదని తెలిపింది. పౌరులను ఉద్దేశపూర్వకంగా హత్య చేసిన వ్యక్తులను ఏ ప్రాంతీయ బంధం, ఏ రాజకీయ వారసత్వం కాపాడలేదని పేర్కొంది. చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య సమగ్రత ఉమ్మడి విలువను భారత్ గౌరవించాలని.. ఎంతటి శక్తిమంతమైన నాయకులైనా చట్టానికి అతీతం కాదని, బాధితులకు న్యాయం జరగాల్సిందేనని ప్రకటనలో స్పష్టంచేశారు.

సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో పోరాడిన కుటుంబాలకు రిజర్వేషన్లు కల్పించడంపై గతేడాది పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభమైంది. చివరకు ఈ అల్లర్లు షేక్ హసీనా పదవి నుంచి దిగిపోవడానికి కారణమైంది. ఈ అల్లర్ల అణచివేతలో 1400 మంది వరకు మరణించినట్లు చెబుతున్నారు. 1971 యుద్ధం తర్వాత బంగ్లాదేశ్‌లో దారుణమైన హింస ఇదే.

మానవత్వానికి విరుద్ధంగా జరిగిన నేరాలకు సంబంధించి షేక్ హసీనాపై బంగ్లాదేశ్ లో కేసులు ఫైల్ చేశారు. అయితే ఇప్పుడు హసీనా ఆడియో లీక్‌ని ఉపయోగించుకోవాలని బంగ్లా ప్రాసిక్యూటర్లు ఆలోచిస్తున్నారు. ఆగస్టు 5న ఢాకాలోని జత్రాబారి పరిసరాల్లో అత్యంత దారుణమైన మారణహోమం జరిగింది. అక్కడ సైన్యం ఆ ప్రాంతం నుంచి వైదొలిగిన తర్వాత పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. కొత్తగా బయటపడిన ఆధారాల ప్రకారం, కనీసం 52 మంది మరణించారు. ఇది మునుపటి నివేదిక కన్నా ఎక్కువ. హసీనాతో పాటు, మాజీ పోలీసులు మరియు ప్రభుత్వ అధికారులతో సహా 203 మందిపై అంతర్జాతీయ క్రిమినల్ ట్రిబ్యునల్ నేరారోపణలు చేసింది, 73 మంది కస్టడీలో ఉన్నారు.

# ముఖ్యమంత్రిని మార్చే పనిలో కాంగ్రెస్ నేతలు బిజీ..

## సిద్ధరామయ్య సీజనల్ పొలిటీషియన్- డీకే శివకుమార్‌ను ఆయన ముఖ్యమంత్రిగా ఒప్పుకోరు
## నాగేంద్ర జైలుకు పోవచ్చు: మాజీ ఎంపీ శ్రీరాములు



**బళ్లారి(బెంగళూరు):** కాంగ్రెస్‌లో ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిని మార్చేందుకు డిల్లీ కాంగ్రెస్ పెద్దలు చర్చలు జరుపుతున్నారు. సీఎం సిద్ధరామయ్య పదవి నుంచి దిగినా డీకే శివకుమార్ సీఎం అయ్యేందుకు సిద్ధరామయ్య మద్దత్తు ఇవ్వడు. ఎందుకంటే సిద్ధరామయ్య సీజనల్ పొలిటీషియన్ ఎప్పుడు ఎలా ఉండాలో, రాజకీయ చదరంగా ఎలా ఆడాలో ఆయనకు బాగా తెలుసని మాజీ ఎంపీ బి. శ్రీరాములు అభిప్రాయపడ్డారు. బుధవారం బళ్లారిలోని తన వివాసంలో బీజేపీ కార్పొరేటర్లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెసలో ఒప్పందం ప్రకారం రెండున్నరేళ్ల తరువాత సీఎం మార్చాలని, కానీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యేందుకు సిద్ధరామయ్య ఒప్పుకోరన్నారు. ఆయన ఆర్ పాటిల్, పరమేశ్వర్, మల్లికార్జున ఖర్గే, సతీష్ జార్కిహొళి. వీరు కాదంటే కృష్ణబైరేగౌడ పేర్లను ప్రతిపాదిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ముఖ్య మంత్రిని మార్చడానికే కాలం సాగిస్తున్నారని ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. సుర్జేవాలా బెంగళూరులో మకాం వేసి డిల్లీ రాజకీయం ఆడుతున్నాడన్నారు. సమావేశంలో గుడిగంట హనుమంత, మల్లనగౌడ, వెంకటరెడ్డి. వీరశేఖర్‌రెడ్డి, వెంకటేశులు, బీజేపీ కార్పొరేటల్లు పాల్గొన్నారు.

**ఎన్నికల్లో ఉపయోగించింది ఎస్టీ నిగమ మండలి సొమ్మే..**

ఎస్టీ నిగమ మండలిలో రూ.189 కోట్ల డబ్బులు డ్రా చేసి నారా భరత్‌రెడ్డి, కంప్లి గణేష్, నాగరాజు, శ్రీనివాసులు, తుకారం, సంతోష్ లాడ్ ఇలా అందరూ ఎమ్మెల్యేలు ఎస్టీ నిగమ మండలి డబ్బులు దుర్వినియోగం చేశారని శ్రీరాములు ఆరోపించారు. ఎస్టీ నిగమ మండలిలో జరిగిన అక్రమాల్లో నాగేంద్రకు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందన్నారు. బళ్లారి పాలికెలో అభివృద్ధి పనులు జరగం లేదని, బీజేపీ కార్పొరేటర్లు ఉండే ఏరియాకు నిధులు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికే నగర పాలికె సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు లేక రోడ్డున ఎక్కారన్నారు.

# రష్యాతో సంబంధాలు పెట్టుకుంటే

## భారత్ పై 500 శాతం సుంకాలు విధిస్తాం

### భారత్‌కు బంగ్లాదేశ్ కొత్త ప్రతిపాదన



**వాషింగ్టన్:** ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మిత్ర దేశాలను కూడా శత్రు దేశాలుగా మార్చుకుంటున్నారు. ఆయా దేశాలపై భారీగా సుంకాలు విధించి తీవ్ర వ్యతిరేకతను మూట గట్టుకున్నారు. ఇప్పటికీ అదే ఒరవడి కొనసాగిస్తున్నారు. ఇక రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ఆపేందుకు ట్రంప్ శతవిధాలా ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేకపోయింది. నిత్యం అక్కడ దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు చేస్తోంది. ఈ విషయం ట్రంప్‌కు రుచించడం లేదు. దీంతో రష్యాపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రష్యాను కంట్రోల్‌లోకి తేవాలంటే దాని మిత్ర దేశాలపై 500 శాతం సుంకాలు విధించాలని కేబినెట్ సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

రష్యాను కంట్రోల్‌లోకి తెచ్చేందుకు దాని మిత్ర దేశాలపై దెబ్బ కొట్టాలని ట్రంప్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా ఇంధనాన్ని కొలుగోలు చేసే దేశాలపై భారీగా సుంకాలు విధించాలని ప్రణాళిక రచిస్తున్నారు. రష్యా మిత్ర దేశాలపై 500 శాతం సుంకాలను ప్రతిపాదించే అమెరికా సెనేట్ బిల్లుకు ట్రంప్ సంపూర్ణ మద్దతు ఇచ్చారు. సెనేటర్ లిండ్సే గ్రాహం బిల్లును తీసుకొచ్చారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ఆపేందుకే ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశం అని సమాచారం.

రష్యా ఇంధనాన్ని భారత్, చైనా కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్, చైనాలపై భారీగా 500 శాతం సుంకాలను విధించాలని ట్రంప్ సూచించినట్లు సమాచారం. అదే జరిగితే భారత్‌పై తీవ్ర ప్రభావం పడే సూచనలు కనిపిస్తున్నాయి.

రష్యాపై నిషేధం విధించే బిల్లును ట్రంప్ సన్నిహిత మిత్రుడు సెనేటర్ లిండ్సే గ్రాహం ఈ ఏడాది ప్రారంభంలో ప్రవేశపెట్టారు. ఇప్పటికే 84 మంది సహ–స్పాన్సర్ల మద్దతు ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా క్రూరమైన దాడి ఆపాలంటూ మిత్ర దేశాలైన చైనా, భారతదేశంపై సుంకాల పేరుతో ఒత్తిడి తీసుకురావడమే మార్గమని గ్రాహం అన్నారు. బిల్లు ఆమోదం పొందుతుందని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల వాషింగ్టన్‌ను సందర్శించిన సమయంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. ఈ బిల్లును భారతదేశం నిశితంగా పరిశీలిస్తోందని అన్నారు. ఇంధన భద్రతపై భారతదేశం ఆందోళనలను తెలియజేయడానికి భారత రాయబార కార్యాలయం, రాయబారి సెనేటర్ గ్రాహంతో సంప్రదింపులు జరుపుతున్నారని చెప్పారు.



# నటుడు సాయి తేజ్ ఆరోగ్యం పై మంత్రి సీతక్క ఆరా

**ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా చైల్డ్ రైట్స్ కమిషన్‌ను సంప్రదించాలని సూచన**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నటుడు సాయి తేజ్ ఆరోగ్యం పై మంత్రి సీతక్క ఆరా తీశారు చైల్డ్ రైట్స్ కమిషన్ ఫాలోఅప్ లో భాగంగా సికింద్రాబాద్ లో ఏసియన్ ట్రాన్స్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్ లో చికిత్స తీసుకుంటున్న ప్రముఖ నటుడు చిత్రం బెనిఫిట్ షో ప్రదర్శనలో గాయపడిన సాయి తేజ్ ఆరోగ్య పరిస్థితి, ట్రీట్మెంట్ వివరాలు, ఆర్థిక వనరుల వెసులుబాటు తదితర అంశాలను బాలుడి కుటుంబ సభ్యులు, మరియు ట్రీట్మెంట్ చేసే డాక్టర్ తో చర్చించిన అనంతరం ఆ బాలుడికి మరియు ఆ బాలుడు కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారాలు కావాలన్నా చైల్డ్ రైట్స్ కమిషన్ సంప్రదించాలని అదేవిధంగా ఆ బాలుడి ట్రీట్మెంట్ అయ్యే ఖర్చు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించే ఆలోచన చేస్తామని అదేవిధంగా బాలుడి అక్కకు కమిషన్ నుంచి ఆర్థిక వెస్లీబాటులో భాగంగా పెన్షన్ లాంటివి ఇప్పించే ఆలోచన చేస్తామని, బాలుడి ట్రీట్మెంట్ విషయం కానీ, ఆ చిత్రం యూనిట్ సభ్యులు స్పందించకపోతే కమిటీకి తెలియజేయవలసిందిగా కోరడం జరిగింది. బాలుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన్ కుమార్ అపర్ణ , వందన , ప్రేమలత అగర్వాల్ ఉన్నారు.

# మళ్ళీ తెర మీదకు ఆంధ్ర - తెలంగాణ సెంటిమెంట్

- విభజన గాయాలు మరోమారు తెచ్చేందుకు బిఆర్ఎస్ కుట్రలు
- ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలి
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపణలు

యాదాద్రి భువనగిరి ప్రతినిధి : హరీష్ రావు, కేటీఆర్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును రగిలించే ప్రయత్నం చేస్తున్నారని, కాబట్టి ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మిగులు బడ్జెట్ తో అధికారంలోకి వచ్చి రూ. 8 లక్షల కోట్ల అప్పు చేశాడని విమర్శించారు. తెచ్చిన అప్పును సక్రమంగా వినియోగించుంటే రాష్ట్రం ఎప్పుడో అభివృద్ధి చెందేదన్నారు.

గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ లకే పరిమితమైందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60000 ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బనకచర్ల బంకను మనకు రుద్దుదామని ప్రయత్నం చేస్తున్నారని, ఆరు నూరైనా బనకచర్ల ప్రాజెక్టును కానివ్వబోమన్నారు. కేటీఆర్ కేవలం ఒక ఎమ్మెల్యే అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి కేటీఆర్ ది కాదన్నారు. కేసీఆర్ ను చర్చకు సిద్ధం చేయాలని కేటీఆర్ కు సూచించారు. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ మొదటి అపెక్స్ కమిటీ లోనే మనకు రావలసిన నీళ్లపై కొట్లాడవలసి ఉంటే ఈ సమస్య ఉండేది కాదన్నారు. కృష్ణాజిల్లాలో తెలంగాణకు రావలసిన 299 టీఎంసీలను 10 సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో ఎప్పుడు వాడుకోలేదన్నారు.

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంవత్సరము 280 టీఎంసీలను వాడుకున్నామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు వలన ఉత్తర తెలంగాణకు తప్ప దక్షిణ తెలంగాణకు లాభం లేదని, కాంగ్రెస్ పార్టీ హయాంలో సగం పూర్తయిన ఎస్ఎల్బీసీ, రంగారెడ్డి టన్నెల్సు 6000 కోట్ల ఖర్చు చేస్తే లక్షల ఎకరాలు సాగునీరుకు అందుబాటులోకి వచ్చేదన్నారు. కేటీఆర్ ఒక ఎమ్మెల్యే అని, ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి స్థాయి కాదని, చాలెంజ్ చేయాలంటే ప్రతిపక్ష నాయకుడు అయిన కేసీఆర్ చేయాలి కానీ కేటీఆర్ కాదన్నారు. కేటీఆర్ కు దమ్ముంటే కేసీఆర్ దగ్గర నుంచి ప్రతిపక్ష హోదా తెచ్చుకొని చాలెంజ్ చేయాలని సూచించారు. కేసీఆర్ రెండు లక్షల కోట్లు ఖర్చు చేసి గోదావరికి జలాలు 948 టీఎంసీలు కాపాడుకోలేకపోయాడని విమర్శించారు.

# కాంగ్రెస్, కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిది

- బీహార్లో ఎలిమినేషన్ ప్రక్రియ ప్రజాస్వామ్య విరుద్ధం
- బీజేపీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగబద్ద సంస్థలను నిర్వీర్యం చేస్తోంది
- దేశంలో ఎలక్షన్ కమిషన్ కొందరి వ్యక్తులకు లాభం చేసే సంస్థగా మారడం దౌర్భాగ్యం
- దేశం భవిష్యత్ కోసం లౌకిక వాద శక్తులు బలపడాలి
- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్, కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునః ప్రారంభ కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మఖ్దూమ్ జీవితం, భావజాలం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తీవ్రంగా స్పందించారు. మఖ్దూమ్ జీవితం తెలుగు నేలకే కాదు, దేశ ప్రజలకు గొప్ప సందేశమని ఆయన అన్నారు. మఖ్దూమ్‌సాహితీ, రాజకీయ వైభవానికి ప్రతీకగా నిలిచారని మహేష్ గుర్తుచేశారు. "సింగరేణి కార్మికులతో ఆయనకు ఉన్న అనుబంధం ఎనలేనిది. బద్దం ఎల్లారెడ్డి, వెంకట్ రెడ్డి లాంటి యోధులతో కలిసి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన ఘనత మఖ్దూమ్ది" అని ఆయన చెప్పారు. కేవలం కవి మాత్రమే కాక, మంచి నటుడిగా కూడా మఖ్దూమ్ పేరు తెచ్చుకున్నారన్న విషయాన్ని మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రముఖ విదేశీ రచయిత జార్జ్ బెర్నార్డ్ షా నాటకాలను ఉర్దూలోకి అనువదించిన వారిలో మఖ్దూమ్ ముఖ్యులని చెప్పారు. 1974 ఫిబ్రవరి 17న ప్రారంభమైన ఈ కార్యాలయానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులే పునాది వేయడం మరో ప్రత్యేకతగా గౌడ్ గుర్తు చేశారు. "కాంగ్రెస్–కమ్యూనిస్టుల అనుబంధం విడదీయ రానిదని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ఇద్దరు వేరు కాదని" ఆయన స్పష్టం చేశారు. కమ్యూనిస్టు భావజాలానికి మరణం లేదని, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కొదవ లేదని వ్యాఖ్యానించిన మహేష్ కుమార్ గౌడ్, "అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేసి విజయాన్ని అందుకున్నాం. బలమైన లౌకిక శక్తులే దేశ భవిష్యత్కు భద్రత" అని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో కొనసాగుతున్న ఫాసిస్టు పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. "తమ పదవులను కాపాడుకునేందుకు ఫాసిస్టు శక్తులు ఎంత దూరమైనా వెళ్తున్నాయి. విద్యావంతులు సైతం హిందూత్వ కార్డును ఉపయోగించడం శోచనీయం. లౌకికత గురించి మాట్లాడితే అర్బన్ నక్సల్స్ అంటారు. ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడితే దేశద్రోహులమంటారు. ఇదే వారి తత్వం" అని ఉద్ఘాటించారు.

**ఆపరేషన్‌కగార్ పై ఆగ్రహం**

ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం అడవుల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే ప్రయత్నం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. "మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా కేంద్రానికి మానవత్వం లేకుండా సీజ్ ఫైర్ దాడులకు పాల్పడటం దారుణం. ఇందులో మహిళలు, పిల్లలు ప్రాణాలు కోల్పోయారు" అన్నారు. ఆపరేషన్ కగార్ పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన మరుసటి రోజే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేయడం వెనుక కుట్రలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.

**రాజకీయ స్వార్థాలకు ఎలక్షన్‌కమిషన్‌బలి**

దేశంలో ఎన్నికల సంఘం తీరుపై కూడా మహేష్ కుమార్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఎలక్షన్ కమిషన్ కొందరి ప్రయోజనాలకు దాసోహంగా మారడం



దురదృష్టకరం. బీహార్లో ఓట్ల ఎలిమినేషన్ ప్రక్రియ ఒకే పార్టీకి మేలు చేసేలా సాగింది. సుప్రీంకోర్టు దృష్టిలో ఉన్న ఈ అంశంపై ఇండియా కూటమి పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టింది. ప్రజాస్వామ్య పరిరక్షణకు అన్ని పార్టీలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది" అన్నారు. ప్రధాని మోదీ ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన రెండు కోట్ల ఉద్యోగాల ప్రస్తావన చేస్తూ, "ఉన్న ఉద్యోగాలు తీసేసి, పబ్లిక్ సెక్టార్ యూనిట్లను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టే దిశగా కేంద్రం వెళ్తోంది" అని విమర్శించారు.

**సంఘటితంగా పోరాడాల్సిన సమయం**

ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని మళ్ళీ మిత్రపక్షాలకు గుర్తు చేశారు. "దేశ భవిష్యత్తు రక్షించాలంటే లౌకిక వాద శక్తులు బలపడాలి. ప్రజల హక్కులను కాపాడేందుకు పార్టీ, భావజాల భేదాలు మరిచి ముందుకు రావాలి" అని టిపిసిసి చీఫ్ పిలుపునిచ్చారు.



# చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- మహిళాశక్తి చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలి
- అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పోరేషన్ల నుండి వచ్చే ఏడాది కోసం సెప్టెంబర్ నెలలోగానే ఆర్డర్లు తెప్పించుకోవాలి
- టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి ఫలితాలు రాబట్టండి : మంత్రి తుమ్మల

తెలంగాణ బ్యూరోప్రతినిధిః చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పనితీరుపై చేనేత జౌళిశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్గా, జౌళిశాఖలో అమలుకాబడుతున్న వివిధ పథకాల అమలు గురించి మంత్రికి వివరిస్తూ.. ‘‘తెలంగాణ నేతన్న పొదుపు పథకంలో భాగంగా ఇప్పటివరకు 33,913 మంది చేనేత కార్మికులు నమోదు చేసుకున్నారు. ఈ పథకంలో భాగంగా చేనేత కార్మికులు తమ వేతనంలో 8శాతం మొత్తాన్ని బ్యాంకులలో జమచేస్తే ప్రభుత్వం 16 శాతం మొత్తాన్ని ఆర్డీ–11 ఖాతాలలో జమచేస్తుంది. నేతన్న భద్రతలో భాగంగా వయస్సుతో సంబంధం లేకుండా ప్రమాదవశాత్తు గాని, సహజ మరణం పొందిన కార్మికుల నామినీలకు రూ. 5 లక్షలు భీమా అందించడం జరిగిందని, 14.08.2024 నుంచి ఇప్పటివరకు మరణించిన 194 మంది చేనేత కార్మికుల నామినీలకు రూ. 9.70 కోట్ల ప్రభుత్వ సాయం అందించి, వారి కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని తెలిపారు. తెలంగాణ నేతన్నకు భరోసా పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 48.8 కోట్లు కేటాయించడం జరిగింది. నేత కార్మికుల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, నమోదు పూర్తికాగానే ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఆదేశాల మేరకు జియో ట్యాగ్ మగ్గం మీద పనిచేస్తున్న చేనేత కార్మికులకు నిర్ణయించిన వార్పుల ఉత్పత్తి మేరకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు సంవత్సరానికి 6 వేలు రెండు విడుతలు అందచేయడం జరుగుతుంది. చేనేత కార్మికుల వ్యక్తిగత రుణమాఫీ కోసం 33 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడం చేసిందని, ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 5691 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందనున్నారని, త్వరలోనే వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తిచేసి, నిధులు విడుదల చేయడం జరుగుతుంది" అని మంత్రిగారికి వివరించారు. మంత్రి మాట్లాడుతూ... ‘‘అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పోరేషన్ల నుండి వచ్చే సంవత్సరానికి సంబంధించి వారికి అవసరమైన వస్త్రాల కోసం సెప్టెంబర్ నెలలోగానే ఆర్డర్లు తెప్పించుకోవాలి. ఇప్పటికే ఆరర్లు ఇచ్చిన ప్రభుత్వ శాఖలకు దుస్తుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలి. అదేవిధంగా టెస్కో నుండి సంఘాలకు వస్త్రాల ఉత్పత్తికి వర్క్ ఆర్డర్లను వెనువెంటనే అందచేసి, సకాలంలో వస్త్రాల ఉత్పత్తి జరిగేటట్టుగా చర్యలు తీసుకోవాలి. నేత కార్మికులకు సంవత్సరం పొడవునా పని కల్పించాలి. స్వయం సహాయక సంఘాల మహిళలకు అందచేసే మహిళశక్తి చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలి. ఉత్పత్తి త్వరితగతిన పూర్తి చేయడానికి పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించాలి. చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాల వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి, చేనేత కార్మికుల ఖాతాలలో వెంటనే నిధులు జమ చేయాలి.

టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి లాభాల బాటలో నడిపించడానికి తగు చర్యలు తీసుకోవాలని, నష్టాలలో ఉన్న టెస్కో షోరూంలను.. లాభాలలో ఉన్న షోరూంలలో విలీనం చేయాలి. అదేవిధంగా తెలంగాణ హ్యాండీక్రాఫ్ట్ సంస్థలో మానవ వనరులను సక్రమంగా వినియోగించుకొని, సంస్థను అభివృద్ధిబాటలో నడిచేటట్టుగా చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా సంస్థకి వివిధ కళారూపాలు తయారుచేసి అందచేసే చేతివృత్తి కళాకారులకు నిరంతరం ఉపాధి లభించేటట్టు తగిన ప్రణాళిక చేసి అమలుపరచాలి. వేములవాడ నూలు డిపో ద్వారా నేత కార్మికులకు అవసరం మేరకు నూలు అందుబాటులో ఉంచాలి. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని హైద్రాబాద్ నుండి యాదాద్రి జిల్లా పోచంపల్లిలో శాశ్వత ప్రాతిపదికన సంవత్సరంలోగా ఏర్పాటు చేయాలి ‘‘ అని మంత్రి అన్నారు.

జాతీయ చేనేత పురస్కారం–2024కు ఎంపికైన వారిని శాలువాతో సన్మానించిన మంత్రి తుమ్మలః

భారత ప్రభుత్వం చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ ప్రకటించిన జాతీయ చేనేత పురస్కారం –2024 కి ఎంపికైన యాదాద్రి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం, పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మద, గూడ పవన్ ను జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువతో సన్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జాతీయ చేనేత అవార్డుకు ఎంపికయి చేనేత రంగంలో ఆదర్శంగా నిలిచి, తెలంగాణ రాష్ట్రానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తేవడం గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా 19 మంది చేనేత కార్మికులు ఎంపిక కాగా, అందులో మన తెలంగాణ నుంచి ఇద్దరికి పురస్కారాలు రావడం అభినందనీయం. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూతనివ్వడం జరుగుతుందని, చేనేత కార్మికుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరగడం కోసం ప్రత్యేక లేబుల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

ఈ సమావేశంలో చేనేత జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, అడిషన్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆరుగురి మృతి బాధాకరం

- కల్తీ కల్లును నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.20లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నగరంలో కల్తీ కల్లు తాగి ఆరుగురు మరణించడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. హైదరాబాద్లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు మాజీ మంత్రి తెలిపారు.కుటుంబం కోసం కాయాకష్టం చేసే కష్టజీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు.

ఇంత మంది చనిపోతే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్టు చేశారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి దామోదర

- ప్రాణాలకే ప్రమాదంలో ఉన్న పాపకు వైద్య సేవలకు చేయూత
- గుండె జబ్బుకు నిమ్స్‌లో ఉచితంగా ఆపరేషన్ చేయించిన వైనం



హైదరాబాద్ : తీవ్ర గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారికి మంత్రి దామోదర రాజనర్సింహా చేయూత అందించారు. నిమ్స్లో ఆ పాపకు ఉచితంగా ఆపరేషన్ చేయించి ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. కర్ణాటకకు చెందిన చంద్రకాంత్ దంపతులు హైదరాబాద్లోని మలక్పేట్ ప్రాంతంలో నివసిస్తూ, అక్కడే ఓ హెూటల్లో పని చేసుకుంటున్నారు. చంద్రకాంత్ దంపతుల 8 ఏండ్ల పాప ఐశ్వర్య తరచూ అనారోగ్యం బారిన పడుతుండడంతో, ఆమెను స్థానికంగా ఓ ప్రైవేటు హాస్పిటల్లో చూపించారు.

పాపకు గుండె జబ్బు ఉన్నదని, ఆపరేషన్ చేయకపోతే పాప ప్రాణాలకు ప్రమాదం అని అక్కడి డాక్టర్లు తెలిపారు. ఆపరేషన్ కోసం కనీసం రూ.5 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో చంద్రకాంత్ దంపతులు కుంగిపోయారు. కర్ణాటకకు చెందిన కుటుంబం కావడంతో వారికి ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు లేవు. ఆధార్ కార్డు కూడా కర్ణాటకకు చెందినవే ఉన్నాయి. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాని కలిసి, పాప కండీషన్ గురించి తెలియజేసింది. దీంతో చలించిన మంత్రి, పాపను నిమ్స్లో అడ్మిట్ చేయించారు. వెంటనే ఆమెకు అవసరమైన ఆపరేషన్ చేయాలని, పూర్తి చికిత్స ఉచితంగా అందించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప పాప ఆపరేషన్కు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ నెల 4వ తేదీన గుండె వైద్య నిపుణులు గోపాల్, ప్రవీణ్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం పాపకు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. పాప పూర్తిగా కోలుకోవడంతో పాపను డిశ్చార్జ్ చేశారు.

చంద్రకాంత్ దంపతులు పాపతో వచ్చి గురువారం సెక్రటేరియట్లో మంత్రి దామోదర రాజనర్సింహాని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పాప ప్రాణాలు కాపాడిన దేవుడంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వారికి భరోసానిచ్చిన మంత్రి, పాపను అప్యాయంగా పలకరించారు. ఆమెను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

# మా నాన్న కాదు నేనొస్తా..

## రేవంత్‌కు ఎమ్మెల్సీ కవిత సవాల్!

నిజామాబాద్ః మహిళలకు నెలకు రూ.2,500 ఎందుకు ఇస్తలేరో చర్చ చేద్దామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత సవాల్ విసిరారు. మహిళలు అందరం మీ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు చర్చకు రావడానికి సిద్ధమన్నారు. తులం బంగారం, పింఛన్లు పెంపుపై చర్చిద్దామన్నారు. నిజామాబాద్ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత సవాల్ విసిరారు. పదే పదే కేసీఆర్ గారు అసెంబ్లీకి రావాలని సీఎం రంకెలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు.



రేవంత్ రెడ్డివన్నీ డైవర్షన్ పాలిటిక్సేనని ధ్వజమెత్తారు. మేం మహిళలు అందరం మీ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వస్తాం.. మహిళలకు నెలకు రూ.2,500 ఎందుకు ఇస్తలేరో చర్చ చేద్దామని సవాల్ విసిరారు. ఎందుకు తులం బంగారం ఇస్తలేరో, ఎందుకు పింఛన్లు పెంచడం లేదో చర్చిద్దామన్నారు. మీ మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్న విషయాన్ని తెలుసుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

## మాజీ మంత్రి హరిశ్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికలప్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడంలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మైనార్టీలను కోరారు

# బీసీల హక్కుల కోసమే రైలు రోకో

- "జై తెలంగాణ" అనలేని సీఎం రేవంత్
- కొత్తగూడెంలో విమానాశ్రయం కోసం జాగృతి కృషి ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తు భయంతో సెక్రటేరియట్కు రావడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆమె నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి వాస్తు భయంతో సచివాలయానికి రావడం లేదని, కానీ మీడియా ముందు సవాళ్లు విసురుతూ హద్దులు మీరుతున్నారని వ్యాఖ్యానించారు. బీసీలకు మద్దతుగా 22వ తేదీన రైలు రోకో ఆందోళన చేపట్టనున్నట్లు ప్రకటించారు. బీసీలపై ప్రభుత్వం చేస్తున్న సర్వే న్యాయబద్ధంగా లేదని, గతంలో కెసిఆర్ చేసిన బిసి సర్వేలో 52 శాతం వచ్చినా.. ఇప్పుడిదే ప్రభుత్వం సర్వే చేస్తే 46 శాతం మాత్రమే చూపించడం అనుమానాస్పదమన్నారు. కొత్తగూడెం సిపిఐ పార్టీ బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వలేదని గుర్తు చేస్తూ.. ఇలాంటి పార్టీలు అవసరమా అనే దానిపై బిసి యువత ఆలోచించాలన్నారు. కవిత ఆరోపించిన మరో ప్రధాన అంశం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారైనా "జై తెలంగాణ" అన్నారా అని ప్రశ్నించారు. కోట్లాది ప్రజల పోరాటంతో ఏర్పడిన తెలంగాణను ఈ ప్రభుత్వం అంగమౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైతులు అడగకుండానే సంక్షేమ పథకాలు ఇచ్చినవారు కెసిఆర్ మాత్రమేనన్నారు.ప్రస్తుతం రైతులకు విత్తనాలు, పురుగు మందులు లభ్యం కాకుండా పోయిందని, ప్రభుత్వ నిర్వాహక లోపాన్ని ఎండగట్టారు. రేవంత్ రెడ్డి బీసీలకు మద్దతుగా మాట్లాడితే ఆచరణలో చూపించాల్సిన అవసరం ఉందన్నారు.

కొత్తగూడెం పరిశ్రమల జిల్లా అయినప్పటికీ.. అధిక కాలుష్యం సమస్యగా మారిందని, దాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటామని కవిత హామీ ఇచ్చారు. ఇక్కడ మూడు మంది మంత్రులు ఉన్నా విమానాశ్రయం రాలేదని, జాగృతి ఆధ్వర్యంలో విమానాశ్రయ నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో విలీనం అయిన ఐదు మండలాలను తిరిగి తెలంగాణలో కలిపేందుకు కృషి చేస్తామన్నారు. రాములవారి భూములపై జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ.. అవసరమైతే ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తానన్నారు.

# యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్

## మరోసారి వైద్య పరీక్షలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు.

ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటుందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు.

# బీసీ గురుకులాలను పెంచాలి

- సీట్లు దొరకక వందలాది మంది విద్యార్థుల అవస్థలు
- వేల సంఖ్యలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం
- వెంటనే గురుకుల పాఠశాలను పెంచాలని సీఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత , ఎంపీ ఆర్ కృష్ణయ్య బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ గురుకుల పాఠశాల సీట్లకు పెద్ద ఎత్తున డిమ్లాండ్– వేల సంఖ్యలో విద్యార్థులు– వందల సంఖ్యలో సీట్లు దొరాకక విద్యార్థులు ఇబ్బందులు సీట్లు తరగతులు పెందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ రాశారు :

బీసీ గురుకుల పాఠశాలల పిల్లలకు సీట్లు కావాలని వందల సంఖ్యలో ప్రతిరోజు తల్లిదండ్రులు పిల్లలను వెంట పెట్టుకొని తెలుగు సంక్షేమ భవన్ కు తిరుగుతున్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల, 100 గద్వాల, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఖమ్మం, గద్వాల్ అనేక ప్రాంతాల నుండి వందల కిలోమీటర్ల దూరం నుంచి, తమ పిల్లల భవిష్యత్తు కోసం, అష్ట కష్టాలు పడుతూ, ఆఫీసుల చుట్టూ అధికారులకు వేడుకుంటుంటే,– సీట్లు దొరకక నిరాశతో వెను తిరిగి పోతున్నారు.

బీసీ గురుకుల సీట్లకు పెద్ద ఎత్తున డిమాండ్ యున్నందున ప్రస్తుతం ఉన్న బీసీ గురుకులం కు 10 శాతం సీట్లు పెందాలని ప్రతి పాఠశాలలో అదనపు సిక్షన్ల ప్రారంభించాలని మరో 100 బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. అలాగే పెద్ద ఎత్తున డిమాండ్ ఉన్నందున ప్రతి పాఠశాలలో అదనపు సెక్షన్లు ప్రారంభించాలని కోరారు. చాలా బిల్డింగులు అద్దె భవనాలల్లో ఉన్నవి. వీటీ కి సొంత భవనాలు నిర్మిందాలని కృష్ణయ్య కోరారు.




# బొమ్మలతో బిలీనియర్

## ఒక్క రోజులో వేల కోట్ల రూపాయల సంపాదన
## ప్రపంచాన్నిమాయలో పడేసిన చిన్న బొమ్మ ‘ లబుబు ‘

**ప్రతి బొమ్మకూ ఒక కథ ఉంటుంది. లబుబు వెనక కూడా పెద్ద కథే ఉందండోయ్!. ఇది మాన్స్టర్ రకానికి చెందిన బొమ్మ. దీని సృష్టికర్త హాంకాంగ్కు చెందిన ఇలస్ట్రేటర్ కాసింగ్ లంగ్. 2015లో ‘ది మాన్స్టర్’ అనే స్టోరీ బుక్ సిరీస్ కోసం లబుబును గీశారు. దాంతోపాటు జిమోమో, టైకోకో, స్పూకీ, పాటో లాంటి మాన్స్టర్ బొమ్మలూ వేశాడాయన. వీటన్నిటి వెనకా స్ఫూర్తి నార్డిక్ మైథాలజీ. అన్ని బొమ్మల్లోకెల్లా లబుబు అందర్నీ ఆకట్టుకుంది. కుందేలులాంటి పెద్ద పెద్ద చెవులు, అనిమే కళ్లు, బయటికి కనిపించే తొమ్మిది పళ్లు... లబుబును ఆకట్టుకునేలా చేశాయి. ఈ బొమ్మ .. ముచ్చటైన ఓ ముద్దుగుమ్మ. మరిన్ని వివరాలలోకి వెళితే...**

కేవలం 24 గంటల వ్యవధిలో ఒక కంపెనీ సీఈఓ సంపద వేల కోట్ల రూపాయలు పెరిగింది అంటే మీరు నమ్మగలరా? అదేదో దిగ్గజ కంపెనీ అయితే కాదు. అంబానీ, అదానీ, మస్క్, జుకర్బర్గ్ అంతకన్నా కాదు. కానీ ఇది అక్షరాలా నిజం. చైనీస్ బొమ్మల కంపెనీ పాప్ మార్ట్ ఇంటర్నేషనల్ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ అండ్ సీఈఓ వాంగ్ నింగ్ రాత్రికి రాత్రే.. తన సంపదను అద్భుతంగా ఊహించని రీతిలో పెంచ ుకున్నారు. దీనికి కారణం ప్రపంచాన్ని తన మాయలో పడేసిన చిన్న బొమ్మ ‘ లబుబు ‘ ! ఈ లబుబు బొమ్మల ప్రపంచవ్యాప్త పాపులారిటీతో, వాంగ్ నింగ్ (38) సంపద ఒక్కరోజులో 1.6 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ. 13,300 కోట్లు) పెరిగిందని ఫోర్బ్స్ నివేదించింది. ఇది నిజంగా ఒక అద్భుతమైన విజయం, వాంగ్ నింగ్ విజనరీ నాయకత్వానికి నిదర్శనం!

చైనీస్ బొమ్మల కంపెనీ పాప్ మార్ట్ నుంచి ‘లబుబు’ బొమ్మ ప్రపంచవ్యాప్తంగా ఒక్కసారిగా క్రేజ్ తెచ్చుకుంది. దీంతో ఆ కంపెనీ సీఈఓ వాంగ్ నింగ్.. కేవలం 24 గంటల్లో 1.6 బిలియన్ డాలర్ల సంపదను పెంచుకున్నారు. ‘బ్లైండ్ బాక్స్’ మార్కెటింగ్ వ్యూహం, సెలబ్రిటీల ప్రచారం, ఇంకా సోషల్ మీడియా ద్వారా లబుబు భారీ ప్రజాదరణ పొందింది. వాంగ్ నింగ్ విజన్ ఇంకా పాప్ మార్ట్ వినూత్న మార్కెటింగ్ విధానం ఈ అద్భుత విజయానికి కారణం.

ఇదంతా అతని కంపెనీ వైరల్ అయిన లబుబు బొమ్మల వల్లే. ఈ హానికరం కాని బొమ్మ హాంకాంగ్లో జన్మించిన కళాకారుడు కాసింగ్ లంగ్ తన 2015 పిక్చర్ బుక్ సిరీస్ ‘ది మాన్స్టర్స్’ కోసం రూపొందించిన పాత్ర ఆధారంగా రూపొందించబడింది. ఈ బొమ్మలో విలక్షణమైన బన్నీ చెవులు మరియు కొంటె నవ్వు ఉన్నాయి. 2019లో మిస్టర్ లంగ్ పాప్ మార్ట్తో భాగస్వామ్యం కుదుర్చుకున్న తర్వాత ఇది ప్రజాదరణ పొందింది. అప్పటి నుండి, ఈ బొమ్మ జెన్ %g%లో తాజా సేకరించదగిన ట్రెండ్గా మారింది మరియు రిహన్న, బ్లాక్పింక్కు చెందిన లిసా మరియు సింగపూర్కు చెందిన సామాజికవేత్త జామీ చువా వంటి ప్రముఖుల లగ్జరీ బ్యాగుల నుండి వేలాడుతూ కనిపించింది

### లబుబు: ఎక్కడి నుండి వచ్చిందీ బొమ్మ?

లబుబు, హాంగ్కాంగ్కు చెందిన కళాకారుడు కాసింగ్ లంగ్ రూపొందించిన ఒక విలక్షణమైన పాత్ర. ఇది మొదట 2015లో ఆయన రాసిన “ది మాన్స్టర్స్” అనే పిక్చర్ బుక్ సిరీస్ నుంచి పుట్టుకొచ్చింది. ఈ బొమ్మకు ప్రత్యేకమైన కుందేలు చెవులు, అల్లరి చిరునవ్వు, ఇంకా టెడ్డీల్లా బూరు రూపం కలిగి ఉంటాయి. మొదట కేవలం కొంతమందికే తెలిసిన డిజైనర్ బొమ్మగా ఉన్న లబుబు, 2019లో లంగ్.. పాప్ మార్ట్తో భాగస్వామ్యం చేసుకున్న తర్వాత భారీ ప్రజాదరణ పొందింది. ఆ తర్వాత దీనికి వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు.

### చిన్న వయసులోనే ఆసక్తి

‘లబుబు’కు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న స్పందనకు ఆ బొమ్మ సృష్టికర్త కసింగ్ లుంగ్ సంతోషిస్తున్నాడు. ‘నా చిన్నప్పుడు గేమ్ కన్సోల్స్, కంప్యూటర్లు లేవు. పెన్నుతో రకరకాల బొమ్మలను పేపర్పై గీసేవాడిని. బొమ్మలు తయారుచేయాలనే ఆసక్తి చిన్న వయసులోనే ఉండేది’ అంటున్నాడు కసింగ్ లుంగ్.




### ‘బ్లైండ్ బాక్స్’ల మాయాజాలం:

ఈ బొమ్మలను “బ్లైండ్ బాక్స్”లో అమ్ముతారు. ఈ మార్కెటింగ్ వ్యూహంలో కస్టమర్లు సీల్ చేసిన ప్యాకేజీలను కొనుగోలు చేస్తారు, లోపల ఏ బొమ్మ ఉందో వారికి తెలియదు. ఈ సస్పెన్స్ ఇంకా సర్ ప్రైజ్ అనేది విపరీతంగా కొనుగోళు జరిగేందుకు దోహదం చేసింది. తమకు కావాల్సిన బొమ్మ కోసం, లేదా సేకరణ కోసం మళ్లీ మళ్లీ కొనేలా ప్రోత్సహించింది. 2024లో, లబుబు పాప్ మార్ట్ ఆదాయానికి సుమారు 400 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 3,300 కోట్లు) అందించింది. ఇది కంపెనీ ఆర్థిక విజయానికి లబుబు ఎంతగా దోహదపడిందో స్పష్టం చేస్తుంది.



### లబుబు క్రేజ్.. కొన్ని సమస్యలు కూడా:

లబుబు క్రేజ్ కేవలం అమ్మకాలకే పరిమితం కాలేదు, కొన్ని వివాదాలకూ దారితీసింది. యునైటెడ్ కింగ్డమ్లో, ఈ బొమ్మలకు విపరీతమైన డిమాండ్ కారణంగా దుకాణాలలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. బొమ్మల కోసం పోటీ పడిన కస్టమర్ల మధ్య ఘర్షణలు కూడా జరిగాయి. భద్రతా ఆందోళనలను పరిష్కరించడానికి పాప్ మార్ట్.. యూకేలో చాలా చోట్ల లబుబు బొమ్మల దుకాణంలో అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ చర్యలు తీసుకున్నప్పటికీ, బొమ్మలు ఆన్లైన్ ప్లాట్ఫామ్లలో అందుబాటులో ఉన్నాయి, ఇంకా కంపెనీ జూన్లో తిరిగి దుకాణాల్లో అమ్మకాలను ప్రారంభించాలని యోచిస్తోంది.

### సెలబ్రిటీల మద్దతు..

బొమ్మల్ని పిల్లలే కాదు.. ఇప్పుడు పెద్దలూ ఇష్టపడుతున్నారు. వాటితో ఆడుకుంటూ బాల్య స్మృతుల్ని నెమరువేసుకుంటున్నారు. ఇలా పెద్దలు ఇష్టపడుతున్న బొమ్మల్లో బ్యాగ్ ఛార్మ్ హవా చెప్పలేనంత! ఈ ట్రెండ్కు ఊతమి చ్చింది కొరియన్ మ్యూజిక్ బృందమైన కె-పాప్. దీనికితోడు ప్రముఖ పత్రికల ఎడిటర్లు, సెలబ్రిటీలు, ఇన్ఫ్లుయెన్సర్లు ప్లష్ టాయ్స్ బ్యాగులతో కనిపించడం వల్ల ట్రెండ్ మరింత వేగంగా విస్తరించింది. సెలబ్రిటీల ప్రచారాలు లబుబు ప్రజాదరణను మరింత పెంచాయి. రిహానా, దువా లిపా, ఇంకా బ్లాక్పింక్ లిసా వంటి ప్రముఖులు తమ లగ్జరీ హ్యాండ్బ్యాగులకు లబుబు బొమ్మలను తగిలించుకొని కనిపించారు. ఇది లబుబును ఒక ఫ్యాషనబుల్ యాక్సెసరీగా మార్చింది. టిక్టాక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ఫామ్లు కూడా గణనీయమైన పాత్ర పోషించాయి, లబూబూ హ్యాష్ట్యాగ్తో 1.4 మిలియన్లకు పైగా పోస్టు కనిపించాయి.

### పాప్ మార్ట్ సక్సెస్ సీక్రెట్..

లబుబు బొమ్మతో.. ఈ కంపెనీ యాప్ యునైటెడ్ స్టేట్స్లో అత్యధికంగా డౌన్లోడ్ అయిన షాపింగ్ యాప్గా మారింది, ఇది బ్రాండ్ విస్తరిస్తున్న ఉనికిని ప్రతిబింబిస్తుంది. ఈ డిజిటల్ జోరు, బలమైన అమ్మకాలతో కలిపి, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని విపరీతంగా పెంచేసింది. ఇది వాంగ్ నింగ్ నికర విలువ గణనీయంగా పెరగడానికి దోహదపడింది. ఒకప్పుడు టెడ్డీబేర్లు లేని ఇళ్లంటూ ఉండేవి కావు. స్టఫ్డ్ టాయ్స్లో ఈ బొమ్మల తర్వాతే ఏవైనా! అనంతరం రకారకాల బొమ్మలు మార్కెట్లోకి వచ్చేశాయి. టాయ్స్ ట్రెండ్ ఊపందుకుంది. ఒక రకపు బొమ్మతో ఆగిపోకుండా, రకరకాల బొమ్మలను సేకరించడం మొదలుపెట్టారు. అలా మార్కెట్ వేగంగా పుంజుకుంది. ఆన్లైన్ అమ్మకాలు వచ్చాక అన్ని దేశాల ఉత్పత్తులు ఓ చోట లభిస్తున్నాయిప్పుడు.



దాంతో ఈ రంగం చూస్తుండగానే ఊహించనంతగా వృద్ధి చెందింది. అందుకే వచ్చే పదేళ్లలో బొమ్మల మార్కెట్ 38 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్నది ఒక అంచనా. ఈ పెరుగుదలలో లబుబు కీలకం.

### ట్రెండ్ మొదలైందిలా..

కొత్తతరం అభిరుచులు అనేకం.. వినూత్నం. ఇష్టమైన వస్తువుల్ని సేకరించడం హాబీగా మారింది. ఆ అలవాట్లలోకి బొమ్మల సేకరణ కూడా చేరిందిప్పుడు. ఒక్క బొమ్మతో ఆగకుండా ట్రెండ్తో పాటు వచ్చే టాయ్స్ను సేకరించే వారి సంఖ్య పెరిగింది. అందుకే ఎప్పటికప్పుడు కొత్త కొత్త బొమ్మలు మార్కెట్లను ముంచేస్తున్నాయి. కాలానికి తగ్గట్టు ఆధునిక సంస్కృతినీ వీటి తయారీకి రంగరించారు. మరోవైపు వీధి వ్యాపారాలు పెరగడం వల్ల బొమ్మల విక్రయాలు జోరందుకున్నాయి. హాంకాంగ్లో ఈ ట్రెండ్ మొదలైంది. 1990లలో స్థానిక కళాకారులు ఎరిక్ సో, మైఖేల్ లౌ తమ మేధతో సృజనాత్మక డిజైన్ల బొమ్మలని తయారుచేశారు. ప్రత్యేకించి డిజైనర్ టాయ్స్కు గాడ్ఫాదర్గా పేరు తెచ్చుకున్నారు మైఖేల్ లౌ. 1999లో గార్డెనర్ సిరీస్ పేరున 12 అంగుళాల బొమ్మలను తయారుచేశారు. ఈ లిమిటెడ్ ఎడిషన్ బొమ్మలు అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత బ్రూస్లీ బొమ్మలూ వచ్చాయి. హలో కిట్టీ, లిటిల్ ట్విన్ స్టార్స్, పోకేమాన్ లాంటి పాత కాలం నాటి బొమ్మలు సరికొత్త రూపురేఖలతో జపాన్నూ ముంచెత్తాయి.

### జెల్లీక్యాట్దీ హవానే..

ఈ ఏడాది లబుబు బొమ్మలదే. గతేడాది ప్రపంచాన్ని ఊపేసిన బొమ్మ జెల్లీ క్యాట్. అత్యంత సాఫ్ట్, కడ్లీ టాయ్గా పేరుతెచ్చుకుంది. లండన్కు చెందిన సాఫ్ట్ టాయ్ కంపెనీ జెల్లీక్యాట్. 1999ల నుంచి ఈ మెత్తని బొమ్మలని తయా రు చేస్తోంది. మనం రోజూ చూసే వస్తువులని, ఆహార పదార్థాలని, సముద్ర జీవులను ఊహకు అందని డిజైన్లలో బొమ్మలుగా తయారుచేయడం ఈ కంపెనీ ప్రత్యేకత. అయితే వీటిని అత్యంత శ్రద్ధతో ఎలాంటి హాని కలిగించని మెటీరియల్తో సుతిమెత్తగా తయారుచేస్తారు. నాణ్యతలో ఎక్కడా రాజీపడరు. అందుకే మిగతా వాటితో పోలిస్తే జెల్లీక్యాట్స్ బొమ్మల ఖరీదు ఎక్కువ. పట్టులాంటి ఆ బొమ్మలని హత్తుకుంటే హాయిగా అనిపిస్తుంది. ఒక ఆత్మీయత లభించిన ఊరట లభిస్తుందని అభిమానులు అంటున్నారు. జెల్లీక్యాట్ గురించి సంస్థ తొలిసారిగా సోషల్మీడియాలో పోస్ట్ చేసింది. ఆ తర్వాత ట్రెండింగ్లో నిలిచింది. లబుబు బొమ్మలు.. 2015లో వచ్చి ‘ది మాన్స్టర్స్ ‘ అనే సిరీస్లోని పాపులరైన విచిత్రమైన పాత్ర. దీనిని హాంకాంగ్కు చెందిన ప్రముఖ చిత్రకారుడు, స్టోరీటెల్లర్ కాసింగ్ లంగ్ రూపొందించారు. జానపద కథల నుంచి స్ఫూర్తి పొంది లంగ్ లబుబును సృష్టించారు. 2019లో లంగ్.. చైనీస్ బొమ్మల కంపెనీ పాప్ మార్ట్తో భాగస్వామ్యం చేసుకుని దీనిని మార్కెట్లోకి విడుదల చేశాడు. బ్యాగులు, కీచైన్లు.. మొదలైన ఎన్నో రూపాల్లో లబుబు బొమ్మ లు మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి.

### ఇక్కడ ప్రత్యేకత ఏంటంటే..

ఈ బొమ్మలను బ్లైండ్ బాక్సులో మాత్రమే విక్రయిస్తారు. అంటే.. కస్టమర్లు సీల్ చేసిన ప్యాకేజీలను కొనుగోలు చేస్తారు, లోపల ఏ బొమ్మ ఉందో వారికి తెలియదు. ఈ సస్పెన్స్ ఇంకా సర్ ప్రైజ్ కోసం కస్టమర్లు పోటీ పడి కొనుగోళ్లు చేయటం ప్రారంభించారు. వివిధ వెరియంట్లలో ఈ బొమ్మలు లభిస్తుండటంతో సెలబ్రెటీలు రిహానా, దువా లిపా, బ్లాక్పింక్ లిసా, అనన్య



పాండే వంటి ప్రముఖులు తమ లగ్జరీ హ్యాండ్బ్యాగులకు లబుబు బొమ్మలను తగిలించుకొని కనిపించారు. ఇది లబుబును ఒక ఫ్యాషనబుల్ యాక్సెసరీగా మార్చటంతో మరింత క్రేజ్ పెరిగింది.

### బ్లైండ్ బాక్స్ ధర

సాధారణంగా ఈ బొమ్మ ఒక బ్లైండ్ బాక్స్ ధర రూ.700 నుంచి 1500 మధ్య ఉంటుంది. ప్రత్యేక ఎడిషన్లు అయితే రూ.2000 నుంచ 10,000 వరకు, హై డిమాండ్ కలిగిన వేరియంట్లు రీసేల్ మార్కెట్లో రూ.20,000పైనా ఉంటాయి. ఇక ఈ బొమ్మలకు విపరీతమైన డిమాండ్ కారణంగా దుకాణాలలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. బొమ్మల కోసం పోటీ పడిన కస్టమర్ల మధ్య ఘర్షణలు కూడా జరిగాయి. భద్రతా ఆందోళనలను పరిష్కరించడానికి పాప్ మార్ట్.. యూకేలో చాలా చోట్ల లబుబు బొమ్మల దుకాణంలో అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ చర్యలు తీసుకున్నప్పటికీ, బొమ్మలు ఆన్లైన్ ప్లాట్ఫామ్లలో అందుబాటులో ఉన్నాయి.

### లబుబు బొమ్మలు అంటే ఏమిటి?



కాసింగ్ లబుబు సృష్టించిన పాత్రలలో లబుబు ఒకటి. ఇది మిస్టర్ లబుగ్ యొక్క ఊహాత్మక కథల పుస్తక ప్రపంచమైన ‘ది మాన్స్టర్స్’ కు చెందినది, ఇందులో జిమోమో, టైకోకో, స్పూకీ మరియు పాటో వంటి ఇతర విచిత్రమైన పాత్రలు కూడా ఉన్నాయి. మిస్టర్ లబుగ్ పుస్తకం ప్రకారం, లబుబు ఒక ఎల్ఫ్, ఎత్తైన చెవులు, తోక లేని మరియు అమాయకత్వం నుండి అమాయకత్వం వరకు ఉండే ప్రత్యేకమైన ముఖంతో విభిన్నమైన అమ్మాయి. లబుబు తన దయగల పాత్రకు ఆరాధించబడుతుంది. ఆమె కొంచెం వింతైన, దంతాల నవ్వు మరియు వింతైన వ్యక్తీకరణలు పిల్లలలో విజయవంతమయ్యాయి. సంవత్సరాలుగా, లబుబును 300 కంటే ఎక్కువ వైవిధ్యాలలో, వివిధ రంగులు, దుస్తులు, పరిమాణాలు మరియు ఇతివృత్తాలలో తిరిగి ఊహించుకున్నారు. 2019లో, పాప్ మార్ట్ వారి ది మాన్స్టర్స్ సిరీస్లో లాబుబు బొమ్మలను విడుదల చేయడానికి కాసింగ్ లంగ్తో జతకట్టింది. ఇవి బ్లైండ్ బాక్సులో అమ్ముడవుతాయి మరియు ప్రతి సీలు చేసిన ప్యాకేజీలో ఆశ్చర్యకరమైన డిజైన్ దాగి ఉంటుంది. ఈ ఆశ్చర్యకరమైన అంశం కొనుగోలు ఉన్మాదానికి ఆజ్యం పోసింది, సేకరణలను పూర్తి చేయడానికి పునరావృత కొనుగోళ్లను ప్రోత్సహిం చింది. 2024లోనే, కంపెనీ %వి%1.8 బిలియన్ల ఆదాయాన్ని నివేదించింది, లాబుబు ఆ సంఖ్యకు దాదాపు $ 400 మిలియన్లను అందించింది.

### లబుబు మానియా..



మాన్స్టర్ సిరీస్లో ఓ పాత్ర అయిన లబుబుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం వచ్చేలా చేసింది చైనాకు చెందిన పాప్మార్ట్. ఈ బొమ్మల సంస్థ కాసింగ్ లంగ్తో ప్రత్యేకంగా ఒప్పందం చేసుకుని లబుబు బొమ్మల్ని ఉత్పత్తి చేయసాగింది. ఇక అప్పటి నుంచి రకరకాల సైజుల్లో బొమ్మలని మార్కెట్లోకి విడుదల చేసింది పాప్మార్ట్. లాస్ఏంజెల్స్, లండన్, జర్మనీ, బ్యాంకాక్, సింగపూర్... ఇలా అన్ని దేశాలకూ వెళ్లాయి ఈ టాయ్స్. ప్రస్తుతం 300 రకాల బొమ్మలు వచ్చేశాయ్!. అమ్మకాలు అమాంతం పెరిగాయి. ఈ క్రేజ్కు కారణం ‘బ్లైయిండ్ బాక్స్’ ఇదొక వినూత్న మార్కెటింగ్ పద్ధతి. అంటే- ఆన్లైన్లో ఆర్డర్ చేస్తే సీల్డ్ బాక్స్లో పార్శిల్ వచ్చే వరకు అది ఏ బొమ్మనో తెలియదు. ఇదొక గమ్మత్తయిన అనుభవం. ఇక్కడే థ్రిల్గా ఫీలవుతున్నారు కొనుగోలుదారులు. ఎలాంటి బొమ్మ వచ్చిందోనన్న ఉత్కంఠ కొనుగోళ్లను ప్రేరేపిస్తున్నది. ఇందులో భాగంగా.. మాలీ సిరీస్ పేరుతో తీసుకొచ్చిన కొత్త కొత్త బొమ్మలు కూడా హిట్ అయ్యాయి.

# లార్డ్స్ హీరోలు ఇప్పుడేం చేస్తారో..?



ఇంటర్నెట్ డెస్క్: ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగిన గత మూడు మ్యాచుల్లో రెండింట్లో టీమ్‌ఇండియా గెలిచింది. ఒక్కదాంట్లో మాత్రం చిత్తుగా ఓడింది. 2014, 2021 పర్యటనల్లో ఇంగ్లాండ్‌పై గెలవగా.. 2018లో భారత్‌కు ఓటమి ఎదురైంది. ఈ మూడు పర్యటనలను గమనిస్తే ఓ పాయింట్ కామన్‌గా ఉంది. ఐదుగురు ఆటగాళ్లు మాత్రమే ప్రస్తుత జట్టులో సభ్యులుగా ఉన్నారు. మరి వీరి ప్రదర్శన అప్పుడెలా ఉందో ఓ లుక్కేద్దాం..ప్రస్తుత జట్టులో లార్డ్స్‌లో ఎక్కువ అనుభవం కలిగిన క్రికెటర్లలో రవీంద్ర జడేజా ముందుంటాడు. 2014లోనే ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన అతడు హాఫ్ సెంచరీ చేశాడు. బౌలింగ్‌లోనూ మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడనడంలో సందేహం లేదు. 2018లో అవకాశం దక్కించుకోని జడేజా.. 2021 పర్యటనకు వెళ్లాడు. కానీ పెద్దగా ప్రభావం చూపించలేదు. ఇప్పుడు కూడా వరుసగా రెండు హాఫ్ సెంచరీలు చేసి ఊపు మీదున్న అతడి నుంచి మరోసారి మంచి ప్రదర్శన రావాలని ఫ్యాన్స్ ఆకాంక్ష. ప్రస్తుత జట్టులో లార్డ్స్‌లో ఎక్కువ అనుభవం కలిగిన క్రికెటర్లలో రవీంద్ర జడేజా ముందుంటాడు. 2014లోనే ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన అతడు హాఫ్ సెంచరీ చేశాడు. బౌలింగ్‌లోనూ మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడనడంలో సందేహం లేదు. 2018లో అవకాశం దక్కించుకోని జడేజా.. 2021 పర్యటనకు వెళ్లాడు. కానీ పెద్దగా ప్రభావం చూపించలేదు. ఇప్పుడు కూడా వరుసగా రెండు హాఫ్ సెంచరీలు చేసి ఊపు మీదున్న అతడి నుంచి మరోసారి మంచి ప్రదర్శన రావాలని ఫ్యాన్స్ ఆకాంక్ష. 2018లో తొలిసారి లార్డ్స్‌లో ఆడే అవకాశం కేఎల్ రాహుల్‌కు వచ్చింది. అయితే, ఆ మ్యాచ్‌లో విఫలమైనప్పటికీ.. 2021లో మాత్రం అదరగొట్టాడు. లార్డ్స్‌లో సెంచరీ చేసి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. జేమ్స్ అండర్సన్, మార్క్ వుడ్, ఓలీ రాబిన్‌సన్ వంటి పేసర్లను ఎదుర్కొని 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. సచిన్, విరాట్‌కు సాధ్యం కానివిధంగా లార్డ్స్‌లో శతకం చేసిన పదో భారత క్రికెటర్‌గా నిలిచాడు. గత రెండు పర్యాయాల తర్వాత కొన్ని మ్యాచుల్లో ఓపెనింగ్ నుంచి మిడిలార్డర్‌కు మారిన కేఎల్.. ఇప్పుడు మరోసారి ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తుండటం గమనార్హం.లార్డ్స్‌లో భారత్ చివరిసారిగా 2021లో మ్యాచ్ ఆడింది. అందులో ఘన విజయం సాధించింది. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ 8 వికెట్లు తీసి సత్తా చాటాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4, రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ బ్యాటర్లను వణికించాడు. పదునైన బౌలింగ్‌తో ఊచకోత కోశాడు. మరో పేసర్ బుమ్రా మాత్రం మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్లేమీ తీయలేదు. 26 ఓవర్లు వేసిన అతడు 79 పరుగులు ఇచ్చాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తన సత్తా చాటాడు. నిప్పులు కురిపించేలా 15 ఓవర్లలో 33 పరుగులే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. పేస్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌పై కుల్‌దీప్ కూడా మ్యాచ్ ఆడినప్పటికీ.. అతడి ప్రభావం ఏమీలేదు. ఈసారి కూడా కుల్‌దీప్ యాదవ్‌కు తుది జట్టులో,అవకాశం .

# లార్డ్స్ 'స్లోప్'.. భారత ప్లేయర్లకు సవాలే!



ఇంటర్నెట్‌డెస్క్: ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ మైదానాన్ని క్రికెట్ మక్కాగా పోలుస్తారు. 200 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ గ్రౌండ్‌కు ఉత్తినే ఆ పేరు రాలేదు. ఇంగ్లాండ్ సిరీస్ మొత్తం ఒక ఎత్తు.. లార్డ్స్‌లో మ్యాచ్ మరో ఎత్తు. ఇక్కడ ఆడటం.. గెలవడం అంత తేలిక కాదు.. అందుకే దాదా (సౌరభ్ గంగూలీ) ఈ మైదానంలో విజయం సాధించిన తర్వాత చొక్కా విప్పి గాల్లో గింగిరాలు తిప్పాడేమో..!

ఏటవాలు మైదానం..!లార్డ్స్ 148 టెస్ట్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇచ్చింది. ఈ గ్రౌండ్ గ్రాండ్ స్టాండ్ వైపు నుంచి టవెర్న్ వైపునకు 2.5 మీటర్ల వాలుగా ఉంటుంది. వాస్తవానికి ఓ కొండ పాదాల వద్ద దీనిని నిర్మించడంతో ఈ పరిస్థితి నెలకొంది. మొత్తం మైదానాన్ని సమతులం చేయాలని చాలా ప్రతిపాదనలు వచ్చినా వివిధ కారణాల వల్ల అవి వాస్తవరూపం దాల్చలేదు. దీనికితోడు మేరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ కూడా దీనికి అంగీకరించలేదు.ఆటగాళ్లకు కత్తిమీద సామే..లార్డ్స్‌లో టెస్ట్ మ్యాచ్ ఆడాలన్నది ప్రతి క్రికెటర్ కల. కానీ, మైదానంలోకి దిగితే మాత్రం ఆటగాళ్లకు చుక్కలు కనపడతాయి. లార్డ్స్ స్లోప్ (వాలు) బ్యాటర్లు, బౌలర్లు, ఫీల్డర్లు తమ సహజసిద్ధమైన ఆటలో తప్పనిసరిగా మార్పులు చేసుకొనేట్లు చేస్తుంది. నర్సరీ ఎండ్ నుంచి బౌలింగ్ చేస్తున్న స్వింగ్ బౌలర్లకు ఇది సాయం చేస్తుంది. బంతి కుడిచేతి బ్యాటర్ల నుంచి దూరంగా వెళ్లేలా.. ఎడమ చేతి బ్యాటర్లకు బాల్ మరింత లోపలికి వస్తుంది. ఇక్కడ వాలు కుడి వైపు నుంచి ఎడమవైపుగా ఉంటుంది. ఇక ఫైన్‌లెగ్ నుంచి గాలి వీస్తే బ్యాటర్ మరింత సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాకపోతే సహజంగానే ఔట్ స్వింగ్ సాధించే జేమ్స్ అండర్సన్ వంటి బౌలర్లను ఇది లయ తప్పేలా కూడా చేసింది. అందుకే అతడు కెరీర్‌లో పెవిలియన్ ఎండ్ నుంచి బౌలింగ్ చేయడానికి ప్రాధాన్యం ఇచ్చాడు. ఇక పెవిలియన్ ఎండ్ నుంచి సీమర్లు బౌలింగ్ చేస్తే.. వారికి సహజంగా కుడిచేతి బ్యాటర్లకు బంతిని మరింత లోపలికి (ఇన్ స్వింగ్) తెస్తుంది. బౌలర్లకు ఈ అంశంమే ఫ్లాట్ వికెట్‌తో పోలిస్తే లార్డ్స్ స్లోప్ ప్రత్యేక ఆయుధంగా ఉపయోగపడుతుంది. పైన చెప్పిన కేవలం కుడిచేతి వాటం బౌలర్లకు మాత్రమే. గ్లెన్ మెక్‌గ్రాత్ వంటి బౌలర్లు ఇక్కడ అద్భుతాలు చేయగలరు. బ్యాటర్లకు అప్రమత్తత అవసరం..ఇక ఈ మైదానంలో ఎడమచేతి వాటం బౌలర్లు అద్భుతాలు సృష్టించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఎందుకంటే వారికి సహజసిద్ధంగా లభించే స్వింగ్‌కు ఈ మైదానం వాలు మరింత పదును పెడుతుంది. దీంతో బంతిని అంచనా వేయడంలో బ్యాటర్లు ముప్పతిప్పలు పడటం ఇక్కడ సహజం."తాము ఏ ఎండ్‌లో ఆడుతున్నాం.. బౌలర్ ఏ చేత్తో బంతిని వేస్తున్నారు అనేది ఎప్పుడూ బ్యాటర్లు స్పృహలో ఉంచుకోవాలి. వారు క్రీజులో సరైన పొజిషన్‌లోకి రావడానికి శ్రమించాలి. పెవిలియన్ ఎండ్ వైపు నుంచి బ్యాటర్లు త్వరగా వికెట్లు సమర్పించుకోవడాన్ని చాలాసార్లు చూశాను. అటువైపు ఆడే సమయంలో వారు తమ పాదాలను లేదా గరిమనాభి స్థానాన్ని లేదా వెయిట్ పొజిషన్‌లో స్వల్ప మార్పులు చేసుకోవడం పైనే ఇది ఆధారపడి ఉంది. ఇక్కడ తొలిసారి ఆడటానికి వచ్చిన వారికి కొంత గందరగోళంగా ఉంటుంది" అని మాజీ ఇంగ్లాండ్ క్రికెటర్ టిమ్ ముర్తెగా పేర్కొన్నారు. కెప్టెన్‌కూ సవాలే..భారత జట్టులో ఇప్పుడు చాలామంది కొత్త ఆటగాళ్లు ఉన్నారు. వారికి లార్డ్స్ స్లోప్ కొంత కొత్తగానే ఉంటుంది. ముఖ్యంగా ఏ బౌలర్‌ను ఏ ఎండ్ నుంచి వాడుకోవాలనే విషయంలో కెప్టెన్‌కు స్పష్టత అవసరం.

ఈ క్రమంలో భారత్ లెఫ్టార్మ్ పేసర్ అర్షదీప్‌ను జట్టులోకి తీసుకోవడంపై మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోంది. ఇక ఫీల్డింగ్‌ను మోహరించే సమయంలో కూడా కెప్టెన్ లార్డ్స్ స్లోప్‌ను గుర్తుపెట్టుకోవాలి. ఓ వైపు బంతి వేగంగా పరుగులు తీస్తుంది.

కీపర్ కూడా ఓ అడుగు అదనంగా..ఇక ఏ ఎండ్ వైపు ఉన్నామనేది వికెట్ కీపర్ కూడా మదిలో ఉంచుకోవాలి. వాలులో ఉన్నప్పుడు బంతి కదలిక వేగంగా ఉంటుంది. గాలి కూడా తోడైతే.. పరిస్థితి ఘోరంగా మారుతుంది. ఒక్క తప్పటడుగు వేసినా.. బంతి దూసుకెళ్లి బైస్ రూపంలో పరుగులు లభిస్తాయి. అందుకే మైదానం అలావాటున్న వారు నర్సరీ ఎండ్‌లో నుంచి కీపింగ్ చేస్తుంటే.. కుడివైపు కొంచెం జరుగుతారు. ఇక పెవిలియన్ ఎండ్‌లో ఉంటే ఎడమ వైపు అదనంగా కదులుతారు. ఒకప్పుడు బాతుల కొలను..లార్డ్స్ మైదానం నిర్మించకముందు ఈ ప్రదేశం ఓ బాతుల కొలను. మేరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ ఏర్పడిన తర్వాత ఓ ప్రశాంతమైన ప్రదేశంలో మైదానం ఉంటే బాగుండునని భావించారు. దీంతో దానిలో భాగస్వామి లార్డ్స్ విన్చిల్సియా సెయింట్ జోన్స్‌ఉడ్‌లోని ఈ ప్రదేశాన్ని లీజుకు తీసుకోవాలని వ్యాపారవేత్త థామస్ లార్డ్స్‌కు సూచించారు. ఆ తర్వాత ఆ కొలనును మూడు మైదానాలుగా మార్చారు. వాటి మధ్యలోదే నేడు మనం చూస్తున్న లార్డ్స్..!

# మాడ్రిడ్ పై ప్రదర్శన ప్రపంచంలోనే అత్యుత్తమ జట్లని రుజువు చేస్తుంది



పెప్ గార్డియోలాకు చెందిన రెండుసార్లు ఛాంపియన్స్ లీగ్ విజేత బార్సిలోనా జట్టు ఆట చూసిన అత్యుత్తమ క్లబ్ జట్టుగా పరిగణించబడుతుంది, కానీ లూయిస్ ఎన్రిక్‌కు చెందిన పారిస్ సెయింట్-జర్మైన్ ఇప్పుడు గొప్ప జట్టు గురించి చర్చలో ఉండటానికి అర్హమైనది. అత్యుత్తమమైన వాటిని నిర్ణయించేటప్పుడు దీర్ఘాయువు చాలా కీలకం మరియు ప్రస్తుతం, అక్కడే బార్సిలోనా ఆధిక్యంలో ఉంది, కానీ తప్పు చేయవద్దు, ఈ జట్టు గొప్ప బార్కా వలె మంచిగా పరిగణించబడే అన్ని అంశాలను కలిగి ఉంది. గార్డియోలాకు చెందిన బార్సిలోనా క్జావి, సెర్గియో బుస్కెట్స్ మరియు ఆండ్రెస్ ఇనియెస్టా వంటి ప్రపంచ స్థాయి మిడ్‌ఫీల్డ్‌ను కలిగి ఉంది మరియు లియోనెల్ మెస్సీ యొక్క మేధావి వారిని మరొక స్థాయికి పెంచినప్పటికీ, ఆ మిడ్‌ఫీల్డ్ అక్షమే ఆటలను నియంత్రించింది మరియు ప్రత్యర్థులు బంతిని పొందడం అసాధ్యం చేసింది. కానీ యొక్క మిడ్‌ఫీల్డ్ విటిన్హా, జోవో నెవెస్ మరియు మాడ్రిడ్‌పై రెండుసార్లు గోల్స్ చేసిన తరచుగా తక్కువ అంచనా వేయబడిన ఆటగాడు రూయిజ్, బార్కా మిడ్‌ఫీల్డ్ మాదిరిగానే పని చేస్తారు మరియు వారు జూడ్ బెల్లింగ్‌హామ్, ఆరేలియన్ చౌమాని మరియు అర్డా గులెర్‌లపై పూర్తిగా ఆధిపత్యం చెలాయించారు. మాంచెస్టర్ యునైటెడ్ మాజీ మేనేజర్ సర్ అలెక్స్ ఫెర్గూసన్ ఒకసారి బార్సిలోనా తమ "పాసింగ్ కరోసెల్"తో జట్లను ఓడించిందని మరియు కూడా అదే చేస్తుందని చెప్పాడు. కానీ విషయంలో ఇక్కడ విషయం ఉంది. బార్కాకు మెస్సీ లాంటి ప్రతిభ ఉంది, కానీ అనేది జట్టుగా ఆడే మరియు వారి ప్రత్యర్థుల కంటే చాలా కష్టపడి పనిచేసే తెలివైన వ్యక్తుల సమిష్టి. హాఫ్-టైమ్‌లో, రియల్ యొక్క సగటు బంతి రికవరీ సమయం 45 సెకన్లు అని గణాంకాలు చూపించాయి. సంఖ్య 23 సెకన్లు, రియల్ కంటే దాదాపు రెండు రెట్లు వేగంగా ఉంది. కొత్త కోచ్, కొత్త సీజన్ (బాగా, సాంకేతికంగా పాత సీజన్ ముగింపు), అదే పాత సమస్యలు. దీన్ని నిజంగా అతిగా క్లిష్టతరం చేయడానికి ఎటువంటి కారణం లేదు.వినీషియస్ జూనియర్ మరియు ఎంబాప్పే ప్రపంచంలోని అత్యుత్తమ ఫార్వర్డ్లలో ఒకరు కావచ్చు, కానీ వారిని నాణ్యమైన జట్టుకు వ్యతిరేకంగా (మరియు కొన్ని సాధారణమైన వాటికి వ్యతిరేకంగా కూడా) మైదానంలో కలిసి మోహరించడం పెద్ద తలనొప్పి. వారు ఒకే స్థానాల్లోకి వెళ్లిపోతారు (వారు ఎక్కడ ప్రారంభించినా) మరియు బంతిని వెనక్కి నెట్టడానికి మరియు బంతిని పని చేయడానికి ఇద్దరికీ సామర్థ్యం (లేదా, మీరు అనుమానిస్తున్నట్లుగా, సంకల్పం) ఉండదు.యూరోపియన్ ఛాంపియన్‌లకు వ్యతిరేకంగా మీరు స్వాధీనంలో లేనప్పుడు పరిగెత్తని ఒక వ్యక్తితో తప్పించుకోవచ్చు.సరైన సెంటర్ ఫార్వర్డ్ (గొంజలో గార్సియా) ని మోహరించడం, వినిసియస్‌ను తనకు ఇష్టమైన పాదంతో లోపలికి రాలేని చోట ఎదురుగా ఆడించడం, బెల్లింగ్‌హామ్ మరియు అర్డా గులెర్ ఇద్దరినీ 8వ స్థానంలోకి నెట్టడం ు మీరు ఇవన్నీ చేసిన తర్వాత, లాంగ్ షాట్ అకస్మాత్తుగా పవర్‌బాల్ టికెట్ అవుతుంది. వినిసియస్ మరియు ఎంబాప్పే చుట్టూ నిలబడి ఉండగా విటిన్హా తర్వాత గొంజలో చుట్టూ ఉండటం కి మిడ్‌ఫీల్డ్‌లోకి స్పష్టమైన పరుగును ఇచ్చింది మరియు మీరు ప్రపంచంలోని అత్యుత్తమ ఫుల్‌బ్యాక్ కాంబో అయిన అచ్రాఫ్ హకిమి మరియు నునో మెండెస్‌తో పోటీ పడుతున్నప్పుడు చాలా తెలివితక్కువగా అనిపించింది. మధ్యలో ఒకసారి, గులెర్ (మనం మర్చిపోకూడదు, అతను ఇప్పటికీ ఆ స్థానాన్ని నేర్చుకుంటున్నాడు) మరియు బెల్లింగ్‌హామ్ (అతని తలలో 10వ స్థానం, ఇది అతను గత రెండు సీజన్లలో ఎక్కువ కాలం ఆడిన స్థానం) యొక్క బౌలింగ్ త్రయం విటిన్హా, నెవెస్ మరియు రూయిజ్‌లచే అధిగమించబడ్డారు. బహుశా అలోన్సో ఒక విషయాన్ని నిరూపించడానికి ప్రయత్నిస్తున్నాడు: ఈ జట్టు ఇప్పటికీ చెడుగా సమావేశమైంది. లేదా బహుశా అతను దీన్ని ప్రీ-సీజన్ స్నేహపూర్వకంగా, ప్రయోగానికి అనువైన ప్రదేశంగా భావించి ఉండవచ్చు. (ధృవీకరించబడింది: అది కాదు.) అతను సిస్టమ్ కోచ్‌గా ఖ్యాతిని కలిగి ఉన్నాడు మరియు ఈ కాగ్‌లను ఒక యంత్రంలో ఎలా కలిపి ఉంచవచ్చో చూడటం అసాధ్యం, ఒక వ్యవస్థ కంటే చాలా తక్కువ. ముఖ్యంగా సీజన్ ప్రారంభమైన తర్వాత మీరు శిక్షణా పిచ్‌లో ఎక్కువ సమయం ఉండనప్పుడు. మరియు బేయర్ లెవర్కుసేన్ మాదిరిగా కాకుండా, మీరు అన్నింటికంటే పెద్ద దశలో ఉన్నారు మరియు మీరు క్లబ్ గోడల లోపల సర్వశక్తిమంతుడు కాదు. ు గాబ్రియేల్ మార్కోట్టిడెంబెలే బ్యాలన్ డి'ఓర్ వైపు భారీ అడుగులు వేస్తున్నాడు డెంబెలే ఈ సంవత్సరం బ్యాలన్ డి'ఓర్‌ను గెలుచుకునే ఫేవరెట్‌గా క్లబ్ వరల్డ్ కప్‌లోకి ప్రవేశించాడు, కానీ ఫార్వర్డ్ మరియు బార్సిలోనా ప్రాడిజీ లామైన్ యమల్ మధ్య పెద్దగా ఏమీ లేదు. అయినప్పటికీ, డెంబెలేకు క్లబ్ వరల్డ్ కప్‌లో తన ప్లాట్‌ఫామ్ యొక్క ప్రయోజనం ఒప్పందాన్ని ముగించడానికి ఉంది మరియు అతను రియల్ మాడ్రిడ్‌తో జరిగిన ఈ ఆటలో తన ప్రదర్శనతో ఖచ్చితంగా అలా చేశాడు.ఆంటోనియో రుడిగర్ చేసిన తప్పును చూసి గోల్ కీపర్ కోర్టోయిస్‌ను కూల్‌గా అధిగమించి అతను టోర్నమెంట్‌లో తన గోల్స్ సంఖ్యను రెండు గోల్స్‌కు పెంచుకున్నాడు, కానీ డెంబెలే కేవలం గోల్స్ కంటే ఎక్కువ.అతను కూడా సృష్టిస్తాడు ు యొక్క ఓపెనర్ కోసం రూయిజ్‌ను సమం చేశాడు ు మరియు తన వేగం మరియు కదలికతో జట్లను విస్తరించాడు మరియు బార్సిలోనాతో గాయంతో బాధపడుతున్న సమయంలో కంటే అతను ఇప్పుడు చాలా గుండ్రని ఆటగాడు.28 ఏళ్ల వయసులో, డెంబెలే తన శక్తుల శిఖరాగ్రంలో ఉన్నాడు మరియు సెప్టెంబర్‌లో పారిస్‌లో బాలన్ డి'ఓర్ ప్రదానం చేయబడినప్పుడు అతను మాంచెస్టర్ సిటీకి చెందిన రోడ్రి స్థానంలో బాలన్ డి'ఓర్‌ను గెలుచుకోకపోతే అది ఆశ్చర్యం కలిగిస్తుంది.కోచ్ లూయిస్ ఎన్రిక్ డెంబెలేను 59 నిమిషాల్లో భర్తీ చేశాడు, ఆదివారం చెల్సియాతో జరిగిన క్లబ్ వరల్డ్ కప్ ఫైనల్‌కు స్పష్టంగా తన శక్తిని ఆదా చేసుకున్నాడు.మరియు దానిని గెలిస్తే, డెంబెలే బ్యాలన్ డి'ఓర్‌ను కలిగి ఉంటుంది. ు ఓగ్డెన్‌రియల్ మాడ్రిడ్ యొక్క దిగ్భ్రాంతికరమైన డిఫెండింగ్‌బోరుస్సియా డార్ట్మండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంజురీ టైమ్‌లోని ఆరో నిమిషంలో రియల్ మాడ్రిడ్‌ను 3-1 ఆధిక్యంలో సెర్హౌ గుయిరాస్సీని అనవసరంగా ఓడించినందుకు డీన్ హుయిజ్‌సెన్‌ను అవుట్ చేయని సమాంతర విశ్వం ఉంది. ఆ సమాంతర విశ్వంలో, అతను సస్పెండ్ చేయబడడు మరియు రుడిగర్‌తో పాటు కి వ్యతిరేకంగా ప్రారంభిస్తాడు, రౌల్ అసెన్సియో కుడి వెనుకకు జారిపోతాడు మరియు ఫెడెరికో వాల్వర్డే మిడ్‌ఫీల్డ్‌లోకి ప్రవేశిస్తాడు.

# సెమెన్యా విచారణ హక్కును ఉల్లంఘించింది?




అథ్లెటిక్స్ లింగ అర్హత నియమాలపై ఆమె చేసిన సుదీర్ఘ న్యాయ పోరాటంలో 800 మీటర్ల డబుల్ ఒలింపిక్ ఛాంపియన్ యూరోపియన్ కోర్ట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ లో పాక్షిక విజయం సాధించారు.34 ఏళ్ల సెమెన్యా లైంగిక అభివృద్ధిలో తేడాలతో జన్మించింది మరియు 2019లో వరల్డ్ అథ్లెటిక్స్ 400 మీటర్ల నుండి మైలు వరకు ట్రాక్ ఈవెంట్‌లకు టెస్టోస్టెరాన్ స్థాయిలను పరిమితం చేస్తూ నియమాలను తీసుకువచ్చినప్పటి నుండి 800 మీటర్లలో పోటీ పడలేకపోయింది.అర్హత సాధించడానికి టెస్టోస్టెరాన్ స్థాయిలను తగ్గించాలని పట్టుబట్టడం ద్వారా వరల్డ్ అథ్లెటిక్స్ ఉన్న అథ్లెట్లపై వివక్ష చూపిందని దక్షిణాఫ్రికా మిడిల్ డిస్టెన్స్ రన్నర్ 2023లో అన్ని మహిళా ట్రాక్ మరియు ఫీల్డ్ ఈవెంట్‌లను కవర్ చేయడానికి విస్తరించిన నియమాలు న్యాయమైన పోటీని నిర్ధారించడానికి మరియు మహిళా వర్గాన్ని రక్షించడానికి అవసరమని అథ్లెటిక్స్ పాలకమండలి నొక్కి చెబుతోంది.2012 మరియు 2016లో సెమెన్యా 800 మీటర్లకు పైగా ఒలింపిక్ ఛాంపియన్‌గా నిలిచింది.2019లో, ఆమె స్విట్జర్లాండ్‌కు చెందిన కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ లో ప్రపంచ అథ్లెటిక్స్ నియమాలను సవాలు చేయడంలో విఫలమైంది.జూలై 2023లో మహిళా అథ్లెట్లలో టెస్టోస్టెరాన్ స్థాయిలకు సంబంధించిన కేసులో సెమెన్యాకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.వద్ద కేసు క్రీడా సంస్థలు లేదా నిబంధనలకు వ్యతిరేకంగా కాదు, కానీ ప్రత్యేకంగా సెమెన్యా హక్కులను కాపాడనందుకు స్విట్జర్లాండ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరియు 2020 నుండి స్విస్ సుప్రీంకోర్టు తీర్పు నాటిది.స్విట్జర్లాండ్ ప్రభుత్వం ఈ విషయాన్ని యొక్క గ్రాండ్ ఛాంబర్‌కు సూచించాలని అభ్యర్థించింది, ఇది ఇప్పుడు స్విస్ తీర్పు మానవ హక్కులపై యూరోపియన్ కన్వెన్షన్ యొక్క ఆర్టికల్ 6 (న్యాయమైన విచారణ హక్కు) కింద "ప్రత్యేక కఠినత యొక్క అవసరాన్ని తీర్చలేదని" కనుగొంది.స్విస్ కోర్టు సమీక్ష ఆ అవసరాన్ని "తగ్గించిందని" న్యాయమూర్తులు అన్నారు.అయితే, గ్రాండ్ ఛాంబర్ సెమెన్యా చేసిన ఫిర్యాదులను ఆర్టికల్ 8 (ప్రైవేట్ జీవితాన్ని గౌరవించే హక్కు), 13 (సమర్థవంతమైన పరిష్కారం పొందే హక్కు) మరియు 14 (వివక్ష నిషేధం) కింద ఆమోదయోగ్యం కాదని తేల్చింది ఎందుకంటే అవి "స్విట్జర్లాండ్ అధికార పరిధిలోకి రావు".ఈ కేసు ప్రపంచ అథ్లెటిక్స్‌కు సంబంధించినది కాదు, స్విస్ ప్రభుత్వానికి సంబంధించినది కాబట్టి, ఇది అథ్లెట్లపై ప్రస్తుత ఆంక్షలను వెంటనే ప్రభావితం చేయదు.ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బోర్గ్‌లోని కోర్టు నుండి బయలుదేరిన తర్వాత సెమెన్యా ఈ ఫలితం "నాకు గొప్పది, అథ్లెట్లకు గొప్పది" అని అన్నారు."అథ్లెట్లను రక్షించాల్సిన అవసరం ఉందని నాయకులకు ఇది ఒక జ్ఞాపిక" అని ఆమె అన్నారు."మనం నియంత్రించే ముందు మనం అథ్లెట్లను గౌరవించాలి మరియు వారి హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలి."యొక్క గ్రాండ్ ఛాంబర్ తీసుకున్న నిర్ణయాలు అప్పీల్‌కు తెరవబడవు.సెమెన్యా కేసు ఇప్పుడు లౌసాన్‌లోని స్విస్ ఫెడరల్ కోర్టుకు తిరిగి వెళ్లవచ్చు.తదుపరి నిర్ణయం తీసుకునే ముందు తీర్పును ప్రాసెస్ చేయడానికి సమయం అవసరమని అథ్లెట్ న్యాయవాది స్కోనా జాలీ అన్నారు.

# ఫార్ములా ఎఫ్1 ఇక చాలు!




మిల్టన్ కీన్స్ (ఇంగ్లండ్): సుదీర్ఘ కాలంగా ఫార్ములావన్ (ఎఫ్1) రెడ్‌బుల్ టీమ్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న క్రిస్టియన్ హార్నర్‌ను ఆ జట్టు అర్థాంతరంగా తప్పించింది. 20 సంవత్సరాలుగా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ... 8 సార్లు డ్రైవర్స్ చాంపియన్‌షిప్ టైటిల్స్ గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించిన హార్నర్‌ను తొలగిస్తున్నట్లు రెడ్‌బుల్ బుధవారం ప్రకటించింది. అతడి సేవలకు ధన్యవాదాలు తెలిపిన రెడ్‌బుల్ యాజమాన్యం తప్పించడం వెనుక ఉన్న కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. 'అతడు మా జట్టు చరిత్రలో ఎప్పటికీ ఒక ముఖ్యమైన వ్యక్తే' అని ఏకవాక్య ప్రకటన విడుదల చేసింది. హార్నర్ చీఫ్‌గా ఉన్న సమయంలో రెడ్‌బుల్ జట్టు 405 రేసుల్లో పాల్గొని 124 విజయాలు సాధించింది. 8 డ్రైవర్స్ చాంపియన్‌షిప్ టైటిల్స్, 6 కన్‌స్ట్రక్టర్స్ టైటిల్స్ గెలుచుకుంది. హార్నర్ స్థానంలో రెడ్‌బుల్ జట్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా తమ సొంత జట్టు రేసింగ్ బుల్స్‌కు చెందిన లారెంట్ మెకీస్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ నెల 27న జరగనున్న బెల్జియం గ్రాండ్‌ప్రితో మెకీస్ జట్టు బాధ్యతలు అందుకోనున్నాడు.'రేసింగ్ బుల్స్ జట్టు స్ఫూర్తి అద్భుతమైంది. ఇది కేవలం ప్రారంభమే అని బలంగా విశ్వసిస్తున్నా. రెడ్‌బుల్ అప్పగించిన బాధ్యతలను అందుకునేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. సవాలుతో కూడుకున్నదే అయినా నా వంతు కృషి చేస్తా. డ్రైవర్లకు సహాయ సహకారాలు అందిస్తూ వారిని సరైన దిశలో నడిపించడమే నా బాధ్యత' అని మెకీస్ ఒక ప్రకటనలో తెలిపాడు. అయితే అతడు ఇందులో కనీసం హార్నర్ పేరును ప్రస్తావించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇక మెకీస్ స్థానంలో అలాన్ పెర్మనే రేసింగ్ బుల్స్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందాడు. ఆది నుంచి అతడే... రెడ్‌బుల్ జట్టు తొలిసారి 2005లో ఫార్ములావన్‌లో అడుగు పెట్టగా... అప్పటి నుంచి హార్నర్ టీమ్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తూ వస్తున్నాడు. ఇటీవల బ్రిటన్ గ్రాండ్‌ప్రిలో సైతం హార్నర్ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాడు. రెడ్‌బుల్ జట్టుకు చెందిన సెబాస్టియన్ వెటెల్, వెర్‌స్టాపెన్ వరుసగా నాలుగుసార్లు సార్లు చొప్పున డ్రైవర్స్ చాంపియన్‌షిప్ సాధించడం వెనక హార్నర్ కీలకంగా వ్యవహరించాడు. ఈ సీజన్‌లో మెక్‌లారెన్ డ్రైవర్లు సత్తా చాటుతుండగా... డిఫెండింగ్ చాంపియన్ వెర్‌స్టాపెన్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక జట్ల విషయానికి వస్తే రెడ్‌బుల్ నాలుగో స్థానంలో ఉంది. ఇటీవల బ్రిటన్ గ్రాండ్‌ప్రి సందర్భంగా... వచ్చే ఏడాది రెడ్‌బుల్‌తో కొనసాగడంపై ఇప్పుడే స్పష్టత ఇవ్వలేనని వెర్‌స్టాపెన్ వెల్లడించిన నేపథ్యంలో... ఆ జట్టు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో రెడ్‌బుల్ జట్టు నుంచి వైదొలుగుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. కారు రూపకల్పనలో నిష్ణాతుడైన అడ్రియన్ రెడ్‌బుల్‌ను వీడి ఆస్టన్ మార్టిన్ జట్టుతో చేరగా... స్పోర్టింగ్ డైరెక్టర్ జొనాథన్ వెట్లీ సాబెర్‌కు మారాడు. ఇక గత సీజన్‌లో స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయిన పెరెజ్‌ను రెడ్‌బుల్ జట్టు వదిలేసుకుంది. అతడి స్థానంలో లియామ్ లాసన్‌ను ఎంచుకుంది. 32 ఏళ్ల వయసులోనే... 1997లో డ్రైవర్‌గా కెరీర్ ప్రారంభించిన హార్నర్ 2005లో రెడ్‌బుల్ బాధ్యతలు చేపట్టే నాటికి అతడి వయసు కేవలం 32 సంవత్సరాలే. పిన్న వయసులోనే పెద్ద బాధ్యతలు అందుకున్న హార్నర్ రెండు దశాబ్దాల పాటు వాటిని సమర్థవంతంగా నిర్వర్తించాడు. ఆరంభంలో 'పార్టీ టీమ్'గా ముద్ర పడ్డ జట్టును... వరుస విజయాలు సాధించే స్థాయికి తీసుకొచ్చాడు.

# ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కు బర్త్ డే విశెస్ చెప్పిన రెబల్ స్టార్ ప్రభాస్

ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కు బర్త్ డే విశెస్ చెప్పారు రెబల్ స్టార్ ప్రభాస్. ఈ సోమవారం ఎస్ కేఎన్ తన పుట్టినరోజు జరుపుకున్నారు. తాజాగా ప్రభాస్ ను రాజా సాబ్ సెట్ లో కలిశారు ఎస్ కేఎన్. ప్రభాస్ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాస్ తో తీసుకున్న ఫొటోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు ఎస్ కేఎన్. ఈ ఫొటోలో ప్రభాస్ న్యూ స్టైలిష్ లుక్ వైరల్ గా మారింది. ప్రభాస్ ఫ్యాన్స్ కూడా ఎస్ కేఎన్ కు బర్త్ డే విశెస్ చెబుతున్నారు. రాజా సాబ్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్ వ్యవహరిస్తున్నారు ఎస్ కేఎన్. డిసెంబర్ 5న రాజా సాబ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.



## 'ది ప్యారడైజ్' లో కీలక పాత్ర పోషిస్తున్న రాఘవ్ జుయల్



నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' మూవీ ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుండి ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టిస్తోంది. దసరా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ తర్వాత శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న 'ది ప్యారడైజ్' ప్రతిష్టాత్మక స్థాయిలో రూపొందుతోంది. 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ విడుదలైన తర్వాత మూవీ చుట్టూ బజ్ మరింత స్ట్రాంగ్ అయ్యింది. ఇప్పుడు, మేకర్స్ వెరీ ట్యాలెంటెడ్ రాఘవ్ జుయల్‌ను సినిమా కోసం ఎంపిక చేసుకున్నారు. మేకర్స్ స్ట్రైకింగ్ బిటిఎస్ వీడియోతో అతనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వీడియోలో శ్రీకాంత్ ఓదెల, రాఘవ్ క్యారెక్టర్ ని, బ్రూటల్ నేచర్ ని వివరిస్తున్నారు. సినిమాలో అతని పాత్ర గురించి తెలుసుకోవడానికి నటుడు ఉత్సాహంగా ఉన్నట్లు వీడియోలో కనిపిస్తుంది. రాఘవ్ జుయల్ ప్రత్యేకమైన ప్రతిభ కలిగిన యాక్టర్. కిల్, గ్యారా గ్యారా వంటి చిత్రాలలో అద్భుతమైన నటనను ప్రదర్శించిన అతను ఇప్పుడు 'ది ప్యారడైజ్'లో నేచురల్ స్టార్ నానితో కలిసి మరో మెమరబుల్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడు. షారుఖ్ ఖాన్‌తో కలిసి 'కింగ్' సినిమాలో తన పాత్రపై ఊహాగానాలు నడుస్తుండగానే, ఇప్పుడు రాఘవ నాని శ్రీకాంత్ ఓదెల పాన్-ఇండియా ప్రాజెక్ట్‌తో మరో గొప్ప అవకాశాన్ని సొంతం చేసుకున్నాడు. రాఘవ్ జుయల్ 2026లో మేజర్ పాన్-ఇండియా చిత్రాలతో దూసుకుపోతున్నాడు. ది ప్యారడైజ్ మార్చి 26, 2026న విడుదల కానుంది.

## 'మార్షల్' షూటింగ్ ప్రారంభం

'సత్యం సుందరం'తో అలరించిన హీరో కార్తీ ఇప్పుడు విమర్శకుల ప్రశంసలు పొందిన తానక్కారన్ ఫేం డైరెక్టర్ తమిజ్ తో కలిసి తన 29వ చిత్రం కోసం చేతులు కలిపారు. ఈ ప్రాజెక్టును డ్రీమ్ వారియర్



పిక్చర్స్ బ్యానర్ పై %యా=% ప్రకాష్ బాబు , %యా=% ప్రభు నిర్మిస్తారు. ఇషాన్ సక్సేనా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కార్తీ ని ఇంటెన్స్ గా ప్రెజెంట్ చేసిన అద్భుతమైన పోస్టర్ తో మేకర్స్ ఈరోజు 'మార్షల్' అనే టైటిల్ ను రిలీజ్ చేశారు. ఈరోజు శుభ పూజా కార్యక్రమంతో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్ కథానాయికగా నటిస్తోంది. సత్యరాజ్, ప్రభు, లాల్, జాన్ కొక్కెన్, ఈశ్వరి రావు, మురళీ శర్మ ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మార్షల్‌ను అత్యున్నత స్థాయి సాంకేతిక, నిర్మాణ విలువలతో భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ సత్యన్ సూర్యన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తుండగా, సంగీత సంచలనం సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా, అరుణ్ వెంజరమూడు ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎక్సయిటింగ్ టైటిల్ రివీల్‌తో మార్షల్ కార్తీ ఫిల్మోగ్రఫీకి మెమరబుల్ మూవీగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## 'కొత్తపల్లిలో ఒకప్పుడు' హిలేరియస్ ట్రైలర్ రిలీజ్

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేస్తున్న రూరల్ కామెడీ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. C/O కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగి ఉన్న నటి-చిత్రనిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది.



ఫస్ట్ లుక్, టీజర్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు సినిమా ట్రైలర్ ని లాంచ్ చేశారు. లోకల్ రికార్డ్ డ్యాన్స్ స్టూడియో ఓనర్ అయిన రామకృష్ణ సావిత్రిని ప్రేమిస్తాడు. ఒక రోజు, సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. రామకృష్ణ చాలా ఉత్సాహంగా వెళ్తాడు. కానీ ప్రేమకథ ఇక్కడ షాకింగ్ మలుపు తిరుగుతుంది. అతని జీవితాన్ని గందరగోళంలోకి నెట్టివేస్తుంది. ఆ క్షణం నుండి ఊహించని మలుపులతో ఒక మిస్టీరియస్ డివైన్ ఎలిమెంట్ తెరపైకి రావడం చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. గురుకిరణ్ బతులా రాసిన ఈ కథ ఊహించని థ్రిల్లింగ్ అంశాలతో చిత్రానికి ప్రత్యేకమైన ఫ్లేవర్ ని తీసుకొచ్చింది. ప్రవీణ పరుచూరి సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. కీలకమైన పాత్రను కూడా పోషించారు.

## ధనుష్, విఘ్నేష్ రాజా రెగ్యులర్ షూటింగ్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్ తన లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ 'కుబేర' తర్వాత తెలుగు సినిమాలో బలమైన మార్కెట్‌ను సుస్థిరం చేసుకున్నాడు. ఇదే జోరులో ధనుష్ 54వ చిత్రం ఈరోజు అధికారికంగా అనౌన్స్ చేశారు. విమర్శకుల ప్రశంసలు పొందిన థ్రిల్లర్ పోర్ తోజిల్ ఫేం విఘ్నేష్ రాజా చడి54 చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో థింక్ స్టూడియోస్ సహకారంతో డాక్టర్ ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. రెగ్యులర్ షూటింగ్ కూడా ఈరోజు ప్రారంభమైంది. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ధనుష్ పవర్ ఫుల్ లుక్‌లో, అగ్ని దగ్గర నిలబడటం సినిమా సీరియస్ టోన్ ని సూచిస్తుంది. విలక్షణమైన కథాంశంతో కూడిన ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా వుంటుంది. ప్రేమలు చిత్రంలో అందరినీ ఆకట్టుకున్న మమిత బైజు, ధనుష్ సరసన కథానాయికగా నటిస్తోంది. కెఎస్ రవికుమార్, జయరామ్, కరుణాస్, సూరజ్ వెంజరమూడు, పృథ్వీ పాండియరాజన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ తేని ఈశ్వర్, సంగీత దర్శకుడు జివి ప్రకాష్ కుమార్, ఎడిటింగ్ శ్రీజిత్ సారంగ్, ప్రొడక్షన్ డిజైన్ మాయాపాండి.

## రియలిస్టిక్ లవ్‌స్టోరీ 'ఉసురే'

యదార్థ సంఘటనలతో, సమాజంలో జరిగిన వాస్తవ కథను తెరపై ఆసక్తికరంగా చూపిస్తే ఆ చిత్రాలు తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతాయి. ఇప్పుడు ఈ కోవలోనే యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా 'ఉసురే' ఆగస్టు 1న



థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మీ టాకీస్ పతాకంపై మౌళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ " ఇదొక వైవిధ్యమైన ప్రేమకథ. ఎంతో రియలిస్టిక్ అప్రోచ్‌తో ఈ ప్రేమకథ అందరి హృదయాలకు హత్తుకుంటుంది. సమాజంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించాం.

## 'ఏలుమలై' టైటిల్ టీజర్ రిలీజ్

రాన్న, ప్రియాంక ఆచార్, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో తరుణ్ కిషోర్ సుధీర్ నిర్మాణంలో పునీత్ రంగస్వామి తెరకెక్కించిన చిత్రం 'ఏలుమలై'. నరసింహా నాయక్ (రాజు గౌడ) సమర్పణలో తరుణ్ సుధీర్ క్రియేటివ్స్, డీఈ ఆర్ట్ స్టూడియోస్ బ్యానర్లపై యథార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీ టైటిల్ టీజర్‌ను గురువారం నాడు రిలీజ్ చేశారు. ఈ మేరకు బెంగళూరులోని ఓరియన్ మాల్‌లో గ్రాండ్ ఈవెంట్‌ను



నిర్వహించారు. ఈ టీజర్‌ను కరుణాడ చక్రవర్తి శివరాజ్ కుమార్ ఆవిష్కరించారు. డేరింగ్ అండ్ డాషింగ్ పూరి జగన్నాథ్ ఈ టీజర్ ను సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు, నటుడు జోగి ప్రేమ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 'చూడన్నా.. నిన్ను చూస్తుంటే వేరే ఊరి నుంచి వచ్చినట్టు అనిపిస్తోంది.. అసలు నిన్ను అతను ఎక్కడ కలిశాడన్నా' అంటూ వాయిస్ ఓవర్‌తో స్టార్ట్ చేసిన టైటిల్ టీజర్‌ను చూస్తుంటే లవ్, ఫ్యామిలీ, యాక్షన్, థ్రిల్లర్ జానర్లను కలిపి అద్భుతంగా తీసినట్టు అనిపిస్తుంది. 'నిజమైన ప్రేమ అంటే ఏంటో తెలుసుకుంది హరీష్ వల్లే' అంటూ హీరోయిన్ చెప్పిన డైలాగ్.. చివర్లో 'చిన్ని' అంటూ హీరో పిలిచిన పిలుపు.. 'హరీష్ ఎక్కడున్నాడు సర్' అంటూ ఎండ్ చేసిన టైటిల్ టీజర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. 'ఏలుమలై' సినిమాలో రక్షిత సోదరుడు రాన్న ప్రధాన పాత్రలో నటించారు. మహానటి ఫేమ్ ప్రియాంక ఆచార్ రాన్న సరసన నటించారు. ఈ టైటిల్ టీజర్ అందర్నీ ఆకట్టుకుంటోంది. విజువల్స్, ఆర్ఆర్ ఈ సినిమాకు ప్రధాన బలం కానున్నాయి. ఇక రాన్న స్క్రీన్ ప్రజెన్స్, యాక్షన్ సీక్వెన్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఫిదా చేసేలా ఉన్నాయి. ప్రియాంక సహజ నటనపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## 'టికెట్ కొట్టు ఐఫోన్ పట్టు' కాన్సెప్ట్ సక్సెస్



'టికెట్ కొట్టు ఐఫోన్ పట్టు,' మనీ రైన్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్లోకి చొచ్చుకుని పోయింది. అభిమానులు, ప్రేక్షకుల నుంచి స్పందన అద్భుతంగా ఉంది. దీంతో సినిమాకు మరింత హైప్ పెరిగింది. ఎక్కడ చూసిన వర్జిన్ బాయ్స్ గురించి చర్చ నడుస్తోంది. ఇది మా టీమ్ అందరిలో నూతన ఉత్సాహాన్ని పెంచింది" అని నిర్మాత హౌజా దారపునేని అన్నారు. దయానంద్ రచనా దర్శకత్వంలో రాజ్ గురు బ్యానర్ పై రాజా దారపునేని నిర్మించిన చిత్రం వర్జిన్ బాయ్స్. బిగ్‌బాస్ ఫేం మిత్ర శర్మ, గీతానంద్ జంటగా నటిస్తుండగా శ్రీహాన్, కౌశల్, రోనీత్, జెనీఫర్, అన్షుల, సుజిత్ కుమార్, బబ్లూ, అభిలాష్ కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 11న గ్రాండ్‌గా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ "మేం పెట్టిన స్కీమ్ టికెట్ కొట్టు ఐఫోన్ పట్టు,' మనీ రైన్ కాన్సెప్ట్ జనాల్లోకి బాగా వెళ్లింది. సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ వచ్చింది. సినిమాను జనాల్లోకి తీసుకెళ్లాలని, థియేటర్లకు ప్రేక్షకులను ఎక్కువ శాతం వచ్చేలా చేయాలని మేమీ కాన్సెప్ట్ తీసుకొచ్చాం. అలాగే దర్శకుడు కూడా మంచి కథను సెలెక్ట్ చేసుకున్నారు. కథ ఏదైతే చెప్పారో అదే నేటి యువతకు కనెక్ట్ అయ్యేలా తెరకెక్కించారు. ఏషియన్ సునీల్ నారంగ్ టీజర్, ట్రైలర్ చూసిన వెంటనే భారీ స్థాయిలో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు.

## 'తిమ్మరాజుపల్లి టీవీ' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్

ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా సినిమా ఇండస్ట్రీలో పేరు తెచ్చుకోవాలని ఆశపడే ఔత్సాహిక నటీనటుల, సాంకేతిక నిపుణులకు అండగా నిలబడుతూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్ తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ". తేజేశ్వర్ రెడ్డి



వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద శ్రీ హీరో హీరోయిన్స్ గా పరిచయమవుతున్నారు. సాయి తేజ్ కిరణ్ అబ్బవరం గత సినిమాల్లో కెమెరా అసిస్టెంట్‌గా పనిచేశాడు. "తిమ్మరాజుపల్లి టీవీ" చిత్రంతో వి. మునిరాజు దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. వి.మునిరాజు కిరణ్ అబ్బవరం మూవీస్ కు ఆన్ లైన్ ఎడిటింగ్ చేసేవారు. "తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ ఆసక్తిని కలిగిస్తున్నాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ ఏడాది చివరలో "తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా షూటింగ్ ప్రారంభించనున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.